ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 3, పేజీలు : 10 వెల : 6.50




యువగళంలో దద్దరిల్లిన ప్రజాగళం 2లో

13న కోటంరెడ్డి టిడిపిలోకి! 3లో


# దివికేగిన 'కళాతపస్వి'

## ప్రఖ్యాత దర్శకుడు విశ్వనాథ్ కన్నుమూత

- తెలుగు చలనచిత్ర రంగంలో దర్శక ధ్రువతార
- సిరిసిరిమువ్వ, శంకరాభరణం, సాగర సంగమంవటి ఎన్నో కళాత్మక చిత్రాల సృష్టికర్త
- ఐదు దశాబ్దాలు పైగా సినీ ప్రస్థానం
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి2:** కళాతపస్వి దర్శకుడు కె.విశ్వనాథ్(93) మహాభినిష్క్రమణం చెందారు. ఒక శంకరాభరణం, సాగర సంగమం,స్వాతిముత్యం,సిరిసిరి మువ్వ వంటి సినిమాలతో తెలుగు ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో రెపరెప లాడించిన దిగ్దర్శకుడు ఇక లేరు. తెలుగు సినిమాలకు సిరివెన్నెలలు కురిపించిన ఆపద్బాంధవుడు పరమపదించారు. తెలుగు సినిమాల్లో సంగీతానికి పెద్ద పీట వేసి,శృతి లయలు నేర్పిన దర్శక యశస్వీ గురువారం అర్థరాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా వయసు రీత్యావచ్చిన అనారోగ్య సమస్యలతో సతమతం అవుతున్నారు. ఆయన అనారోగ్య సమస్యలు తీవ్రం కావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. కానీ ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఏ సినిమా అత్యధిక ఖ్యాతి తెచ్చిపెట్టిందో ఆ సినిమా విడుదలైన రోజే పరమపదించడం కాకతాళీయం. ఫిబ్రవరి 2,1980న శంకరాభరణ విడుదలైన రోజు, అదే ఫిబ్రవరి 2వ తేదీ,2023న కళాతపస్వి విశ్వనాథుని పరమపదించిన రోజు. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మశ్రీ కె.విశ్వనాథ్ తెలుగు సినీ లోకానికి ఎంతో సేవ చేశారు. 1930 ఫిబ్రవరి 19న గుంటూరుజిల్లాలోని రేపల్లెలో జన్మించారు.మద్రాస్‌లో ≫2



# సలహాదారులు ఎంతవరకు అవసరం?

## హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

### వారిలో జవాబుదారీతనం లోపిస్తుందని వ్యాఖ్య

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరో పర్యాయం సంచలన వ్యాఖ్యలు చేసింది. అవకాశముందికదా అని ఇలా సలహాదారులను పెంచుకుంటూ పోవడం శ్రేయస్కరమా అని వ్యాఖ్యానించింది. సలహాదారులను నియమించుకుంటూ పోతే ఆ సంఖ్యకు పరిమితి ఏమి ఉందని ధర్మాసనం పేర్కొంది.దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారులు చంద్రశేఖర్‌రెడ్డి నియామకాలపై దాఖలైన పలు పిటిషన్లు కలిపి హైకోర్టు గురువారం విచారణ జరిపింది. సలహాదారుల నియామకంపై రాజ్యాంగ బద్ధతను తేలుస్తామని పునరుద్ఘాటించింది. ఎప్పటి నుంచో సలహాదారుల నియామకాలు జరుగుతున్నాయని,దీనిపై ≫2

# ట్యాపింగ్ నిగ్గు తేల్చాలి

- అధికారులను ఆదేశించిన సిఎం జగన్
- అధికారపార్టీ ఎమ్మెల్యేల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై సిఎం సీరియస్



**విజయవాడ,ఫిబ్రవరి2.ప్రభాతవార్తప్రతినిధి:**అధికార పార్టీ ఎంఎల్ఎ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల వ్యవహారాన్ని సిఎం జగన్ సీరియస్‌గా తీసుకున్నారు. నెల్లూరు గ్రామీణ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందంటూ, నమ్మకంలేని పార్టీలో తానుండనంటూ ప్రెస్ మీట్ పెట్టి చెప్పారు. తనను అనుమానించిన చోట తానుండనని టిడిపిలోకి పోతానని తెలిపారు. ఈ వ్యవహారంపై సిఎం జగన్ అసహనం వ్యక్తం చేసారు. లేని సంప్రదాయాన్ని ఉన్నట్లుగా చెబుతూ పార్టీపై శ్రీధర్‌రెడ్డి బురద జల్లుతున్నారని సన్నిహితులు చెబుతున్నా, ఈ విషయాన్ని సిఎం జగన్ తీవ్రంగానే తీసుకున్నారు.ట్యాపింగ్ అవసరం మనకు లేదు. జరిగిదంటూ ఆరోపణ చేస్తున్నాడు, వాస్తవాలను నిగ్గ తెల్చమని అధికారులను ఆదేశించామన్నారు. ఈ విషయం రాజకీయంగాను, పోలీసుశాఖలోను తీవ్ర చర్చనీయాంశంగానే మారింది. సిఎం జగన్ ఈ అంశంపై ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఇంటిలిజెన్స్ అధికారులతో నిన్న బాగా పొద్దుపోయే వరకు చర్చించారు. ఈ సందర్భంలో కోటంరెడ్డి నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జీని ఏర్పాటు చేయాలని భావించారు. అంతకు మించి చర్యలపై ≫2



## కోటంరెడ్డి స్థానంలో ఆదాల 2లో




గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 3 ఫిబ్రవరి, 2023 నాడు ఉదయం 11 గంటలకు "జగనన్న విదేశీ విద్యా దీవెన" ఆర్థిక సాయాన్ని సీఎం క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



పాదయాత్రలో మాట్లాడుతున్న నారా లోకేష్



పాదయాత్రకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# యువగళంలో దద్దరిల్లిన ప్రజాగళం

## పలమనేరులో నారా లోకేష్‌కు బ్రహ్మారథం పట్టిన ప్రజలు

## రాజ్యాంగాన్ని ప్రభుత్వం కాలరాస్తుందని మండిపడ్డ లోకేష్

**పలమనేరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** పలమనేరులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళంతో దద్దరిల్లింది. యువగళం పాదయాత్ర 7వ రోజులో భాగంగా చిత్తూరు జిల్లా, పలమనేరు నియోజకవర్గం, పలమనేరు మండలం నుండి పట్టణానికి పాదయాత్ర చేరుకుంది. మండలంలోని కేటిల్ ఫామ్ విడిది కేంద్రం నుండి ఉదయం బయలుదేరిన ఆయనకు వేల సంఖ్యల ప్రజలు బ్రహ్మారథం పట్టారు. నాగమంగళం వద్ద వేల సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనకు భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా హాజరైన టిడిపి సీనియర్ నాయకులకు నారా లోకేష్ పాదాభివందనాలు చేశారు. స్థానిక నాగమంగళం వద్ద ఎంఎస్ఎంఈ యూనియన్ ప్రతినిధులు ఆయనతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు చదరపు మీటరుకు రూ.939కు ఇస్తే ఇప్పుటి వైకాపా ప్రభుత్వం ల్యాండ్ రివైజ్డ్ కాస్ట్ పేరుతో అదనంగా రూ.383 వసూలు చేస్తుందని, కొత్త విధానం తీసుకు వచ్చి 33ఏళ్లకే లీజు ఇవ్వడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, ఇండస్ట్రియల్ పార్క్స్‌లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడం లేదని, సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం నారా లోకేష్‌ను కలసిన న్యాయవాదులు అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడా మోసం చేశారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాల అంశాన్ని మేనిఫెస్టోల్‌లో పెట్టనునట్లు, అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్లపట్టాలు ఇచ్చేలాచర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.

# దివికేగిన 'కళాతపస్వి'

విష్ణు స్టూడియోస్‌లో సౌండ్ రికార్డ్ అసిస్టెంట్‌గా తన సినీ జీవితాన్ని ప్రారంభించారు. 1957లో వచ్చిన తోడికోడళ్లు సినిమాకు సౌండ్ ఇంజనీర్‌గా సినిమా కేరీర్‌ను ప్రారంభించారు. ఆ చిత్ర సమయంలో ఆయన పనితనం గుర్తించిన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు విశ్వనాథ్‌కు సహాయ దర్శకుడిగా అవకాశం ఇచ్చారు. అన్నపూర్ణ పిక్చర్స్‌లో దర్శకుడుగా కేరీర్‌ను ప్రారంభించారు. పాతళ భైరవి సినిమాకు సహాయ దర్శకుడుగా పనిచేశారు. 1965లో ఆత్మగౌరవం సినిమాకు పూర్తి స్థాయి డైరెక్టర్‌గా పనిచేసి అదే ఒరవడిని కొనసాగించారు. ఆ సినిమా విజయం సాధించినా ఆయనకు వెంటనే అవకాశాలు రాలేదు, మొదట్లో కొన్ని కమర్శియల్ సినిమాలకు డైరెక్టర్ చేశారు. తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన శారద, సిరిసిరి మువ్వ చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. ఆయన సినిమాల్లో ప్రముఖంగా చెప్పుకోవాల్సిన చిత్రం శంకరాభరణం. కమల్ హాసన్‌తో ఆయన తీసిన స్వాతిముత్యం ఆస్కార్ బరిలో భారత అధికారిక ఎంట్రీగా ఎన్నికైన ఏకైక తెలుగు చిత్రం. ఆయన దర్శకత్వంలో ఇలా అనేక చిత్రాలు విజయవంతమై ప్రేక్షల ఎంతో ఆదరణ పొందాయి.

కళాతపస్వి పరమపదించడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. తెలుగు సినీ దర్శకుల్లో విశ్వనాథ్ అగ్రగణ్యుడని ఎపి సిఎం జగన్ కొనియాడారు. విశ్వనాథ్ మహాభినిష్క్రమణం తెలుగు సినీరంగానికి తీరని లోటని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం లైఫ్‌టైం అచీవ్ మెంట్ అవార్డును విశ్వనాథ్‌కు ఇచ్చినఅంశాన్ని గుర్తు చేసుకున్నారు. విశ్వనాథ్ కుటుంబ సభ్యులకు సిఎం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

**మంత్రులు,నేతల సంతాపం**

కళాతపస్వి కె.విశ్వనాథ్ కన్నుమూయడంపై పలువురు మంత్రులు, నేతలు సంతాపాలు తెలిపారు. తెలుగు సినిమా దిగ్గజం కళా తపస్వి కె.విశ్వనాథ్ మరణం పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తీసిన సినిమాలు తెలుగు సినిమాకే గర్వకారణమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు సంతాపం తెలిపారు. కళా తపస్వి విశ్వనాథ్ మరణం పట్ల బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమకు తీరని లోటని పేర్కొన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:02/02/23

| DAY - SINGAM SERIES Dr No:172 | DAY - KUIL SERIES Dr No:172 |
|---|---|
| 1st Prize Rs.100000/- 135286 | 1st Prize Rs.100000/- 336167 |
| 2nd Prize Rs.7000/- 47676 | 2nd Prize Rs.7000/- 23113 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03404 14611 21233 29930 34087 | 18890 18913 21213 35580 44659 |
| 42761 49442 62141 82449 97594 | 49123 54103 65049 81708 82705 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0541 3316 3755 4426 5444 7102 8547 | 1073 1206 1287 1574 1751 2058 2276 |
| 8738 9201 9850 | 2677 3558 6080 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2551 2923 3855 4184 4669 4856 7424 | 0735 6027 6945 7813 8013 8246 8556 |
| 7593 9036 9948 | 8714 9074 9440 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1709 3220 4517 5736 7607 9384 | 0162 1627 3204 5479 6411 7313 8948 |
| 0240 1766 3258 4571 5986 7838 9494 | 0168 1741 3652 5555 6532 7321 9095 |
| 0340 1807 3288 4585 6012 7917 9595 | 0325 1845 3681 5704 6540 7566 9341 |
| 0360 1842 3344 4625 6017 7930 9701 | 0431 1858 3867 5728 6545 7716 9391 |
| 0388 1968 3438 4655 6177 7947 9761 | 0629 2124 3963 5757 6623 7734 9516 |
| 0500 2099 3575 4864 6184 8318 9826 | 0674 2370 3995 5774 6684 7935 9754 |
| 0650 2169 3637 4917 6653 8381 9877 | 0708 2427 4150 5870 6758 8052 9836 |
| 0987 2305 3706 5129 6755 8586 9899 | 0734 2637 4277 5933 6841 8183 9917 |
| 1038 2312 3749 5175 6885 8617 9920 | 0906 2652 4384 5956 6916 8362 9918 |
| 1105 2482 3814 5234 6967 8801 9994 | 0983 2755 4452 6112 6962 8369 9975 |
| 1171 2528 3938 5330 7122 8917 | 1077 2907 4483 6126 7021 8405 |
| 1343 2533 4127 5341 7274 8935 | 1093 2959 4582 6260 7153 8499 |
| 1525 2636 4332 5404 7309 9222 | 1164 3028 4999 6264 7196 8500 |
| 1547 2748 4343 5629 7413 9237 | 1432 3105 5373 6294 7262 8574 |
| 1573 2800 4442 5693 7414 9274 | 1499 3163 5477 6327 7311 8884 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:02/02/23

| DAY - ROSA SERIES Dr No:172 | DAY - DEAR SERIES Dr No:172 |
|---|---|
| 1st Prize Rs.100000/- 762839 | 1st Prize Rs.100000/- 235624 |
| 2nd Prize Rs.7000/- 99421 | 2nd Prize Rs.7000/- 54543 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06420 08229 11155 45071 48443 | 38401 38493 39863 49102 63129 |
| 50959 70560 81693 88753 90220 | 80096 82701 93503 97484 99312 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0704 1212 3004 3667 5406 5975 7272 | 0030 2034 2806 3288 5261 6179 7281 |
| 7341 8309 9392 | 8084 8854 9216 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0603 1759 2379 2671 3001 3966 4461 | 1674 1929 2225 2239 3936 6633 6717 |
| 6659 7301 9975 | 7458 8979 9331 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0022 1621 3054 4899 6838 7733 9145 | 0141 1824 3096 4258 5483 7289 8910 |
| 0048 1857 3319 5060 6930 7772 9366 | 0211 1838 3139 4290 5518 7461 9132 |
| 0113 1944 3440 5160 7041 7823 9514 | 0236 1893 3415 4377 5583 7501 9145 |
| 0250 1994 3517 5331 7056 7903 9854 | 0297 1989 3621 4402 5649 7564 9348 |
| 0267 2033 3579 5427 7096 8121 9862 | 0386 2207 3800 4435 5920 7689 9450 |
| 0307 2063 3589 5531 7111 8433 9897 | 0513 2282 3844 4485 5948 7974 9483 |
| 0408 2176 3840 5667 7113 8504 9901 | 0567 2304 3856 4731 5961 8022 9516 |
| 0479 2182 3887 5841 7145 8536 9935 | 0712 2492 3862 4970 5995 8127 9754 |
| 0605 2219 3905 5904 7265 8688 9939 | 0849 2621 3919 4976 6069 8265 9810 |
| 0617 2420 4134 5921 7304 8732 9954 | 0872 2640 3969 5041 6388 8318 9910 |
| 0655 2465 4191 6224 7513 8789 | 0977 2670 4005 5042 6461 8518 |
| 0860 2536 4342 6338 7532 8888 | 1052 2791 4138 5136 6794 8541 |
| 0874 2563 4445 6353 7594 9020 | 1139 2824 4148 5219 7076 8551 |
| 1519 2573 4658 6416 7685 9046 | 1357 2920 4206 5228 7133 8700 |
| 1550 2776 4878 6728 7727 9127 | 1367 3091 4216 5304 7176 8791 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:02/02/23

| DAY - THANGAM SERIES Dr No:172 | DAY - VAIRAM SERIES Dr No:31 |
|---|---|
| 1st Prize Rs.100000/- 482893 | 1st Prize Rs.50000/- 619745 |
| 2nd Prize Rs.7000/- 20364 | 2nd Prize Rs.7000/- 36207 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02302 04771 12054 39405 50754 | 00073 03758 34322 44046 50215 |
| 52197 73501 82988 84424 84497 | 54265 54947 81317 86553 90139 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0459 0635 2653 3422 3604 5785 7089 | 0576 1275 1481 4201 5116 6209 6411 |
| 7999 8034 8770 | 6701 7588 7643 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0036 0050 1171 1626 4509 4817 4823 | 0598 0891 3904 5966 7284 7468 7808 |
| 6705 8112 9252 | 8049 8266 8898 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1175 2978 4110 5936 7632 9246 | 0048 1514 3332 4659 6000 7533 8703 |
| 0127 1199 3482 4194 5941 7634 9408 | 0366 1952 3414 4681 6037 7657 9087 |
| 0248 1288 3521 4206 6000 7662 9411 | 0477 2205 3439 4721 6070 7676 9164 |
| 0506 1343 3540 4258 6036 7749 9432 | 0498 2213 3533 4737 6098 7689 9215 |
| 0508 1411 3555 4259 6049 8077 9626 | 0521 2478 3553 4790 6102 7725 9228 |
| 0584 1535 3556 4322 6126 8176 9707 | 0527 2525 3828 4868 6189 7846 9261 |
| 0634 1666 3562 4451 6140 8209 9776 | 0570 2544 4224 4960 6419 7850 9264 |
| 0747 1853 3657 4483 6381 8239 9889 | 0601 2545 4226 5162 6628 7866 9518 |
| 0773 1866 3659 4488 6525 8385 9949 | 0818 2620 4236 5183 6775 7886 9538 |
| 0912 2137 3663 4684 6608 8653 9959 | 0866 2626 4248 5261 6876 7982 9992 |
| 0968 2342 3720 5303 7109 8851 | 1055 3043 4284 5316 6934 8148 |
| 0978 2434 3776 5436 7122 8871 | 1065 3145 4387 5468 7036 8239 |
| 1138 2795 3935 5636 7215 8933 | 1221 3234 4413 5592 7306 8305 |
| 1143 2940 3980 5683 7589 9019 | 1404 3297 4566 5620 7358 8443 |
| 1147 2953 4106 5691 7613 9042 | 1446 3322 4575 5698 7377 8538 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:02/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:172 | DAY - MANI SERIES Dr No:31 |
|---|---|
| 1st Prize Rs.50000/- 658835 | 1st Prize Rs.50000/- 336201 |
| 2nd Prize Rs.7000/- 93100 | 2nd Prize Rs.7000/- 77000 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04464 04805 13770 44844 51724 | 23509 25391 37545 43372 63417 |
| 56108 59927 69950 86390 96425 | 64686 74651 93264 93621 95715 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0515 2688 3356 3877 4587 4894 7463 | 0423 1777 3040 3371 4165 5351 7165 |
| 7792 8603 8690 | 7488 8467 9242 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0311 0571 1382 3098 4515 5735 6851 | 2151 3015 3075 3391 4178 4432 4497 |
| 7359 8428 9863 | 5140 5608 7299 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0061 1676 3246 5210 6628 7681 9171 | 0060 1886 4111 5479 6658 7952 9160 |
| 0078 1751 3316 5307 6713 7698 9294 | 0123 2024 4186 5520 6670 8078 9184 |
| 0122 1986 3892 5378 6956 7732 9354 | 0298 2191 4216 5564 6710 8329 9270 |
| 0263 2002 3898 5408 7035 7808 9556 | 0372 2196 4362 5720 6804 8387 9319 |
| 0323 2072 3937 5459 7074 8010 9577 | 0384 2366 4539 5831 6813 8416 9359 |
| 0379 2104 3985 5514 7240 8149 9724 | 0685 2585 4580 5840 7032 8482 9367 |
| 0577 2115 4204 5520 7245 8325 9826 | 0694 2948 4634 5863 7125 8571 9636 |
| 0676 2229 4292 5585 7256 8331 9860 | 0860 2963 4661 5937 7250 8598 9838 |
| 0765 2370 4564 5639 7342 8655 9974 | 0914 3252 4765 6049 7262 8618 9879 |
| 0830 2395 4766 6071 7385 8808 9998 | 0992 3317 4776 6070 7371 8657 9898 |
| 0974 2682 4773 6136 7414 8871 | 1403 3369 4792 6082 7615 8732 |
| 0999 2854 4954 6270 7551 8959 | 1421 3605 4862 6093 7716 8784 |
| 1088 2990 4973 6363 7560 8966 | 1566 3611 5061 6220 7739 8856 |
| 1159 3203 4980 6542 7608 9119 | 1616 3720 5460 6443 7890 9029 |
| 1177 3225 5202 6581 7634 9134 | 1863 3919 5477 6593 7916 9044 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:02/02/23

| DAY - KUMARAN SERIES Dr No:172 | DAY - VISHNU SERIES Dr No:172 |
|---|---|
| 1st Prize Rs.50000/- 725115 | 1st Prize Rs.50000/- 434766 |
| 2nd Prize Rs.7000/- 45734 | 2nd Prize Rs.7000/- 62138 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04260 09345 26626 31187 47641 | 03379 03586 19062 24632 26676 |
| 49199 60747 63644 82689 96825 | 26863 27806 57317 82710 86532 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1958 2985 3585 4172 5977 6085 6358 | 1148 2541 3109 3615 4240 4267 4335 |
| 7692 8039 9219 | 5629 7538 8130 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3060 3488 3672 3715 5000 5047 5357 | 0605 1857 1877 2126 2131 3528 4343 |
| 6013 8291 9476 | 5088 6680 7610 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0270 1461 2936 4182 6177 7442 8529 | 0000 1956 3939 5128 6687 7577 9488 |
| 0321 1643 3072 4376 6435 7721 8530 | 0090 1991 3968 5194 6719 8105 9630 |
| 0332 1983 3076 4386 6514 7747 8675 | 0178 2159 3989 5229 6743 8172 9653 |
| 0333 1997 3130 4390 6602 7761 8845 | 0339 2759 4168 5252 6919 8264 9689 |
| 0432 2103 3221 4485 6606 7820 8997 | 0402 2764 4184 5279 7122 8320 9703 |
| 0446 2180 3247 4751 6617 7838 9139 | 0448 2835 4646 5479 7148 8420 9760 |
| 0471 2229 3266 4866 6642 7968 9234 | 0635 2920 4692 5600 7202 8545 9779 |
| 0623 2278 3269 4869 6772 8052 9804 | 0846 3107 4702 5620 7240 8558 9848 |
| 0704 2302 3366 4949 6862 8101 9855 | 1168 3655 4800 5694 7355 8715 9936 |
| 0933 2386 3512 5073 7091 8137 9946 | 1176 3677 4897 5846 7358 8717 9996 |
| 1045 2393 3518 5245 7093 8242 | 1529 3680 4986 5890 7388 8735 |
| 1132 2490 3552 5453 7313 8278 | 1602 3718 5033 6086 7451 8776 |
| 1172 2497 3742 5480 7316 8336 | 1659 3759 5083 6141 7548 8901 |
| 1395 2736 4108 5566 7345 8379 | 1722 3869 5090 6193 7574 8957 |
| 1421 2929 4154 5725 7355 8402 | 1800 3910 5126 6559 7576 9301 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:02/02/23

| SWARNALAXMI SERIES Dr No:172 | DAY - LION SERIES Dr No:31 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859244 | 1st Prize Rs.50000/- 193869 |
| 2nd Prize Rs.7000/- 15530 | 2nd Prize Rs.7000/- 82196 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15826 26404 37358 37944 48155 | 14230 25590 36308 47644 47989 |
| 59412 61214 72519 83602 94212 | 69146 69612 71569 82473 93381 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0894 1437 1458 1881 3363 3517 3558 | 1033 2228 3564 4715 5409 6242 6624 |
| 4586 5049 9849 | 7235 7746 8254 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3006 3109 3668 4591 5537 5997 8205 | 1582 1586 1950 5742 5876 5999 6913 |
| 8408 8680 9018 | 7072 7442 9329 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 1501 3075 4415 6190 7688 8823 | 0128 1756 3449 4465 6239 7523 8837 |
| 0238 1643 3116 4540 6238 7796 9213 | 0190 1777 3514 4622 6298 7531 9020 |
| 0264 1711 3222 4541 6246 7831 9274 | 0448 1808 3531 4846 6311 7708 9211 |
| 0298 1749 3251 4545 6285 7838 9288 | 0451 1887 3624 4980 6395 7724 9356 |
| 0317 1796 3272 4746 6600 7910 9299 | 0489 2006 3641 5046 6481 7769 9460 |
| 0570 1848 3639 4873 6677 7959 9428 | 0580 2423 3692 5102 6524 7840 9585 |
| 0671 2034 3789 4948 6769 8043 9582 | 0632 2424 3751 5117 6583 7850 9598 |
| 0779 2044 3885 5047 6936 8071 9839 | 0760 2470 3835 5237 6672 7992 9627 |
| 0897 2360 3927 5050 7019 8194 9875 | 0832 2503 3862 5440 6687 8103 9771 |
| 1038 2385 3940 5205 7178 8284 9985 | 0952 2573 3873 5477 6857 8189 9952 |
| 1105 2484 3961 5398 7244 8297 | 0953 2814 3962 5785 7041 8349 |
| 1122 2515 4128 5483 7266 8405 | 0956 2847 4037 5874 7111 8387 |
| 1335 2876 4253 5563 7388 8471 | 1077 2960 4195 6137 7136 8468 |
| 1343 2953 4280 5606 7389 8595 | 1124 3262 4250 6141 7333 8588 |
| 1486 3064 4283 5869 7645 8778 | 1651 3312 4421 6158 7429 8753 |

## ఎంతవరకు అవసరం?

ఎవరు అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు హైకోర్టుకు తమ వాదనల సందర్భంగా తీసుకుని వెళ్లారు. రాజ్యాంగ విరుద్ధంగా వీరిని నియమించలేదని తెలిపారు. వారికి కెబినెట్‌హోదాకుడా ఇస్తుంది లేదని వివరించారు. సలహాదారుల్లో అనేక మంది కాల పరిమితి ముగిసిపోయిందని ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వం బయటనుంచి సలహాదారులను నియమిస్తోందని వారిలో జవాబుదారితనం ఎక్కడనుంచి వస్తోందనిప్రశ్నించింది. బయటి వారికి ప్రవర్తనా నియమావళి లేదన్నారు. వారి వల్ల సున్నిత సమాచారం బయటకు వెళ్లే అవకాశం ఉంటుందని తెలిపింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 28కి హైకోర్టు వాయిదా వేసింది.



గురువారం న్యూఢిల్లీలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశంలో కేంద్ర మంత్రి రాజ్ కుమార్ సింగ్ తదితరులు

# ట్యాపింగ్ నిగ్గు తేల్చాలి

ఎటువంటి సమాచారం వెలుగులోకి రాలేదు. అయితే ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణిస్తున్న సిఎం జగన్ నిన్నటి సమావేశాలకు అనుసరణగా నెల్లూరు జిల్లా వైకాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డితో చర్చించారు. నెల్లూరులో కోటం రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిల ఆరోపణలపై చర్చించారు. ఈ చర్చలు ఇలా జరుగుతుండగానే ఫోన్ ట్యాపింగ్‌పై రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, ఇంటిలిజెన్ అధిపతి ఆంజనేయులు సీఎంవోలో ఉన్నతాధికారులను కలిసి ఫోన్ ట్యాపింగ్‌పై చర్చించారు. ఈ వ్యవహారంపై సిఎం జగన్ ఇంకా నాయకులతో మాట్లాడుతున్నారు. నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్‌ని నియమించే విషయంలో ఇప్పటికే సిఎం జగన్ ఒక స్పష్టతకు వచ్చినట్లు సమాచారం. ఆదాల ప్రభాకరరెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించే దిశలో సిఎం జగన్ కార్యచరణ చేపట్టారు. రామనారాయణరెడ్డిలు తరచు పార్టీ వ్యవహారాలను రచ్చకీడుస్తున్న దశలో వారిపై మరింత కఠినంగా చర్యలు తీసుకుంటారా? ఇన్‌చార్జీలను వారి నియోజకవర్గాల్లో ప్రతిగా నియమించి ఊరుకుంటారా? అనే దిశలోను రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఇంకో వైపు సిఎం జగన్ ఇంట్లో నవీన్‌తో అవినాష్‌రెడ్డి మాట్లాడితే అందులో రాద్ధాంతం ఏమీటని ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానిస్తున్నారు. చిన్నాన్న చనిపోయిన సమయంలో అవినాష్‌రెడ్డి సిఎం జగన్‌కు ఫోన్ చేయడం ఎలా తప్పువుతుందన్నారు. అలాగే ఫోన్ సిఎంకు నేరుగా అందకుంటే నవీన్‌కు చేసి, ఆయనకు ఇమ్మమన వచ్చు కదా అన్నారు. కోటం రెడ్డిపై చర్యలు ఏమీ ఉండవన్నారు. అతను టిడిపికి పోతానని అంత బహిరంగంగా చెప్పినప్పుడు ఇంకా అతనిపై చర్యలు ఎందుకన్నారు. అతని బతుకు రిమోట్ కంట్రోలింగన్నారు. అతని ఫోన్ ట్రాప్ చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆరోపణ చేసాడు కాబట్టి ఆ దిశలో విచారణ చాలా సీరియస్‌గా ఉంటుందన్నారు. ట్యాంపింగ్ వ్యవహారం బట్టబయలు అయిన తరువాత కోటంరెడ్డిపై చర్యలు గట్టిగానే ఉంటాయని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# కోటంరెడ్డి స్థానంలో ఆదాల

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** అనుకున్నట్లుగానే నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ అధికార పార్టీ ఎంఎల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై వేటుపడింది. ఆయన నియోజకవర్గంలో వైకాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా ఆదాల ప్రభాకరరెడ్డిని ప్రభుత్వం నియమించింది. కోటంరెడ్డిని ఇంచార్జ్ బాధ్యతలనుంచి తప్పించి ఆ స్థానంలో ఆదాల ప్రభాకరరెడ్డిని నియమించడం ద్వారా ఇప్పటి వరకు తన పార్టీ అధిష్టానంపై విమర్శలు చేసిన కోటంరెడ్డి గట్టి దెబ్బతగిలింది. మంత్రి వర్గ పునర్ వ్యవస్థీకరణ దగ్గర నుంచి కోటం రెడ్డి అధిష్టానంపై గుర్రుగా ఉన్నారు. అవకాశం చిక్కినప్పుడు పార్టీపై విమర్శలు చేస్తూ వచ్చారు. అధికారులపై మండిపడ్డారు. ఒక దశలో ఆయన తాడేపల్లిలో సిఎం జగన్‌ను కలిసి తన గోడు విన్పించారు. పార్టీకి, ప్రభుత్వానికి విదేయంగా ఉంటానన్నారు. అయితే ఇటీవల తిరిగి పార్టీపై తెగబడటంతో పాటుగా తన ఫోన్ ట్యాపింగ్ చేసారని ఆరోపించారు. తనపై నమ్మకం లేని పార్టీలో ఉండనని వచ్చే ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు జిల్లాల పార్టీల సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయనకు నచ్చచేప్పే ప్రయత్నం చేసినా అదే రీతిలో కోటంరెడ్డి పార్టీపై విమర్శలకు దిగారు. ఈ క్రమంలో ఆయనను సిఎం జగన్ నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలనుంచి తొలిగించారు. పార్టీకి అత్యంత విదేయుడైన ఆదాల ప్రభాకరరెడ్డిని నెల్లూరు జిల్లా గ్రామీణ ప్రాంత నేతలు, కార్యకర్తలను పిలిపించి మాట్లాడిన తరువాత సీఎం జగన్ ఇంచార్జ్‌గా నియమించారు. పార్టీ బాధ్యతలు అత్యంత అంకితభావంతో నిర్వహించాలని ఇన్‌చారీ బాధ్యతలు ఆదాలకు అప్పగిస్తూ ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. పార్టీలో కొన్ని దుష్టశక్తులుంటాయి. మనం మాత్రం వాటికి భిన్నంగా కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నియోజక వర్గాల సమన్వయకర్త బాలినేని శ్రీనివాసరెడ్డి,.ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# మన విద్యావ్యవస్థకు జాతీయ గుర్తింపు

## మొదటిరోజే విద్యాకానుక కిట్ అందాలి

## పాఠశాలల్లో మహిళా పోలీసు, ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్ధిని చిన్నతనంనుంచే చురుకైనవిద్యావేత్తగా తీర్చిదిద్దేందుకు పునాదివేస్తున్నామన్ని తెలిపారు. పాఠ్యంశాల్లో ఆలోచనాశక్తిని పెంచే అంశాలను పొందుపరుస్తున్నామని తెలిపారు. విద్యాకానుక కిట్ విద్యాసంవత్సరం ఆరంభమైన మొదటిరోజునే విద్యార్ధికి అందుతుందన్నారు. రాష్ట్రంలో పాఠశాల విద్య విధానం, స్కూళ్ల నిర్వాహణ అత్యంత సమర్దవంతంగా అమలు కావాలని, మన బడి, నాడు, నేడు ద్వారా అభివృద్ధి చేసిన అన్ని స్థాయిల పాఠశాలలపై నిరంతరం గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి జిల్లా కలెక్టరు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. విజయవాడ నగర శివారుల్లోని తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో గురువారం విద్యాశాఖపై సమీక్షను నిర్వహించారు. విద్యాకానుకలోని వివిధ వస్తువులను, బూట్లు, బెల్టులు, పుస్తకాలను సీఎం జగన్ స్వయంగా పరిశీలించారు. బ్యాగులు, బూట్లు పూర్తిగా నాణ్యత్తో ఉండాలన్నారు. ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు- మ్యాపింగ్, విద్యాకానుక, పాఠ్యంశాలవారిగా ఉపాధ్యాయులు, ఇంగ్లీషు బోధన, డిజిటల్ లెర్నింగ్, పాఠశాల విద్య, ద్విభాషా పాఠ్యపుస్తకాలు, మనబడినాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై సీఎం జగన్ సమీక్షలో ప్రస్తావించారు. విద్యాకానుక వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం రోజునే అందివ్వాలన్నారు. బ్యాగుల క్వాలిటీ, దుస్తుల నాణ్యతలో ఎటువంటి తేడా ఉండకూడదన్నారు. దుస్తులకు సంబంధించిన కుట్టు కూలీ చార్జీలు విద్యా సంవత్సరం ఆరంభంనాటికే తల్లిదండ్రుల ఖాతాల్లో పడాలన్నారు. పాఠశాలల స్థితిగతులను గమనించి అవసరమైన చోట స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్‌నుంచి నిధులు వాడుకోవాలన్నారు. పాఠశాలల నిర్వహణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి నాణ్యత నిర్ధారణంశాలను విలేజీ క్లినిక్‌లపరిధిలోకి తీసుకుని రావాలన్నారు. వీటిపై ఎప్పటికప్పుడు విలేజ్‌క్లినిక్‌ల ద్వారా నివేదికలు పంపాలన్నారు. ప్రతి వారం గ్రామ సచివాలయ పరిధిలోని సంక్షేమ, విద్యా సహాయక అధికారి, మహిళా పోలీసు పాఠశాలలను సందర్శించాలన్నారు. నెలకు ఒక పర్యాయం ఆరోగ్యకార్యకర్త(ఎఎన్ఎం)తమ నిర్దేశిత పాఠశాలను సందర్శించాలన్నారు. పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీలు శ్రద్ధ చూపించాలన్నారు. పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు, కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు, ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. వైఎస్సా ఆర్ ప్రీప్రైమరీ(పూర్వప్రాథమిక). ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్దుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సిఎం జగన్ అన్నారు..

# పోలవరం పరిహారం బ్యాంకుల్లో జమకాదు

## కేంద్రమంత్రి షేకావత్

**విజయవాడ,ఫి బ్రవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం నిర్వాసితులకు నేరుగా పరిహారం బ్యాంకుల్లో జమ చేయడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. నిర్వాశితులకు నష్ట పరిహారం అంశంపై లోక్ సభలో వైకాంగ్రెస్‌పార్టీకి చెందిన వంగా గీత అడిగిన ప్రశ్నకు కేంద్రజలశక్తి శాఖా మంత్రి గజేంద్రసింగ్ షేకా వత్ లిఖిత పూర్వకంగా బదులిస్తూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎపి ప్రభుత్వం చేసిన ఖర్చును ఎప్పటికప్పుడు తిరిగి చెల్లిస్తున్నామని వివరించారు. భూసేకరణ, పునరావాసంపై రాష్ట్రం చేసిన ఖర్చుల చెల్లింపులో ఎటువంటి జాప్యం జరుగడం లేదన్నారు. భూసేకరణ కింద ఏప్రిల్ 2014నుంచి 2022 డిసెంబరు వరకు రూ.3, 7779.05 కోట్లు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించింద న్నారు. వాటిలో రూ.3,431.59 కోట్ల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వంకు చెల్లించామ న్నారు. సహాయ పునరావాస ప్యాకేజీ కింద 2014 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబరు వరకు ఏపీ ప్రభుత్వం రూ.2,267.29కోట్లు బిల్లులు సమర్పిం చింద న్నారు. ఇప్పటి వరకు రూ.2,110.2 కోట్లు తిరిగి చెల్లించామన్నారు. పోలవరం విషయంలో కేంద్ర రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తోంద న్నారు.

# కొవ్వాడ అణు విద్యుత్‌పై వెస్టింగ్ హౌస్‌తో చర్చలు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** కొవ్వాడలో ఆరు అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు కోసం వెస్టింగ్ హౌస్‌కంపెనీ (అమెరికా)తో చర్చలు జరుపుతున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్‌వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. వెస్టింగ్ హౌస్ కంపెనీతోచర్చలు ముగిసిన అనంతరం అణు విద్యుత్ కేంద్రంఏర్పాటుకు అయ్యే ఖర్చు, నిర్మాణానికి పట్టే సమయం వంటి వివరాలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు ఖరారు అవుతాయని మంత్రి వివరించారు. భూ సేకరణ, ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు పొందడం, ప్రాజెక్టు స్థలంలో భూమి స్వరూపస్వభావాలపై అధ్యయనం వంటి పనులు జరుగుతున్నాయని కొవ్వాడ అణు విద్యుత్ ప్రాజెక్టు కోసం 2079 ఎకరాల భూమి అవసరం ఉంది. ఇప్పటికి 2061 ఎకరాల భూసేకరణ పూర్తయ్యిందని ఈ భూమిని న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ పేరిట బదలాయించడం కూడా పూర్తయ్యిందని మంత్రి పేర్కొన్నారు.

# టిడిపితో పొత్తు ఉండదు

## సోము వీర్రాజు

**విజయవాడ,ఫి బ్రవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల ప్రయోజనాల కోసం టిడిపితోపొత్తుపెట్టుకోమని బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజుస్పష్టం చేసారు. కుటుంబ, వారసత్వ పార్టీలతో బిజెపి సైద్ధాంతికంగా పొత్తులు పెట్టుకోదన్నారు. తెలుగుదేశం పార్టీ విధానాలతో తాము ఏకీభవించేది లేదన్నారు. రాష్ట్రంలో బిజెపి అత్యంత శక్తివంత రాజకీయ ప్రత్యామ్నయంగా రూపొందుతుందన్నారు. జెఎస్పీతో కలిసి ముందుకు సాగాతామన్నారు.

## వారం - వర్జ్యం

**3-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
త్రయోదశి సా.06-44; పునర్వసు పూర్తి
వర్జ్యం రా.07-52 ల 09-37
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మూహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**వృషభం:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**మిథునం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు అదనపు ఆదాయం.

**సింహం:** ఆదాయానికి మించిన ఖర్చులు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**తుల:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది.

**వృశ్చికం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయం.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కుంభం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** ఉత్సాహంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శివరాత్రి తిరునాళ్లకు శ్రీకాళహస్తి ముస్తాబు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్లకు ముస్తాబౌతుంది. ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి. ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు. ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలితో కలసి సమావేశం నిర్వహించి సూచించారు. కాగా జిల్లా కలెక్టర్, ఎస్పిలు మరో సారి సమీక్షించారు. పలు సూచనలు చేసారు. ఈ మేరకు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు పరుగులుతీస్తున్నారు. ఆయన ఆర్‌జెసి కావటంతో ఇతర ఆలయాలకు సంబంధించిన పరి పాలనను పర్యవేక్షించుకుంటూ మహాశివరాత్రి ఏర్పాట్లును తమ సిబ్బందితో అమలు చేస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్లు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలు, అలాగే రూ.కోటితో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు పూర్తి కావచ్చాయి. గతంలో పని చేసిన ఇఓల హయాం కన్నా ప్రస్తుత ఇఓ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. పట్టణం లోని నాలుగు మాడా వీధుల్లో గల మండపాల వద్ద శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి అమ్మవార్లు ఊరేగించే కృష్ణారెడ్డి మండపం, పెండ్లి మండపం, బేరివారి మండపం వద్ద ఆకట్టుకునే విధంగా పందిళ్లు వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. అయితే ట్రాఫిక్ సమస్యతో ప్రారంభానికి ముందు ఏర్పాటుకు పోలీసులు సూచించారు.. ఆలయ కార్య నిర్వహణాధికారి వికెసాగర్‌బాబు ఎప్పటి కప్పుడు చెల్లింపుల్ని చేస్తూ ఓ వైపు ఫైళ్లపై సంతకాలు మరో వైపు సమీక్షలు ఇంకొక వైపు అతిధుల్ని ఆహ్వానించే కార్యక్రమాల్లో తలమునకలై ఉన్నారు. ఇక ఇంజ నీరింగ్ విభాగం పనుల్ని ఇఇ మురళీధర్‌రెడ్డి సార ధ్యంలో రధాలు, నారదపుష్కరిణిలో తెప్పలకు సంబంధించి పరిశీలన జరుపుతున్నారు. శివరాత్రి అంటే చుట్టుపక్కల గ్రామాలకు పండగ. మరో రెండురోజుల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. దాంతో అధికారులు ఎవరి పరిధిలో వారు పరుగులుతీస్తూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తు న్నారు. ఓవైపు భారీ ఏర్పాట్లు మరోవైపు నిధుల అందుబాటును పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు బందోబస్తుకు సంబం ధించి వచ్చే సుమారు 1000మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవంలో ప్రత్యేకతలు:**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది కొత్తదనంగా ఉండాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో కస రత్తు చేస్తున్నారు. ఆలయంలో ఉత్సవాల నిర్వ హణలో ఎంతో ఆపార అనుభవం ఉన్న ఎఇఓలతో పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటులో కొత్తకళాకారుల్ని ఆహ్వానించుటకు తీర్మానించారు. ఉత్సవంలో ప్రధాన ఐదురోజుల్లో పంచవాయిద్యాలు, హైదరాబాదు బ్యాండు మేళాలు, ఇంద్రజాల ప్రదర్శనలు, బుట్టబొమ్మలు, కీలు గుర్రాలు, కరగాటం, గోవిందం గొడుగులు, భజన బృందాలు,పండరి భజనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. మరోరెండు మూడు కొత్త ఆకర్షణీ యమైన కార్యక్రమాలు ఏర్పాటుకు పరిశీలిస్తు న్నారు. అందులో విచిత్ర వేషాల కార్యక్రమాల్ని ఏర్పాటు చేయాలని చర్చిస్తున్నారు.

**ఏదీ నాటి శివరాత్రి వేడుకలు?**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివ రాత్రి తిరునాళ్లు అంటేఎంతో వేడుక. తిరునాళ్లకు ప్రత్యేకాకర్షణ మజిలి దుకాణాలు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా పోలీసులు 'ట్రాఫిక్' ముసుగులో దుకాణాల్ని అనుమతించటంలేదు. దాంతో ఉత్స వాల్లో శోభ కనబడటం లేదు. సంబరాలు అంటే రోడ్లు పక్కన దుకాణాలు ఏర్పాటుచేస్తే ఆ కళాకాంతి ఎంతో శోభాయమానంగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితిలేదు. పోలీసులు దుకాణాల్ని అనుమతించక పోవటంతో ఉత్సవాల్లో కొత్తదనం కనబడటం లేదు. ఏదో దేవుళ్లఊరేగింపు జనం హాజరు కావటా నికే పరిమితం అవుతుంది. అయితే గుడ్డిలోమెల్ల అన్నట్లు ప్రస్తుతం తేరువీధిలోకాకుండా ఆలయానికి సమీపంలోనే బజారువీధిలో అనుమతిస్తున్నారు.



## ఎల్లుండి నుంచి నూతన పరకామణి

# భవనంలో కానుకల లెక్కింపు

## ప్రారంభించిన ఐదునెలలకు అందుబాటులోకి!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో సుమారు 23కోట్ల రూపాయలు వ్యయంతో దాత సహకారంతో అధునాతన సాంకేతికతతో నిర్మించిన నూతన పరకామణి భవనాన్ని ఈనెల 5వతేదీ ఆదివారం నుంచి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇప్పటి వరకు ఈ భవనాన్ని అన్ని విధాలా రూపుదిద్ది ప్రారంభ మైన ఐదునెలల తరువాత వినియోగించు కునేందుకు సిద్ధం చేశారు. తొలిసారిగా 5వతేదీ ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, వైదిక పూజలు నిర్వహించనున్నారు. ఇదంతా ముగిసిన తరువాత నూతన పరకామణి భవనంలో నాణేలు, నోట్ల కట్టలు, బంగారు వెండి ఆభరణాలు లెక్కించనున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. వడ్డీకాసుల వెంకన్నను ప్రతిరోజూ 60వేలమంది వరకు భక్తులు దర్శించుకుని తమ మొక్కుబడులను కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్నారు. ఇలా రోజువారీగా సరాసరి 4కోట్లరూపాయల వరకు ఆదాయం శ్రీవారికి చేకూరుతోంది. ఈ కానుకలను లెక్కించేందుకు బెంగళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహకారంతో నాలుగుబ్లాక్‌లుగా నిర్మించారు.

అనాదికాలంనుంచి తిరుమలేశునికి కోట్లాదిమంది భక్తులు దర్శనానంతరం ఆలయంలోపల విమానప్రదక్షణప్రాకారంలో హుండీలో కానుకలు సమర్పిస్తున్నారు. ఇదివరకు ఈ కానుకలను ఆలయంలోపల పరకామణిలో లెక్కిస్తున్నారు. రోజురోజుకూ వడ్డీకాసులవాని హుండీ ఆదాయం పెరుగుతుండటం, లెక్కించేందుకు సిబ్బందికి స్థలం ఇరుకుగా ఉండటంతో అధునాతన విశాలభవనం అవసరాన్ని గుర్తించి పాలకమండలి కోరికతో అన్నప్రసాద భవనం సమీపంలో నిర్మించింది. 2022 సెప్టెంబర్ 28వతేదీ ఈ భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే. అయితే ఈ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తికాకపోవడం, తీర్చిదిద్దేపనులు జరుగుతుండటంతో ఇటీవల ముగిశాయి.

దీంతో ఈనెల 5నుంచి నూతనపరకామణి భవనంలో కానుకలు లెక్కించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఆలయంలోపల వెంకన్న మూలవిరాట్టును దర్శించుకున్న భక్తులు కానుకల లెక్కింపు స్పష్టంగా వీక్షించే అవకాశం లేదు.

**భక్తులు వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు :**

అధునాతనంగా నూతన టెక్నాలజీతో ప్రారంభమై అందుబాటులోకి రానున్న పరకామణి భవనం వెలుపల నుంచి భక్తులు ప్రత్యక్షంగా వీక్షించేలా బుల్లెట్‌ప్రూఫ్ అద్దాలు ఏర్పాటు చేశారు. హుండీకి చేరిన కానుకలు బంగారు వెండి ఆభరణాలు, నగదుకట్టలు, చిల్లర నాణేలను లెక్కించేందుకు టిటిడి అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఈ భవనంలోనే నిఘాభద్రత సిబ్బంది, విశ్రాంతి హాలు, పదిస్ట్రాంగ్‌గదులు, దాతలవిభాగం విశ్రాంత హాలుకూడానిర్మించింది. నూతన పరకామణి భవనంచుట్టూ కట్టుదిట్టమైన భద్రత కూడా ఏర్పాటు కానుంది. ఈ పరకామణిలో జర్మనీ టెక్నాలజీతో నాణేల లెక్కింపుకు ప్యాకింగ్ కోసం 2.80కోట్లతో రెండుయంత్రాలను ఏర్పాటుచేస్తోంది.



## 5న శ్రీవారి గరుడసేవ

**తిరుమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు అత్యంత కమనీయమైన, ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ ఆదివారం నిర్వహిస్తున్నారు. మాసపౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి 7గంటలకు గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే భక్తుల కోరిక మేరకు తిరుమలలో ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ నిర్వహిస్తున్న విషయం విదితమే.

## 9 నుంచి 19 వరకు జాతీయ పుస్తక మహోత్సవాలు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత ప్రాచుర్యం కలిగిన విజయవాడ నగరంలో ఈ పర్యాయం దాదాపు నెల రోజుల ఆలస్యంగా జాతీయ పుస్తక మహోత్సవాలు జరుగుతు న్నాయి. ఈ నెల 9వ తేది నుంచి 19వ తేది వరకు విజయవాడ పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణంలో ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఏటా స్వరాజ్ మైదానంలో జరిగే ఈ ఉత్సవాలు ఈ ఏడాది అక్కడ స్మృతి వనం నిర్మాణంలో ఉండటంతో నిర్వహణ ప్రాంగణం మారింది. ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది రాచమల్లు రామచంద్రారెడ్డి, ముదివర్తి కొండమాచార్య మూర్తి, బెల్లంకొండ రామదాసు, అవసరాల సూర్యారావు శత జయంతి సభలు నిర్వహిస్తారు, 9వ తేదిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ మహోత్సవాలను లాంఛనంగా ప్రారంభిస్తారని ఉత్సవ కమిటీ సమన్వయ కర్త ఎమెస్కో పబ్లిషర్ అధినేత దుపాటి విజయ్‌కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఫిబ్రవరి13వ తేది సాయంత్రం పుస్తక ప్రియులతో నగర వీధుల్లో పాదయాత్ర నిర్వహిస్తారు. పుస్తక మహోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు బెల్లపు బెబి, అధ్యక్షుడు మనోహర్‌నాయుడు, కార్యదర్శి కె.లక్ష్మయ్యతదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## విజయవాడ రైల్వే డివిజన్ సరకు రవాణా ఆదాయంలో

# అరుదైన రికార్డు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్ సరుకుల రవాణా ఆదాయంలో అరుదైన రికార్డును సాధించింది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఆదాయంలో అనుకున్న లక్ష్యాలను రెండు నెలల ముందే ఈ డివిజన్ అధిగ మించింది. ఈ డివిజన్ పరిధిలో సరుకు రవాణాపై 2022-23 ఆర్థిక వార్షికానికి రూ.3,257 కోట్లు ఆదాయాన్ని విజయవాడ రైల్వే డివిజన్‌కు నిర్దేశిం చారు. అయితే గత నెల 28వ తేది గణాంకాలను అనుసరించి ఆ నాటికే రూ.3.271 కోట్లు ఆదాయాన్ని అర్జించింది. ఈ ఏడాది మార్చి నెల31 నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడానికి అవకాశ మున్నా, రెండు నెలలకు ముందే ఈ టార్గెట్‌ను సాధించింది. ఇంకా రెండు నెలల వ్యవధిలో ఆదాయం సరుకుల రవాణాతోనే కాకుండా ప్రయాణీకులపై వచ్చే ఆదాయంతో కలిపి రూ.5వేల కోట్లును సునాయాసంగా అధిగమిస్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది మొత్తం కలిపి రూ.3200కోట్లు ఆదాయాన్ని విజయవాడ రైల్వే కోట్లు ఆదాయం సాధించింది. ఈ ఏడాది అదనంగా మరో 1800ల కోట్లు నుంచి 2200 కోట్లు ఆదాయం లభిస్తోందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత వరకు విజయవాడ రైల్వే డివిజన్‌కు 2018.-19లో రూ.5,136 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ ఏడాది ఆ ఆదాయాన్ని అధిగమించాలని విజయవాడ రైల్వే డివిజన్ అధికారులు పట్టుదలతో ఉన్నారు.

## అనుబంధ ఆలయాల కుంభాభిషేకానికి

# బాలాలయాలు ఏర్పాటు



బాలాలయస్థాపనలో పాల్గొన్న ఛైర్మెన్ అర్చకులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయాల కుంభాబిషేకానికి సన్నాహాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత అనుబంధ ఆలయాల పర్యవేక్షణపై దృష్టి సారించారు. గురువారం మూడు ఆలయాల కుంభాభిషేకాల నిర్వహణ కోసం, జీర్ణోద్ధారణ కార్యక్రమాలకు బాలాలయ స్థాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తకన్నప్ప ధ్వజ స్థంభానికి బంగారుతాపటం చేయించిన సందర్భంగా ఆలాగే నీలకంఠేశ్వర స్వామి, ఆగస్తీశ్వరస్వామి ఆలయాల మహాకుంభాభిషేకానికి బాలలయం నిర్వహించారు. ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుం టున్నామని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.

### ఆలయాల పూర్వ వైభవానికి చొరవ

**పురాతన ఆలయాలకు జీర్ణోద్ధారణతో కొత్త హంగులు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా గ్రామాల్లో ఆలయాలు వెలిసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. అయితే పురాతన ఆలయం పరిస్థితి ఆందో ళనకరంగా మారింది. దాంతో ఆలయాలకు జీర్ణోద్ధారణ గావించి కొత్త హంగులు కల్పించుటకు చర్యలు తీసుకున్నామని ఛైర్మెన్ వివరించారు. భక్తకన్నప్ప కొండపై ధ్వజస్థంభ పూజల్లో స్థానిక స్థానాచార్యులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో పూజలు వేదోక్తంగా నిర్వహించారు.

ఇక్కడ మూడు రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాలకు ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పర్యవేక్షిం చారు. జీర్ణోద్ధారణ పనులను చేపట్టనున్నట్లు వివరించారు. స్థానిక శాసనసభ్యులు బియ్యపుమ ధుసూధనరెడ్డి ప్రత్యేక దృష్టితో అనుబంధ ఆలయాలకు పూర్వ వైభవం వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ ప్రధానర్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ శోభారాణి, రాజేశ్వరి, సూర్యప్రసాద్, స్థపతి కుమార్, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మీ, ప్రత్యేకాహ్వానితులు పాలమంగళం నీల, పురోహితులు గోవింద స్వామి, పరిచారకులు శ్యాం శంకర్ స్వామి, అర్చకులు ప్రసాద్, మోహన్‌శర్మ, అప్పాజి శర్మ పాల్గొన్నారు.

## 13న కోటంరెడ్డి టిడిపిలోకి?

**నెల్లూరు ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** పార్టీలో జరుగుతున్న పరిణామాలు ......తన ఫోన్‌ట్యాపింగ్....తనపైన ఇంటలిజెన్స్ నిఘా... అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టాలనుకున్న వైఎస్సార్సీ అధిష్టానంతీరుపై ఒక్కసారిగా తిరుబాటు బావుటా ఎగురవేశారు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి. ఆయన మనస్సు గాయపడింది. ఈ పరిణామాలన్ని ఆయన అవమానంగా బావించారు. ఇన్ని అవమానాలు జరిగిన తరువాత పార్టీలో ఇక ఉండను అని ఆయన తేల్చి చెప్పేశారు. శ్రీధర్‌రెడ్డిపైన జరుగుతున్న కుట్రలు ఆయన అనుచరులు, ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. త్వరలోనే టిడిపిలో చేరుతారని ఆయన అభిమానులు బాహాటంగా చెబుతున్నారు. కొంతమంది అయితే ఏకంగా ఈనెల 13 వ తేది న ఆయన టిడిపిలో చేరుతారని అంటున్నారు. సోషల్ మీడియాలో ఇది వైరల్ అవుతోంది. పార్టీ కార్యాలయం వద్ద జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సిలు కూడా తీసివేశారు.

**కేవలం కోటంరెడ్డి సోదరులు ఉన్న ఫ్లెక్సిలు మాత్రమే కట్టారు**

శ్రీధరన్న నువ్వంటే మాకు ప్రాణం.... మాకు పార్టీలతో పనిలేదు.....నువ్వు ఎక్కడ వుంటే అక్కడ వుంటామని అభిమానులు ఫ్లెక్సిలు కడుతున్నారు. రాష్ట్రంలో మొట్టమొదట గడగడపకు తిరిగి ప్రతి ఒక్కర్ని పలకరించిన రోల్‌మోడల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, ఆయనను చూసే ప్రభుత్వం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ విషయంలో రాష్ట్రంలో ప్రజలందరికి తెలుసు. చరిష్మా ఉన్న నాయకుల జోలికి వెళితే జరిగే పరిణామాలు చాలా దారుణంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాలేజి రోజులనుండి కూడా శ్రీదర్‌రెడ్డి పోరాటాల తోనే తన జీవితాన్ని సాగించారు. మరలా పోరాటాం ప్రారంభం అయిందని తగ్గేదేలేదంటు ఆయన అభిమానులు అంటున్నారు. రూరల్‌లో ఆయనపైన ఎవ్వరైనా పోటి చేయాలన్నా అంతటి సాహసం ఎవ్వరికి లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్న ఆనియోజకర్గం ప్రజల గుండెలలో నిలిచిపోయిన నాయకుడు కోటంరెడ్డి. జిల్లాలో కోటంరెడ్డి తిరుబాటుజెండా ఎగుర వేయడంతో వైఎస్సార్సీలో గందరగోళ పరిస్థితులు ఏర్పాడ్డాయని స్పష్టంగా తెలుస్తొంది.

## జల్లికట్టుకు అనుమతించలేదని విధ్వంసం

### పోలీసులు, వాహనాలు, బస్సులపై రాళ్లదాడులు

### చెన్నై - బెంగళూరు హైవేలో ఉద్రిక్తత.. తమిళనాడు హోసూరు వద్ద సంఘటన

**కుప్పం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** తమిళనాడులో పెద్ద ఎత్తున నిర్వహించే జల్లి కట్టుకు అనుమతించలేదని ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఏకంగా చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలోకి వచ్చిన ఆందోళనకారులు పోలీసు వాహ నాలతో పాటు ఆ మార్గంలో తిరుగుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులపై రాళ్లు రువ్వి ఉద్రిక్త పరిస్థితి కల్పించారు. ఈ సంఘటనతో జాతీయ రహదారిలో కిలో మీటర్ల దూరం మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయంకలిగింది. పోలీసులు ఆందోళన కారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువును ప్రయోగించారు. ఈసంఘటన తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లా హోసూరు సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. హోసూరు పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు పలువురు జల్లికట్టు నిర్వహించేందుకు పోలీసుల అనుమతి కోరారు. అయితే పోలీసులు అనుమతించలేదు. దీంతో హోసూరు సమీపంలోని గోబసంద్ర ప్రాంతంలో ఒక్కసారిగా ఆందోళన కారులు, కొంతమంది యువకులు ఉన్నట్లుండి ఏకంగా పోలీసులు, పోలీసు వాహనాలపై రాళ్లదాడికి తెగబడ్డారు. దీంతో పలు వురు పోలీసులకు తీవ్రగాయాలయ్యాయి. వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అలాగే చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలో వస్తున్న బస్సులు, వివిధ వాహనాల అద్దాలు సైతం ధ్వంసం చేసి ఆందోళనకా రులు భయానక వాతావరణంసృష్టించారు. ఇది గుర్తించిన పోలీసులు హుటా హుటిన హోసూరు నుంచి అదనపు పోలీసు బలగాలను తెప్పించి ఆందోళన కారులను చెదరగొట్టేందుకు భాష్పవాయువును సైతం ప్రయోగించారు. అయితే ఆందోళనకారులు మాత్రం ఏకధాటిగా రాళ్ల దాడి చేయడంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. కాగా ఈసంఘటనకు సంబంధించి సుమారు 200మందిని తమిళనాడు పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సిఎం జగన్ తాపత్రయం





మీడియా సమావేశంలో అమరావతి జెఎసి నేతలు

**సచివాలయం, ఫిబ్రవరి, ప్రభాతవార్త:** రాజధానిని తరలించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అమరావతి జెఎసి నేతలు మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో అమరావతి జేఏసీ నేతలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జెఎసి కీలక నేత పువ్వాడ సుధాకర్ మాట్లాడుతూ విశాఖ రాజధాని అవుతుందని గ్లోబల్ ఇన్వెస్టర్ల సద స్సులో సిఎం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కోర్టు పరిధి లోని అంశంపై ప్రకటన చేయడం అభ్యంతరకరమని అన్నారు. సిఎం వ్యాఖ్య లతో ఆయనకు రాజ్యాంగ వ్యవస్థలపై ఉన్న గౌరవం ఏంటో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలా దృష్టి మరల్చే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. మీడియాలోని ఓ ఛానెల్ తప్పుడు ప్రసారాలు చేస్తుందని మండిపడ్డారు. రాజధాని విషయం సున్నితమైందని కోర్టు చెప్పని విషయాలను కూడా కోర్టు చెప్పినట్టు ప్రసారాలు చేయడం దారుణం అన్నారు. తప్పుడు ప్రసారాలు చేస్తే రైతులకు ఏమైనా అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**సిఎం వ్యాఖ్యలు సుప్రీంకోర్టును అవమానించేలా ఉన్నాయిః దామినేని శ్రీనివాసరావు**

సిఎం జగన్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టును అవమానించేలా ఉన్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన రాజధానిలో మీడియాతో మాట్లాడుతూ సుప్రీంలో కేసు పెండింగ్ ఉండగా సిఎం ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నించారు. దీనిని కోర్టు ధిక్కరణ కింద సుమోటాగా సుప్రీంకోర్టు తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తేవడంలో సీఎం విఫలమయ్యాడని మండిపడ్డారు. అట్టహాసంగా చేసిన దావోస్ పర్యటనలో ఒక్క పైసా.. పెట్టుబడి రాలేదని అన్నారు. వివేకా హత్య కేసులో సిఎం కుటుంబ సభ్యులు ప్రమేయమున్నట్లు వార్తల ద్వారా తెలుస్తోందని వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. అధోగతిపాలైన రాష్ట్రాన్ని మరింత వెనక్కి నెట్టడం బాధాకరమన్నారు.

## మైనార్టీలకు కొండంత అండగా

# జగన్ ప్రభుత్వం: సజ్జల



**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్త ప్రతినిధి:** మైనార్టీలకు తమ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏ ప్రభుత్వం సుదీర్ఘ రాష్ట్ర చరిత్రలో చేయనంత మంచిని వారికి సిఎం జగన్ చేసా రన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం అనేక పథ కాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. తాడే పల్లిలో పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు చేసిన మైనార్టీ సదస్సులో సజ్జల మాట్లాడుతూ డీబీటీ రూపంలో నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం హామీలకు పరిమితమైందన్నారు. సిఎం జగన్ మైనార్టీలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసారన్నారు. ముస్లిం యువతులకు షాదీ తోఫా అందిస్తున్నారన్నారు. మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య అవకాశాలు మెరుగు పర్చారన్నారు. మైనార్టీలకు విద్యా ప్రయో జనాలతో పాటు ఉపాధి అవకాశాలు అందుబాటు లోకి తీసుకుని వచ్చారన్నారు. ఆయా పథకాల ద్వారా ముస్లిములకు అందిస్తున్న నగదు సహకారాన్ని నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తు న్నట్లు తెలిపారు. ముస్లిములకు ఎన్నికల సమయంలో ఏవైతే వాగ్దానాలను సీఎం జగన్ చేసారో వాటిని అమలు చేసారన్నారు. ముస్లిం మైనార్టీలకు ఆ రోజున దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి న్యాయం చేసారన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లోను మైనార్టీలకు ప్రాధాన్యతనిచ్చామన్నారు. మైనార్టీ విద్యార్థులు చదువుకునే పాఠశాలలను అభివృద్ధి చేసారని చెప్పారు. మైనార్టీలు లేకుండా తమ పార్టీ లేదన్నారు. ఏ దుష్టశక్తి ఎన్ని పన్నాగాలు పన్నిన తమ పార్టీకి ఏమీ కాదన్నారు. మంత్రి పదవులు రాక కొందరు తామెక్కిన చెట్టు కొమ్మను నర్కుంటున్నారన్నారు.

## గుంతకల్లు రైల్వే డివిజన్‌కు వేధిస్తున్న

# టిక్కెట్ చెకింగ్ సిబ్బంది కొరత

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో తిరిగే రైళ్ల సంఖ్యకు సరిపడా సిబ్బంది తగినంతగా లేకపోవడంతో ఎలానెట్టుకు రావాలిరాబాబు అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కోవిడ్-19 అనంతరం, డివిజన్ పరిధజలో క్రమేణా, రోజువారీగా తిరిగే రైళ్లు, నాన్ డైలీ ట్రైన్స్, పాసింజర్ రైళ్లు క్రమేణా పెరుగుతున్నాయి. రైళ్లలో రిజర్వేషన్ బోగీల్లో ప్రయాణించే, ప్రయాణికుల బాగోగులు చూసే టిక్కెట్ చెక్కింగ్ సిబ్బంది సంఖ్య మాత్రం ఏ నెలకు ఆ నెల తగ్గుతూనే ఉంది. దీంతో రైళ్లలో విధుల నిర్వహణలో ఉండాల్సిన టికెట్ చెకింగ్, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులు బోగీల్లో కనిపించని పక్షంలో రైళ్లలో చోరీలకు పాల్పడే వారు ప్రయాణికులకు భయభ్రాంతులకు గురి చేసి తమపనిని సునాయసంగా చేసుకుంటున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ప్రతి రోజూ 319 ప్రయాణికుల రైళ్లు తిరుగుతున్నాయి. వీటిలో రోజువారీగా తిరిగే దినసరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు 83 కాగా, నాన్ డైలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు 118, పాసింజర్ రైళ్లు 48 వెరసి డివిజన్ పరిధిలో మొత్తం 319 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిలో ప్రయాణికుల కోసం గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో గుంతకల్లు, ధర్మవరం, రేణిగుట, తిరుపతిలలో స్లీపర్ డిపోలు ఏర్పాటు చేయగా, గుంతకల్లు, కడప, రేణిగుట, తిరుపతి, ధర్మవరం, రాయచూరు, ద్రోణాచలం (డోన్), రైల్వే స్టేషన్లలో టికెట్ లేకుండా ప్రయాణించే వారిని గుర్తించి వారి నుంచి అపరాధరుసుం వసూలుచేసేందుకు, ఆక స్మిక తనిఖీలు నిర్వహణకై ప్రత్యేక స్క్వాడ్ బృందా లకు సంబంధించిన స్క్వాడ్ డిపోలు పనిచేస్తు న్నాయి. అభిజ్ఞ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు, ట్రైన్ ఎగ్జామినర్ (టిఇ)కు సంబంధించి మొత్తం 102 ఖాళీలు ఉండగా, సీనియర్ ట్రావెలింగ్ టిక్కెట్ ఎ గ్జామినర్ (సీనియర్ ఇటిఇ) కేటగిరి 109, టిటిఇ-23, సిటిఇ-03 చొప్పున మొత్తం టిక్కెట్ చెకింగ్ సిబ్బందికి సంబంధించి 237 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో స్లీపర్ డిపో ఇన్‌చార్జ్‌లు, సంబంధిత ఉన్నతాధికారులు ఎలాగోలా సిబ్బందికి, బ్రతిమలాడి, ప్రాధ్యేపడి నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే శాఖ, ప్రయాణికుల శ్రేయస్సును, రానున్న వేసవి సెలవు సీజన్‌లో దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ చెకింగ్; ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి ఖాళీలను తక్షణం భర్తీ చేసి ప్రయాణికులకు రక్షణ; భద్రత, కల్పించాల్సిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉంది.

వార్త


శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.

-చాణక్యుడు

# సమస్యల వలయంలో గిరిజనం!

గిరిజన సంక్షేమం అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని నేతలు ఒకపక్క గొప్పలు చెప్పుకుంటున్నా మరోకపక్క కనీస వైద్యసదుపాయాలు లేక అర్ధాకలితో అల్లాడుతున్న కోట్లాది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయాల మాట అటుంచి కడుపునిండ తిండిలేక పౌష్టికాహారం లోపించి వేలాది మంది గిరిపుత్రులు రకరకాల వ్యాధులబారిన పడుతున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా అర్ధాకలితో అల్లాడుతూ పౌష్టికాహారం లోపంతోపాటు స్వచ్ఛమైన తాగునీరులేక వేలాది మంది గిరిపుత్రులు అంధులుగా మారుతున్నారనే వార్తలు చూసి ఆవేదన చెందని ప్రజాస్వామ్యవాదులుండరు. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన గిరిపుత్రులు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్ విటమిన్ 'ఎ' లోపంతో క్రమేపీ కనుచూపు కోల్పోతున్నారు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి కూడా ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు తోటిమానవుడి దోపిడీలతో భారత్‌లో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఆదివాసులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా ఇప్పటికీ నడవడానికి సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సులు ఎక్కనివారే కాదు చూడని వారు కూడా ఎందరో ఉన్నారంటే అతిశయోక్తికాదు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపదిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై విస్తృత చర్చ జరుగుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో పదకొండు కోట్ల మందికిపైగా గిరిజనులు ఉన్నారు. వైద్యం, విద్య విషయంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారనేచెప్పొచ్చు. ఆదివాసుల ఆరోగ్య పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ప్రముఖ గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అభయ్‌బంగ్ నేతృత్వంలో కేంద్రప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ దేశంలోని గిరిజన ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి నాలుగేళ్లక్రితం ఒక నివేదికను సమర్పించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్ఫైశాతంపైగా ఆదివాసుల ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నాయని, ప్రతి నలుగురిలో ఒక గిరిజనుడు అధికరక్తపోటుతో బాధపడుతున్నాడని ఆ నివేదిక స్పష్టం చేసింది. పొగాకు వినియోగం ఎక్కువగా ఉండడంతో అధికశాతం గిరిజనులు క్షయబారిన పడుతున్నారని, ఐదేళ్లలోపు గిరిపుత్రులలో నలభైశాతంపైగా సరైన పౌష్టికాహారం కొరవడి గిడసబారిపోతున్నారని, పదహారు శాతం పిల్లల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని యునిసెఫ్ గతంలోనే స్పష్టంచేసింది. అంతేకాదు వయసుకు తగ్గఎత్తు, బరువు లేరని నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా చూసినా ఆదివాసుల జీవన విధానంలో సారూప్యత కన్పిస్తుంది. భూమి, వనరులపైనే వారి జీవనం ఆధారపడి ఉంటుంది. సంప్రదాయం, సంస్కృతి తమచుట్టూ ఉన్న అడవి, వనరులతోనే వారి జీవనం పెనవేసుకొని ఉంటుంది. అధికశాతం ఇప్పటికీ నాటువైద్యం వైపే మొగ్గ చూపుతున్నారు. పసర్లు, వేర్లతో వైద్యం చేసుకొనిఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. అంతరిక్షంవైపు అత్యాధునిక ఉపగ్రహాలు విజయవంతంగా ప్రయోగించగలుగుతున్న ఈ తరుణంలో కలుషితనీరు, దోమకాటుతో విషజ్వరాలు ప్రబలితే వాటిని అడ్డుకోలేక చతికిలపడడం దురదృష్టకరం. అమాయక గిరిజనులు పెద్దఎత్తున ప్రాణాలుకోల్పోతున్నా నిలువరించలేక పోవడం బాధాకరం. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా గిరిజన ప్రాంతాల్లో డెబ్బై శాతం గిరిజన గ్రామాలకు నేటికీ సురక్షిత తాగునీటి వసతిలేదు. ఆపద వస్తే దగ్గరలోని ఆస్పత్రికి చేర్చేందుకు సరైన రోడ్డు రవాణా సౌకర్యం లేదనేచెప్పొచ్చు. భారత్‌లోని మొత్తం గిరిజనుల్లో ఎనభైమూడు శాతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్, జార్ఖండ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో బీహార్, జమ్మూకాశ్మీర్, తమిళనాడులో 15.3శాతం గిరిజనులు నివసిస్తున్నారు. వారివారి అవసరాల మేరకు విద్యాసౌకర్యా లుకానీ, వైద్యవసతులుకానీ ప్రభుత్వపరంగా పూర్తిగా కల్పించలేదనే చెప్పొచ్చు. అటవీ ప్రాంతాల్లో గిరిజనుల మరణాలు సంభవిస్తే యుద్ధప్రాతిపదికపై చర్యలంటూ హడావుడి చేయడం పది, పదిహేను రోజులపాటు వైద్యక్యాంపులు నిర్వహించడం లాంటి తాత్కాలిక చర్యలే తప్ప శాశ్వత పరిష్కారాల వైపు అడుగులుపడడంలేదు. కనీసం వారికి కేటాయించిన నిధులు వారికే అందేలాచూడడంలో కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఘోరంగా విఫలమ వుతున్నాయి. గిరిజన సంక్షేమం కోసమే ఏర్పాటుచేసిన ఐటిడిఏలు కూడాఆశించినఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నా కొన్నిప్రాంతాల్లో ఆరోగ్యకేంద్రాలు ప్రారంభించారు. భవనాలునిర్మిస్తున్నారు. డాక్టర్లను కిందిస్థాయి ఉద్యోగులను నియమిస్తున్నారు. కానీ అక్కడికి వారిని పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు గిరిజన ప్రాంతాలకు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి మళ్లీగిరిజనులు నాటువైద్యంవైపేమొగ్గుచూపుతు న్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా వైద్య, విద్యవంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

తాను చెప్పిన మాటలపై రాజకీయ వేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.




చార్లెస్ డిగాల్

రాజు చేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్నిపాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుర్రం జాషువా

## ప్రజావాక్కు



### జోడోయాత్ర ముగిసింది

రాహుల్ గాంధీ రాజకీయంగా తమ పార్టీ ఎంత బలపడినా జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నాయం కాలేదు సరికదా ఆ దగ్గరకుకూడా రాలేదన్నది కఠినవాస్తవం. ఇప్పుడు చూడాల్సింది ఏరాష్ట్రానికి ఆరాష్ట్రంలో తన బలం పెంచుకోవడంతోపాటు కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలను వెతుక్కోవడం. అవసరమైతే కొంచెం తగ్గి ప్రత్యామ్నాయం బలంగా తయారయ్యేలా సర్దుబాటు ధోరణితో ముందుకు వెళ్లడం. నాయకత్వం తనకే కావాలన్న ధోరణికాకుండా మంచి టీంప్లేయర్‌గా వ్యవహరించగలిగేలా తమనుతాము మలుచుకోవడం. కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు 12రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగాఐదు నెలలపాటు రాహుల్ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ఒకమంచి కార్యక్రమం. ఈయాత్రతో కాంగ్రెస్‌పార్టీకి రాజకీయంగా ఉపయోగం ఎంతన్నది పక్కన పెడితే రాహుల్‌గాంధీ వ్యక్తిగత ప్రతిష్ట ఎంతోకొంత పెంచింది ఈ యాత్ర ఆయనకు మొదటి అడుగు అంతే. ఇంకా మరిన్ని అడుగులు పడాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధసంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలోఉన్న వివిధయూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి. నిరుద్యోగ పరిశోధక పట్టభద్రులు సేవలను తెలంగాణ రాష్ట్ర సమగ్రఅభివృద్ధికి సేవలను వినియోగించుకోవాలి. పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది. కొన్నింటిని రద్దు చేయడం జరిగింది. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధకుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా రాష్ట్ర బడెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### అంతా ప్రజల చేతుల్లో ఉంది

ఈ ఎనిమిదేళ్లలో తమ ప్రభుత్వం దేశాన్ని ఎంతోఅభివృద్ధి చేసిందని ప్రజల కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేసిందని తమ పార్టీగురించి మోడీ గురించి కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు సభలు, సమావేశాల్లో గొప్పగా చెప్పుకుంటున్నారు. ఇందుకోసం రేడియోను ఉపయోగించుకుంటున్నారు. సోషల్ మీడియాలో అదే పనిగా ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టి తమపై పడేలా చూసుకుంటున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ముఖ్యమంత్రి తీరు హాస్యాస్పదం!

ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్ రెడ్డి అమరావతి రాజధానిగా మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని, అసెంబ్లీలో అమరావతి రాజధానిగా అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతు పలికారు. అలాగే ఎన్నికల సందర్భంలో అమరావతే రాజధానిగాఉంటుందని, తాము అధికారంలోకివస్తే అమరావతిని మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. తీరా అధికారంలోకి వచ్చాక, అసలు రాజ్యాంగంలో రాజధానే లేదన్నారు. మరల అందుకు విరుద్ధంగాఅభివృద్ధి వికేంద్రీకరణ అంటూ మూడు రాజధానుల తీర్మానంతో బిల్లు పాస్‌చేశారు. న్యాయస్థానం వివరణ అడగడంతో న్యాయపరమైన చిక్కులు వస్తాయన్న భయంతో మూడు రాజధానుల తీర్మానానికి నీళ్లొదిలి ఒకే రాజధానిగా అమరావతే ఉంటుంది, మూడురాజధానుల తీర్మానాన్ని ఉపసంహరించుకున్నామని అఫిడవిట్ కోర్టుకు సమర్పించారు. అఫిడవిట్ దాఖలు చేశారంటే అధికారాన్ని అంగీకరించడమే కదా? ఒకసారి అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత అందుకు విరుద్ధమైన నిర్ణయం చేయడం కోర్టు ధిక్కరణ అవుతుంది కదా!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలుశిధిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, ఖిలా వరంగలులో రాతిస్తంభాలు, రామప్ప, వేయిస్థంభాల గుడి ఇలాఎన్నో అపురూప శిల్పకళా సంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### మాట నిలబెట్టుకోవాలి!

వైకాపా తన ఎన్నికల వాగ్దానపత్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రంలోసహకార పాలడైరీలకు పాలుపోస్తే ప్రతిలీటరు పాలకు ప్రభుత్వం నాలుగురూపాయలు సబ్సిడీ ఇస్తుందని పాడి రైతులకు హామీఇచ్చారు. మూడున్నర సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఆ హామీ నెరవేర్చలేదు. ముఖ్యమంత్రి మాట తప్పారని పాడి రైతులు ఎంతోఆశగా సబ్సిడీకోసం ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి రైతు పక్షపాతి. అన్నమాట నిలబెట్టుకొని పాడి రైతులకు న్యాయం చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సామాన్యుల సంక్షేమంపై బడ్జెట్లు దృష్టి పెట్టాలి

**రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గ బడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగుల కోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యే విధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం.**



తండ సదానందం

ప్రతి సంవత్సరం జనవరి చివరి వారం వచ్చిందంటే కేంద్రప్రభుత్వం నుండి సామాన్యులకు ఏదైనా సహాయం అందుతుందా అని, ప్రభుత్వం తమ అభివృద్ధికి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటుందా అని, దానితో తమ జీవితాలు చక్కబడతాయని ఆశతో ఎదురుచూడటం ఆనవాయితీ. ఫిబ్రవరి ఫస్ట్ ప్రతి సంవత్సరంలాగే కేంద్ర ఆర్థిక శాఖమంత్రి పార్లమెంట్‌లో తన వెంట తెచ్చుకున్న అటువంటి బడ్జెట్ కాపీలను ఆసాంతం అక్షరం పొల్లుపోకుండా చదివి వినిపించడం, స్వపక్షం వాళ్లు బల్లలు చర్చడం, విపక్షం వాళ్లు నినాదాలు చేయడంతో పుణ్యకాలం కాస్త ముగిసిపోయి పార్లమెంటు రేపటికి వాయిదా పడుతుంది. అంకెల గారడి బడ్జెట్ గత సంవత్సరాల లాగానే ఈ సంవత్సరం కూడా పేదల సంక్షేమానికి అంతగా ఉపయోగపడదని తెలిసి బాధపడుతూ తమతమ పనులలో మునిగిపోవడం పరిపాటి. ఆ క్రమంలోనే కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఉదయం 11గంటలకు పార్లమెంటులో తమ సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగాన్ని చదివి వినిపించారు. అందులో పెద్దగా కొత్తదనం ఏదీలేదు. సామాన్యులకు అంతగా ఉపయోగకరంగా, వారి అవసరాలను తీర్చేదిగా, వారి సమస్యలను పరిష్కరించేదిగా లేకుండా కొత్త సీసాలో పాత సారాయిలాగా, ఎప్పటిలాగే కేంద్ర బడ్జెట్ ఉసురు మనిపించింది. ఒక దేశం సమగ్ర అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే ఆ దేశ కేంద్రబడ్జెట్ అత్యంత కీలకం. ఆ బడ్జెట్‌ని అనుసరించి రాష్ట్రాల బడ్జెట్ కూడా తయారవుతుంది. రాష్ట్రాల బడ్జెట్‌కు కేంద్ర బడ్జెట్‌కు చుక్కాని లాగావ్యవహరిస్తుంది. ఆ విధంగా అత్యంత కీలకమైన కేంద్ర బడ్జెట్ పేదల మధ్యతరగతి వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చేదిగా లేకుండా వారి భారాన్ని తగ్గించేదిగా, వారి అభివృద్ధికి చేయూతనిచ్చేదిగా లేకపోవడం గమనార్హం. గత ఎనిమిది సంవత్సరాలుగా అభివృద్ధి సంక్షేమంపై అరకొర కేటాయింపులు మాత్రమే కొనసాగుతున్నాయి. బడ్జెట్ కాగితాల్లో చెప్పే మొత్తాలకు వాస్తవవ్యయాలకు చాలా తేడాఉంటుంది. అమృతకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అని ఏడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. సమీకృత అభివృద్ధి, అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందేలా చూడడం, మౌలిక సదుపాయాలు పెట్టుబడులు, వ్యక్తుల్లోని సామర్థ్యాన్ని వెలికి తీయడం, గ్రీన్‌ఎనర్జీ, యువశక్తి, ఆర్థికరంగాన్ని బలపరచడం వంటి అంశాలతో కేంద్రంముందుకు వెళుతుందన్నారు. ఈ యేడాది వృద్ధిరేటు ఏడుశాతం ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా అని పేర్కొన్నారు. తొమ్మిది ఏళ్లలో తలసరి ఆదాయం రెట్టింపు అయిందని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకంటే బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అభివృద్ధి చెందిందని 2024 వరకు ఉచిత ఆహారపంపిణీ పథకం కొనసాగిస్తామని ప్రకటించారు. మొత్తం బడ్జెట్ వ్యయం 45.03 లక్షల కోట్లు. ప్రణాళిక వ్యయం 19.44లక్షల కోట్లు. ప్రణాళికేతర వ్యయం 25.59 లక్షల కోట్లు. ఇందులో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 15వేల కోట్లు, రైల్వేలకు 2.40లక్షల కోట్లు, రైతులకు కోట్ల వ్యవసాయ రుణాలు, సహకార సంఘాల డిజిటలైజేషన్ కోసం2516 లక్షల కోట్లు, గిరిజన మిషన్‌కోసం పదివేల కోట్లు, పిఎం ఆవాస్‌యోజన కోసం 79వేల కోట్లు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ అభివృద్ధి కోసం 5943 కోట్లు, 38,800 ఉపాధ్యాయుల పోస్టుల నియామకం, తెలుగు రాష్ట్రాల్లో గిరిజన యూనివర్సిటీలకు 37కోట్లు, 22 ఎయిమ్స్‌ల అభివృద్ధికి 6835కోట్లు, వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక నిధిఏర్పాటు, 157నర్సింగ్ కాలేజీల ఏర్పాటు, రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలకోసం 13.7 లక్షల కోట్లు, 100 మౌలిక వసతుల ప్రాజెక్టులకు 75వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు తదితర కేటాయింపులతో 2047లక్ష్యంగా పథకాలు రూపొందిస్తున్నట్లు బడ్జెట్లో పేర్కొన్నారు. కానీ ప్రజలు ఆశించినంతగా బడ్జెట్ కేటాయింపులు లేవు. దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి వర్గాల ప్రజల ప్రయోజనాల



కోసం ఉపయోగపడే విద్య, వైద్యం, వ్యవసాయరంగంలో ఆశాజనకమైన కేటాయింపులు, నూతన పథకాల అమలు లాంటి ప్రస్తావనలేవు. కొవిడ్–19 మహమ్మారి కారణంగా పాఠశాలలు, కళాశాలలు మూసివేతకు గురైదేశవ్యాప్తంగా విద్యార్థులకు విద్యాభ్యాసం కష్టంగా ఉంది. ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడానికి కావలసిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, ఇంటర్నెట్ సౌకర్యం లాంటివి లేక విద్యార్థులలో అనేక అంతరాలను పెంపొందించాయి. అలాంటి తరుణంలో ప్రభుత్వం గత రెండు ఆర్థికసంవత్సరాల్లో మొదట అనుకున్న దానికంటే తక్కువ ఖర్చుచేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికి బలహీనవర్గాల వారిని, మహిళలను ఉన్నత విద్యవైపు ఆకర్షించడానికి, కేంద్రం పెట్టే వ్యయం ఏమూలకు సరిపోదు. విశ్వవిద్యాలయాలలో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లేమి, తగ్గిపోయిన పరిశోధన ఆవిష్కరణలు, నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటిపై స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లో 1.5 శాతం ఖర్చు చేస్తే భారత్‌లో ఒకటి శాతంలోపే. ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయ పరిశ్రమలలో పరిశోధన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంటే భారతదేశంలో కోతలు విధిస్తున్నారు. ఆశ్చర్యకరంగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు భారీగా తగ్గించబడ్డాయి. గ్రామీణ అభివృద్ధికి గతయేడాది 2,43,417 కోట్లు కేటాయించగా ఈ యేడాది రెండు లక్షల 38వేల 204 కోట్లు కేటాయించడం జరిగింది. గతంతో పోలిస్తే తగ్గింది. రాబోయే సంవత్సరానికి ఆరోగ్యంపై ప్రణాళికా వ్యయం 88,956 కోట్లకు పెరిగింది. గమనించదగ్గ విషయం ఏమిటంటే గత యేడాది సవరించిన అంచనాలు 86,606 కోట్ల కంటే 77,350 కోట్లు తక్కువగా ఉన్నాయి. ఆహార సబ్సిడీలపై గత యేడాది రెండు లక్షల 87వేల 194 కోట్లు కాగా ఈ సంవత్సరం 1,97,350 కోట్లు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజనానికి సంబంధించిన పిఎం పోషణ్‌పై గతఏడాది బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ప్రణాళిక వ్యయం పెరిగిన వాస్తవానికి సవరించిన అంచనాల కంటే వెయ్యి కోట్లు తక్కువ. పిఎం కిసాన్ కోసం కేటాయింపులు గత యేడాది బడ్జెట్ అంచనాల కంటే తక్కువ. ఇలా తక్కువ ఆదాయ వర్గాల వారికి ప్రయోజనం చేకూరే రంగాలలో కేటాయింపులు తగ్గించి, అత్యధిక ఆదాయవర్గాల వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ తయారు చేయడం బాధాకరం. ఒక లక్ష 56కోట్ల రూపాయలను జిఎస్టీ కలెక్షన్స్ పేరిట వసూలు చేస్తూ, సామాన్యులు ఉపయోగించే పెట్రోల్, డీజిల్‌పై పన్నులు, గ్యాస్ ధరలు తగ్గించకపోవడం ఇబ్బందికరం. తొమ్మిదేళ్లలో తలసరి ఆదాయం రెట్టింపైదని, 1,97,000గా నమోదయిందని పేర్కొన్నారు. కానీ సగటు భారతీయుని ఆదాయం నెలకు 16,416 రూపాయలు మాత్రమే. ఈ ఆదాయం అవసరాలకు సరిపోదు. అసమానతలను తగ్గించే దిశగా బడ్జెట్ కేటాయింపులు లేవు. అదేవిధంగా నాలుగు కోట్ల మంది నిరుద్యోగులున్నారు. వారికి ఉపాధి ఉద్యోగాన్ని కల్పించే అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఊసేలేదు. ఎయిర్‌పోర్టులు, పోర్టుల అభివృద్ధికి కేటాయింపులు ఉన్నాయి. కానీ సామాన్య ప్రజలువాడే ప్రజారవాణాకు, అభివృద్ధికి ఎటువంటి కేటాయింపులు లేవు. ఎప్పటిలాగే వేతన జీవులను మరిచిన బడ్జెట్. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితి కోసం ఎదురుచూసిన బడ్జెట్ పద్మనాభములకు నిరాశే మిగిలింది. స్వల్పంగా పెంచి భారీఊరట పేరుతో ప్రచారం చేసుకోవడం, పాతకొత్త పన్ను విధానాలను కొనసాగిస్తూ క్రమంగా పాతపన్ను విధానాన్ని ఎత్తివేయడానికిప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు బడ్జెట్ స్పష్టంచేసింది. కొత్త పన్ను విధానంలో పన్నురాయితీ ఐదులక్షల నుండి ఏడు లక్షలకు పెంచారు. కానీ ఎలాంటి మినహాయింపులు ఉండవు. అధికాదాయ వర్గాల వారికి మాత్రమే కొంతమేరకు ఉపయోగకరం అని నిపుణులు భావిస్తున్నారు. పాతపన్ను విధానంలో రెండున్నర లక్షల నుండి మూడు లక్షల వరకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచడం నామమాత్రపు చర్య. పొదుపు మొత్తాలపై రాయితీని ఒకటిన్నర లక్షలకు అలాగే కొనసాగించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతేరాజు అని వట్టి మాటలు చెబుతున్న ప్రభుత్వం రైతు అభివృద్ధికి, సంక్షేమానికి, రైతుల ఆత్మహత్యలను అరికట్టడానికి సరైన చర్యలుచేపట్టడం లేదు. రైతు సంఘాలకు సంవత్సరం క్రితం ఇచ్చిన హామీ కనీస మద్దతు ధర చట్టంగురించి, మద్దతుధర పెంచే అంశంగురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం రైతులను విస్మరించడమే. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడించారు. కానీ అందుకు తగ్గబడ్జెట్ కేటాయింపులు కానీ ఏర్పాట్లు కానీలేవు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించిన శ్రీలంక ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ కుప్పకూలింది. ప్రజాస్వామిక ప్రభుత్వాలు ప్రజల బాగోగులకోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడకుండా, వారికి అవసరమయ్యేవిధంగా బడ్జెట్ రూపొందించకుండా పెట్టుబడిదారుల కోసం, వారిని ఆకర్షించడం కోసం బడ్జెట్ రూపకల్పన చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం. ●

# సాంకేతికత మేధోసోమరితనాన్ని పెంచుతుందా?

ఐ.పి.రావు

గత ఎనిమిది దశాబ్దాల నుంచి రిసెర్చ్ పేపర్స్, పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. దీనికి కారణం ఉన్న ఆవిష్కరణలతో పనులు నెరవేరుతున్నాయి అనే భావన చాలా మందిలో ఉద్భవించింది. దీంతో కొత్త ఆలోచనలకు, సృజనాత్మకతకు మెరుగులు పెట్టడం తగ్గించి, మేథో సోమరితనాన్ని (ఇంటలెక్చువల్ లేజినెస్) పెంచి పోషిస్తున్నారు. ఉదాహరణకు వ్యవసాయరంగంలో నూతనసాధనాలు వాడకం వల్ల ఫిజికల్ శ్రమ లేకుండా పోయింది. నూతన ఆవిష్కరణల వలన, సాధనాల వాడకం వల్ల అధిక ఉత్పత్తి జరుగుతుంది. మంచిది. కానీ ఊబకాయం తోడై, సోమరితనం ఆవహిస్తుంది. దీనికితోడు ఇటీవల పట్టణాల నుంచి పల్లెటూరి వరకు 'జంక్ ఫుడ్ బేకరి ఐటమ్స్' తినడం ఎక్కువగా ఉండుటచే స్థూలకాయ పెరుగుతుంది. అనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇక ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు సెల్‌ఫోన్లు, కంప్యూటర్, టాబ్, లాప్‌టాప్ వాడకం పెరిగింది. దీంతో ఆలోచనలు చేయడం మానేస్తున్నారు. ఉదాహరణకు 'రెండురెళ్లు' ఎంత అనే విషయంకూడా ఆలోచించకుండా క్యాలిక్యులేటర్ వాడుట ద్వారా తెలుపుట గమనార్హం. ఈవిధంగా టెక్నాలజీ పురోభివృద్ధి వలన మానవ మెదడుకు కనీసం ఆలోచన, విశ్లేషణ చేయ కుండా చేస్తున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చాలామంది సోషల్ మీడియాలో చిట్‌చాట్, అనవసర విషయాలు, ఫొటోలు చూస్తూ కాలక్షేపం చేస్తున్నారు. వీడియోగేమ్స్, పోర్న్ సైట్లు, రకరకాల వెబ్‌సైట్లు చూస్తూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇరవైనాలుగు గంటలూ మూడు సంవత్సరాల వయస్సుగల వారి నుంచి పండు ముదుసలివరకూ కాలక్షేపం చేయడం జరుగుతుంది. మరికొందరు మత్తులో జోగుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నూతన ఆవిష్కరణలు ఎలా వస్తాయి. మరింత శారీర, మేథో సోమరితనం పెరుగుతుంది అని గ్రహించాలి. ఇకనైనా మారండి నూతన పరిశోధనలకు మార్గం సుగమం చేయండి. అలాగే ప్రతీ అవసరత తీర్చుకోవడానికి మోటార్ సైకిళ్లు వాడుతూ శారీరక శ్రమ లేకపోవడం వల్ల స్థూలకాయం వల్లఅనేక అనారోగ్యాలకు గురవుతున్నారు. గారాబంగా పిల్లలను పెంచడంవల్ల శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. టివీలలో క్రీడలు చూడటానికి ప్రాధాన్యత ఇస్తున్నారు తప్పా, కనీసం చాలామంది నడవడానికి, ఆటలు ఆడటానికి ప్రయత్నాలు చేయడం లేదు. చిరుతిళ్లు తింటూ భారీకాయం పెంచుతున్నారు. ఆ కాలంలో ముఖ్యంగా యవ్వనకాలంలోనే గుండెపోటుతో కన్నుమూస్తున్నారు. 'చెస్' వంటి ఆటలు కూడా కంప్యూటర్ ద్వారా ఆడుట జరుగుతుంది. తద్వారా అప్లికేషన్ చేస్తున్నారు తప్పా ఆలోచనలు చేయడం లేదు. ఇక ఇటీవల కాలంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖపాత్ర వహిస్తుంది. దీంతో చాలా మంది మేథో సోమరితనాన్ని పెంచుకొనుట ముదావహం. ఈ విధంగా రకరకాల రంగాల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కరించిన పనిముట్లు, సాధనాలు చివరికి మానవ మెదడులను ఆలోచింపని బుర్రలుగా మారుతున్నాయి. కనీస పరిజ్ఞానం ఏ రంగంలోనూ లేకుండాపోయింది. అత్యంత బాధాకరమైన విషయం. ఉన్నవాటితో సర్దుకుపోవడం, లేనివాటిని దిగుమతి చేసుకుంటూ జీవితాన్ని గడిపేయడం జరుగుతుంది. ఎంజాయ్ చేద్దాం అంటూ వీక్‌ఎండ్ దినాలను గడుపుతున్నారు. అందు చేతనే రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మూతపడుతున్నాయి. ప్రభుత్వాలు కూడా రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కోసం నిధులు కేటాయించడం లేదు. పరిశోధన పత్రాలు, పేటెంట్ రైట్స్ కోసం అతి తక్కువస్థాయిలో నమోదు అవుతున్నాయి. ఇకనైనా పౌరులు ముఖ్యంగా యువత నూతన ఆలోచనలు చేయడం, కొత్త ఆవిష్కరణలు చేయాలి. శారీరక మానసిక సోమరితనం వీడాలి. మరెన్నో కొత్త ప్రయోగాలు, ఆలోచనల ద్వారా మేథో మథనం చేసి సరికొత్త ఆవిష్కరణలు చేసి నోబెల్ వంటి ప్రతిష్టాత్మక అవార్డులు సాధించాలి. ●

# ఓటు హక్కుపై అవగాహన అవసరం!

డాక్టర్ ఆసయ్య, ఐఐఎస్

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్దది. ఇప్పటికి 16 సార్లు సార్వత్రిక ఎన్నికలు, రాష్ట్రాల ఎన్నికలు కాలానుగుణంగా జరుపుకొని దేశాన్ని ప్రతిష్ఠమైన ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టారు. ఓటరు చాలా శక్తిమంతుడు. తన ఇష్టాన్ని ఏ పార్టీకి ఓటు ద్వారా తెలియజేస్తాడో ఆ పార్టీ అధికారాన్ని చేపడుతుంది. భారత్‌లో నేడు 92.5కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని భారత ఎన్నికల కమిషన్ ప్రతి ఎన్నికల ముందు నమోదు చేయడం, ఆ ఓటరు లిస్టులను ఎన్నికల ముందు ప్రకటిస్తారు. ఇండియాలో రాజ్యాంగబద్ధంగా పనిచేస్తున్న సంస్థలలోఎన్నికల కమిషన్ ఒకటి. ఎన్నికల కమిషనర్ శేషన్ కాలంలో పకడ్బందీగా పని చేసింది. అనంతరం పేపరు బ్యాలట్ స్థానంలో "ఎలక్ట్రానిక్ ఓటు మిషన్" ను ప్రవేశపెట్టారు. అవి రెండుదశాబ్దాల కాలం బాగానే పనిచేశాయి. కానీ ఇటీవల కాలంలో ఇ.వి.ఎం.లను మేనేజ్ చేసి అధికార పార్టీలు తమ పబ్బం గడుపుకొంటున్నాయని విమర్శలు వస్తున్నాయి. ప్రపంచ దేశాల అన్నింటిలోను ఓటును పేపరు బ్యాలట్ పద్ధతిలో నిర్వహిస్తూ ఉంటే కేవలం భారత్‌లోనేఇంకా "ఇ.వి.ఎం" లను ఎన్నికలలో వాడడం గమనార్హం. అధికార పార్టీలకు అనుగుణంగా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం ద్వారా మెజారిటీ సాధిస్తున్నారని ఆరోపణలు. గతంలో ఎన్నికలలో పేపరు బ్యాలట్ పద్ధతిలో జరిగినపుడు బూత్ కేప్చరింగ్, మూకుమ్మడి ఓటింగ్ జరిగేదని, ఇవిఎంలు వచ్చాక నిజాయితీగా ఓటరు ఇష్టాన్ని ప్రకటిస్తున్నాడని ప్రశంసలు వచ్చాయి. ఓటరుకు కేంద్రంలోను, రాష్ట్రంలోను వారిని ఎవరు పరిపాలించాలో 'స్వేచ్ఛ'గా నిర్ణయించుకొంటారని ప్రతీతి. కానీ ఓటర్లు అధికంగా నిరక్షరాస్యులు. చదువు లేకపోవటం వలన ఇవిఎంలను నొక్కుటలో ఓటరు ఓటు వేయడానికి సహాయపడే క్రమంలో అధికారులు ఏది బటన్ నొక్కుమంటే అదే నొక్కడం జరుగుతుంది. ఉదా: ఆంధ్రప్రదేశ్‌లో 2019 ఎన్నికలలో ఓటరుకు ఇ.వి.ఎం.లను వత్తుటలో సహాయపడడం పేరుతో అధికారి మద్దత్తునిస్తున్న పార్టీకి ఇ.వి.యం. ద్వారా ఓటు నొక్కడంతో నేడు అధికార పార్టీకి 151 ఎం.ఎల్.ఏ సీట్లు వచ్చాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుక ఓటరు తన స్వంతత్రతను కాపాడుకోవటానికి బ్యాలట్ పద్ధతిని ఉపయోగించాలంటున్నారు. అంతేగాక ఇ.వి.ఎం.లను అధికార పార్టీలు ఎన్నికల అనంతరం రీప్లేస్/మార్చడం ద్వారా అధికార పార్టీ మెజారిటీని సాధించుతుందని అంటున్నారు. పార్టీలు తమ ప్రచారంతో ఓటరును ఉపయోగించుకొంటూ వారికి ఆహారపు పొట్లాలు/బిర్యాని, సారాయి, దానితో పాటు కరెన్సీ నోట్ల పంపిణీ చేసి వారిని ప్రభావితం చేస్తున్నారని నిపుణులు తమ అభిప్రాయం



వ్యక్తం చేస్తున్నారు. ఇందులో చాలావరకు వాస్తవం లేకపోలేదు. సార్వత్రిక ఎన్నికలలోను, రాష్ట్రాల ఎన్నికలలోను జాతీయ, ప్రాంతీయ పార్టీలు ముమ్మరంగా తమ ఆశయాలను, అజెండాను ఓటరు ముందుంచి వారిని ప్రభావితం చేయడం కద్దు. కానీ ఓటరును కరెన్సీ నోట్ల ద్వారా ఖరీదు చేసి ఎన్నికలలో విజయం సాధించిన ఎం.పి., ఎం.ఎల్.ఏలు అవుతున్నారు. ఇది అన్ని దేశాలలో సర్వసాధారణం. అంటే ఇండియా ఎన్నికలలో వ్యాపారవేత్తలు, ధనికులు పారిశ్రామికవేత్తలు అధికంగా ఖర్చుచేసి అధికారాన్ని కొనుక్కొంటున్నారు. అంటే రాజకీయమే ఒక వ్యాపారంగా మారి ఎన్నికలపై అభ్యర్థులు ఖర్చు చేస్తూ ఖరీదుచేస్తున్నారు. గతంలో పెట్టుబడిదార్లు, ధనికులు పరోక్షంగా తమఅభ్యర్థులను గెలిపించుకొనేవారు. పార్లమెంటుకు, అసెంబ్లీలకి తమ అభ్యర్థులను పంపి, చట్టాలను చేయటంలో ప్రభావితం చూపేవారు. కానీ నేడు భారత్ ఎన్నికలలో పెట్టుబడిదారులు, ధనికులు, ప్రత్యక్షంగా ధనాన్ని ఎన్నికకు పెట్టుబడి పెట్టివారే చట్టసభలకు ప్రాతినిధ్యం వహించుట జరుగుతుంది. అంటే ధనికులే తమ డబ్బుశక్తితో ఓటర్లను కొనుగోలుచేసి తమకు అధికారాన్ని సొంతం చేసుకొంటున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలలో 'ఓటరు' పేదవాళ్లు ఎక్కువుండుట వలన ఓటరు ప్రలోభాలకు లోనవడం సహజం. ఓటరు ఓటును అమ్ముకొనుటకు తయారైనప్పుడు ఖరీదు చేసుకొనుటలో తప్పులేదు. ఓటరు తనకు పార్టీలు డబ్బు ఇవ్వలేదని బహిరంగంగా టి.వి.ల ముందుకొచ్చి అడుగుతున్నారు. మా ఊరులో అందరికీ డబ్బుయిచ్చారు. నాకు ఆ డబ్బు ఎందుకు ఇవ్వలేదు?అని ప్రశ్నిస్తున్నాడు. అంటే ఓటరు తన ఓటును డబ్బుకు అమ్ముకొనే వస్తువుగా పరిగణిస్తున్నాడు. అంటే చదువులేనితనం, అవగాహనారాహిత్యంతో తన ఓటును ఐదుసంవత్సరాలకు అమ్ముకొనేందుకు తయారవుతున్నాడు. ఒకసారి డబ్బు తీసుకొని అభ్యర్థికి ఓటువేస్తే ఐదు సంవత్సరాల వరకు ఆ గెలిచిన అభ్యర్థిని తనకు, తన ఊరుకు పనులు చేయాలని డిమాండ్ చేయలేడు. అందుకే రాష్ట్ర, కేంద్ర ఎన్నికలు ఖర్చుకోట్లకు చేరుకొంది. అంతేగాక ఓటరు తన ఓటును అమ్ముకొనుట ద్వారా అవినీతికి పాల్పడుతున్నానని తెలియక డబ్బు డిమాండ్ చేస్తున్నాడు. అంటే ఇండియాలో 'ఓటరే' అవినీతిగా మారాడు? కనుక అధికార యంత్రాంగంలో అదే అవినీతి విలయ తాండవం చేస్తుందనేది వాస్తవంకాదా?అందుకే 'ఓటరు' మనస్తత్వాన్ని పార్టీలు, అభ్యర్థులు డైల్యూట్ చేసేశారు. అందుకే ఎన్నికలలో ముఖ్యంగా ఓటరు నైజం మారాలి. ఓటరు నిజాయితీగా ఓటు చేయాలి తద్వారా ఊరు, వాడ, రాష్ట్రం, దేశం బాగుపడుతుంది. అందుకోసం ఎన్నికల కమీషన్ విస్తృతంగా ఓటుహక్కు వినియోగంపై ప్రచారం చేయాలి. కానీ అది జరుగుట లేదు. ఈ నేపథ్యంలో యథారాజా తథాప్రజా గాకుండా "యథాప్రజా తథా రాజాగా" ఓటింగ్‌వ్యవస్థ నడుస్తుంది. ఈనేపథ్యంలో ఓటరు మారాలి. ఓటు చేయు పద్ధతి మారాలి. అప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది. ●

# రోడ్డుపైవెళుతున్న కారుపై బోల్తాపడిన కాంక్రీట్ వాహనం కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే మృతి

**బెంగళూరు, ఫిబ్రవరి 2:** కాంక్రీట్‌మిక్సర్ లారీ ఒకటి అదుపు తప్పి అటుగా వెళుతున్న కారుపై బోల్తాపడటంతో కారులో ప్రయాణిస్తున్న తల్లీకూతుళ్లు



ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. బెంగళూరులోని బన్నేరుఘట్టవద్ద జరిగిన ఈప్రమాదంలో కూతురును స్కూల్‌వద్ద దింపేందుకు తల్లికారులో వెళుతుండగా ఈఘటన సంభవించింది. ట్రక్కు యజమానిని గుర్తించి నోలీసులు ఆతడిని పట్టుకునేందుకు తీవ్రంగా వెతుకుతున్నారు. బళ్లారికి చెందిన సునీల్‌కుమార్,గాయత్రికుటుంబం బెంగళూరులో నివసిస్తున్నది. వీరి కుమార్తె కుమారుడు స్థానిక పాఠశాలలో చదువుతున్నారు. తండ్రే వీరిని నిత్యం స్కూలువద్ద దింపేవాడు. అయితే ఆఫీస్‌లో మీడింగ్ ఉండటంతో ఆపనిని భార్య గాయత్రికి అప్పగించాడు. కుమారుడు తన తల్లి ఇంటికి వెళ్లడంతో కూతురు సమతతోగాయత్రికారులో బయలుదేరింది. పాఠశాలకు చేరుతుండగా ఎదురుగా వస్తున్న సిమెంట్ మిక్సర్ లారీ అకస్మాత్తుగా వీరికారుపై బోల్తాపడింది. కారులో ఉన్న తల్లీకూతుళ్లు అక్కడికక్కడే విగత జీవులుగా మారారు.

వీరి మృతదేహాలు కారులో ఇరుక్కుపోవడంతో నాలుగు మొబైల్‌క్రేన్లసాయంతో వారిని బయటకు తీసారు.పోస్టుమార్టం నిమితం వారి మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలుసుకని అక్కడకు వచ్చిన మృతురాలిభర్త సునీల్‌కుమార్ భార్య కుమార్తె మృతదేహాలనుచూసి బోరున విలపించారు. తమ పదినెలల కొడుకును అత్త ఇంట్లో వదిలేయడం వల్ల బతికిపోయాడని సునీల్ చెప్పడం అక్కడున్నవారిని కంటతడిపెట్టించింది. పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న లారీ యజమానికోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి.

# పార్లమెంటుకు అదానీ పంచాయితీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ వ్యాపారాల్లో అవకతవకలు ఉన్నాయంటూ వచ్చిన నివేదికను అస్త్రంగా మలుచుకునే పనిలో విపక్షాలు ఉన్నాయి. దీనిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్చ జరపాల్సిందేనని పట్టుబడుతున్నాయి. అసలు వ్యవహారం ఇంత హాట్‌గా మారినప్పటికీ కేంద్రం నిమ్మకు నీరు పెట్టినట్లు ఉండడం వివాదానికి కారణంగా మారుతోంది. అదానీ విషయంలో విపక్షాలు స్పీడు పెంచాయి. హిండెన్ బెర్గ్ నివేదిక వ్యవహారంపై కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, డిఎంకె, శివసేన, జెడియూ, ఎన్సీపీ, వామపక్షాలు సహా 13 పార్టీలు గురువారం సమావేశమయ్యాయి. పార్లమెంటులో ఈ వ్యవహారంపై ఎట్టి పరిస్థితుల్లో చర్చకు పట్టుపట్టాల్సిందేనని వారు నిర్ణయించారు. దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్ల డబ్బు అదానీ గ్రూప్ కంపెనీల పతనం వల్ల నష్టపోతున్నట్లు వారు భావిస్తున్నారు. పార్లమెంట్ సమావేశం ప్రారంభం కాగానే విపక్షాలన్నీ ఒకే గొంతుకతో అదానీ అంశంపై చర్చకు డిమాండ్ చేశాయి. దీంతో లోక్‌సభ కార్యకలాపాలను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయడం జరిగింది. దీనికి ముందు కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎస్పీ నేత రామ్ గోపాల్ యాదవ్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది సహా పలువురు ఎంపీలు పాల్గొన్నారు. చర్చకు అనుమతించకుండా, సభను వాయిదా వేయడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దీంతో ఈ పోరాటాన్ని పార్లమెంట్ నుంచి వీధుల్లోకి తీసుకెళ్లాలని విపక్షాల కూటమి నిర్ణయించింది. ఈ క్రమంలో వారు విజయ్ చౌక్ వద్ద ఆందోళనకు దిగారు. ఇది దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణమని, దీనిపై విచారణ జరగాల్సిందేనని కాంగ్రెస్ నేత మల్లిఖార్జున ఖర్గే అన్నారు. కష్టపడి సంపాదించిన ప్రజల డబ్బు మునిగిపోయే ప్రమాదం ఏర్పడిందని విపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తీవ్రమైన అంశమని, దీనిపై వెంటనే చర్చించాల్సిన అవసరం ఉందని వారు పట్టుబడుతున్నారు. అదానీ గ్రూప్ కంపెనీల పరిస్థితి వల్ల సామాన్యులు పెద్దఎత్తున మునిగిపోయే ప్రమాదముందని తెలిపారు. ముఖ్యంగా అదానీ కంపెనీల్లో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసి పెట్టుబడులు మునిగిపోయే ప్రమాదం ఉందని, అదే జరిగితే చిన్న ఇన్వెస్టర్లకు పెద్ద షాక్ తగులుతుందని వారు అంటున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 128, మృతి ఒకరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,023

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 128 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,023కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,519 మంది కోలుకోగా 1763 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,741కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,158కి చేరగా,79,88,666 మంది వరకు కోలుకున్నారు. 1,48,421 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,753కి చేరింది. అందులో 67,56,975మంది కోలు కున్నారు. 71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,942 చేరింది. అందులో 40,32, 500 మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధి తుల సంఖ్య35,94,663కి చేరింది. అందు లో 35,56,580 మంది కోలుకున్నారు.

# అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహం కోసం నేపాల్ నుంచి శిలలు

**లక్నో, ఫిబ్రవరి 2:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో శ్రీరాముడి ఆలయం సిద్ధమవుతోంది. గుడి నిర్మాణానికి కావాల్సిన శిలల్ని ఎన్నో యేళ్ల కిందటే తెచ్చిపెట్టారు. వాటితో ఆలయ నిర్మాణం నిరాటంకంగా కొనసాగుతోంది. తాజాగా రాముడి విగ్రహాన్ని తయారు చేయడం కోసం నేపాల్ నుంచి



అరుదైన శాలిగ్రామ్ శిలాఖండాలను తెప్పించారు. కాళీ గండకీ నది నుంచి సేకరించిన 30 టన్నుల బరువున్న శిలల్ని ట్రక్కుల్లో నేపాల్‌లోని జనక్ పూర్ నుంచి అయోధ్యకు గురువారం తీసుకొచ్చారు. వాటికి పూజారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. శిలల్ని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలుచేశారు. రెండు భారీ శిలల్లో ఒకరు 18 టన్నులు, మరొకటి 12 టన్నుల బరువు ఉన్నాయని నేపాల్ అధికారులు వెల్లడించారు. విగ్రహాల తయారీ విషయంలో వాటికి సాంకేతికంగా, శాస్త్రీయంగా అనుమతి వచ్చినట్లు తెలిపారు. శాలిగ్రామ్ శిలలను తరలించే విషయంలో నేపాల్ మాజీ ఉప ప్రధాని బిమలేంద్ర సహకారం అందించారు. సీతమ్మ వారి జన్మస్థలంగా భావించే జనక్ పూర్‌లోనే బిమలేంద్ర పుట్టారు. నేపాల్‌లో కాళీ గండకీ అనే జలపాతం ఉంది. ఇది దామోదర్ కుండ్ నుంచి ఉద్భవించి, నదిగా మారుతుంది. గణేశ్వర్ ధామ్ గండీకి ఉత్తరాన 85 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రెండు శిలల్ని అక్కడి నుంచి తీసుకువచ్చారు. ఈ ప్రదేశం సముద్రమట్టానికి 6వేల అడుగుల ఎత్తులో ఉంది. రెండు బండరాళ్లు దాదాపు 30 టన్నులకుపైగా బరువు ఉంటాయి" అని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. కేవలం కాళీ గండకీ నదీ తీరంలో దొరికే ఈ పవిత్రమైన శిలల్ని రాముడి విగ్రహాల తయారీలో వాడుతారని తెలుస్తోంది. వచ్చే యేడాది సంక్రాంతి నాటికి అయోధ్యలో రాముడి విగ్రహం తయారీ పూర్తి కావచ్చని చెబుతున్నారు. ఈ శాలిగ్రామ్ శిలలతోనే సీతమ్మ వారి విగ్రహం కూడా తయారు చేయనున్నట్లు అయోధ్య వర్గాలు వెల్లడించాయి.

## భర్తకు ముస్లిం మహిళ విడాకులు మద్రాస్ హైకోర్టు కీలక తీర్పు

**చెన్నై, ఫిబ్రవరి 2:** ముస్లిం మహిళల విడాకుల వ్యవహారంలో మద్రాస్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. షరియత్ కౌన్సిల్ వంటి ప్రైవేట్ సంస్థలకు బదులుగా కుటుంబ న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ద్వారా ముస్లిం మహిళల ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకునే హక్కును ఉపయోగించుకోవచ్చని మద్రాస్ హైకోర్టు పేర్కొంది. ఖులా అనేది ఇస్లాంలో ఓ మహిళ తన భర్తకు విడాకులు ఇచ్చే ఓ ప్రక్రియ. వివాహం సమయంలో భర్త నుంచి పొందిన కట్నం లేదంటే మరిదేన్నయినా కానీ తిరిగి ఇవ్వడం ద్వారా, లేదంటే ఇవ్వకుండా కూడా ఖులా ద్వారా వివాహాన్ని రద్దు చేసుకోవచ్చు. అయితే ఇందుకు జీవిత భాగస్వామి కానీ, ఖాదీ కాని అంగీకరించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వారికి ఖులా ధృవీకరణ పత్రాన్ని అందిస్తారు. ఇంకా సింపుల్‌గా చెప్పాలంటే ఇది తలాక్‌కు మరో రూపం. తలాక్‌లో భర్త భార్యకు చెబితే ఖులాలో భార్య భర్తకు చెబుతుందన్నమాట. అయితే ఈ ఖులా కోసం ప్రైవేట్ సంస్థలను ఆశ్రయించకుండా నేరుగా కోర్టును ఆశ్రయించడం ద్వారా కూడా ముస్లిం మహిళ భర్త నుంచి విడాకులు పొందవచ్చని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రైవేటు సంస్థలు కోర్టులు కావని, వివాదాలను పరిష్కరించే మధ్యవర్తులను కానీ కావని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానాలు గతంలో ఇలాంటి వాటిపై విరుచుకుపడిన విషయాన్ని ఈ సందర్భంగా కోర్టు గుర్తు చేసింది. కాబట్టి కుటుంబ న్యాయస్థానాలను ఆశ్రయించడం ద్వారా చట్టబద్ధంగా విడాకులు పొందవచ్చని పేర్కొంది. ప్రైవేటు సంస్థలు అందించే ఖులా సర్టిఫికెట్లకు ఇకపై విలువ ఉండదని జస్టిస్ సి.శరవణన్ స్పష్టం చేశారు. ఖులా సర్టిఫికెట్‌ను రద్దు చేయాలంటూ ఓ వ్యక్తి దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన కోర్టు ఈ మేరకు తీర్పు చెప్పింది. అందులో భాగంగా 2017లో తమిళనాడులోని తౌహీద్ జామత్ జారీ చేసిన ఖులా సర్టిఫికెట్‌ను కోర్టు రద్దు చేసింది. ఇక, తాజా కేసు విషయానికి వస్తే ఈ జంటకు 2013లో వివాహమైంది. 2015లో వీరికి మగబిడ్డ జన్మించాడు. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా 2016లో భార్య పుట్టింటికి వెళ్లిపోయి అక్కడే ఉంటోంది. అనంతరం 2017లో ఖులా సర్టిఫికెట్ తీసుకుంది. దీనిపై అతడు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం అతడికి అనుకూలంగా తీర్పు చెప్పింది.

# డ్రాప్‌బాక్స్ విధానంలోనే వీసా రెన్యువల్ దరఖాస్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అమెరికా వీసాలను రెన్యువల్‌కోసందరఖాస్తుచేసుకునే అభ్యర్థులు తమతమ పూర్తి వివరాలనుడ్రాప్‌బాక్స్ ద్వారానే దాఖలుచేయాలనిమెరికా కాన్సులేట్ కార్యాలయం ప్రకటించింది. వీసా రెన్యువల్ విజ్ఞప్తులను ఇకపై ఇమెయిల్ వంటి వాటిపై అనుమతించడంలేదని స్పష్టంచేసింది. ముంబయిలోని అమెరికాకాన్సులర్ చీఫ్ జాన్ బాల్లార్డ్ మాట్లాడుతూ భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు అన్నింట్లోను 2023 సంవత్సరానికిగాను విద్యార్థులనుంచి రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అమెరికా దౌత్యకార్యాలయాలకు కేవలం 1.25 లక్షల విద్యార్థి వీసాలు ఆమోదించగలమని స్పష్టంచేసారు. 2022లో అందరికీ అందాయన్నారు. ఇక 2023 సంవత్సరానికిసైతం మరింతగా విద్యార్థులు దరఖాస్తులుచేసుకునే అవకాశం ఉందని అందువల్ల మరింతగా వెసులుబాటు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే రెన్యువల్ వీసాలకోసం వచ్చే అభ్యర్థులు మాత్రం డ్రాప్‌బాక్స్ విధానాన్ని అనుసరించాలని ఇమెయిల్స్ ఇతర వ్యవస్థలను అనుమతించడంలేదని జాన్ బల్లార్డ్ స్పష్టంచేసారు.

## నాతండ్రి తర్వాత అంతటివారు కెసిఆర్ నాకు అన్నింటా ఆయనే మార్గదర్శి: మాజీ సిఎం కుమారస్వామి



**బెంగళూరు, ఫిబ్రవరి 2:** తెలంగాణముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మంలో నిర్వహించిన బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి హాజరుకాకపోవడం అందరిలో అనేక అనుమానాలను రేకెత్తించింది. ఇద్దరిమధ్య గ్యాప్ వచ్చిందన్న ప్రచారంజరిగింది. ఈవార్తలపై తాజాగా మాజీసిఎం కుమారస్వామి స్పందించారు. తన తండ్రి దేవెగౌడ తర్వాత తనకు అంతటి మార్గదర్శి కేసిఆరేనని చెప్పారు. కర్ణాటక రాయచూర్‌లోజరిగిన పంచరత్న యాత్రలో నారాయణపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజేంద్రరెడ్డితో కలిసి కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంతో తెలంగాణలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు లభిస్తోందని చెప్పారు. కర్ణాటకలో తాము అధికారంలోకి వస్తే కెసిఆర్‌స్ఫూర్తితోపథకాలను అమలుచేస్తామని తెలిపారు. మరోవైపు ఈనెల 17న తెలంగాణ రాష్ట్రసచివాలయం ప్రారంభంరోజున బిఆర్ఎస్ పార్టీ భారీ సభను నిర్వహిస్తోంది. ఈసభకు తమిళనాడు, జార్ఖండ్ రాష్ట్రాల సిఎంలు స్టాలిన్, హేమంత్‌సోరెన్‌లతోపాటు మరికొందరు హాజరుకానున్నారు. ఈ సభకు కుమారస్వామి, బీహార్ డిప్యూటి సిఎం తేజస్వియాదవ్, జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్, బిఆర్ అంబేద్కర్‌మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ తదితరులు హాజరవుతారని చెపుతున్నారు.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్!

**తెహ్రాన్, ఫిబ్రవరి 2:** ఇరాన్‌లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగారం భవనంపై ఓ భారీ పేలుడు చోటు చేసుకుంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్బహార్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి? ఎవరు చేశారు? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడిదంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఎ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్‌పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయీద్ ఇర్వానీ పేర్కొంటూ ఐక్యరాజ్యసమితి చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకునే హక్కు తమకు ఉందని ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితో పాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్‌హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపడం, వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది.



ఈ క్రమంలో ఇస్ఫహాన్‌లోని క్షిపణి కేంద్రాన్ని ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఇస్ఫహాన్‌లోని ఆయుధ కేంద్రంపై దాడికి మూడు డ్రోన్లు రాగా వీటిల్లో రెండింటిని కూల్చివేశామని ఇరాన్ అధికారులు పేర్కొన్నారు. క్వాడ్ కాప్టర్లకు బాంబులెట్స్‌ను అమర్చి దాడి చేసినట్లు పేర్కొన్నారు. వీటిని రిమోట్ సాయంతో స్వల్పదూరం నుంచి మాత్రమే ఆపరేట్ చేయవచ్చు. కొన్ని వాణిజ్య శ్రేణి క్వాడ్‌కాప్టర్ శకలాలను కూడా ఇరాన్ టీవీలో ప్రసారం చేసింది. 2021లో ఇరాన్ సెంట్రిఫ్యూజ్ తయారీ కేంద్రంపై, 2022లో మిలిటరీ డ్రోన్ తయారీ కేంద్రంపై ఇటువంటి డ్రోన్లే దాడి చేసినట్లు టైమ్స్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. కానీ ఆ ఆయుధ స్థావరంపై మూడు నుంచి నాలుగు పేలుళ్ల చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారని లండన్‌లోని ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అంటే భారీ నష్టమే జరిగే అవకాశం ఉంది. ఈ దాడి వెనుక రష్యా, ఉక్రెయిన్ యుద్ధకోణం కూడా ఉందని పశ్చిమ దేశాల పత్రికలు కథనాలు వెలువరించాయి. ఇరాన్ నుంచి అందిన చౌకబారు షహీద్ డ్రోన్లతో మాస్కో దళాలు ఉక్రెయిన్‌పై దాడులు చేస్తున్నాయి. తాజాగా ఇరాన్ నుంచి చౌకబారు క్షిపణులు కూడా కొనుగోలు చేయాలని రష్యా యత్నిస్తున్నట్లు అమెరికా ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సాయంతో క్షిపణి కేంద్రంపై అమెరికానే దాడి చేయించిందనే ప్రచారం ఉంది. ఈ దాడి సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్ పర్యటనలోనే ఉండటం గమనార్హం. అంతేకాదు ఇరాన్ అణు ఒప్పందంపై ఆశలు కూడా మెల్లగా ఆవిరైపోతున్నాయి. ఈ సమయంలో జరిగే ఈ దాడులకు ఇరాన్ స్పందించి, పరిస్థితిని ఉద్రిక్తంగా మార్చడమో లేదా అమెరికా, ఐరోపా దేశాలతో అణుఒప్పందం చర్చలను కొనసాగించడమో తేల్చుకోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ మాజీ అధికారి గ్రిన్ బెర్గ్ రేడియో ఫ్రీ యూరప్ రేడియో లిబర్టీ పత్రికకు చెప్పారు.

## బంగాళాఖాతంలో వాయుగుండం తమిళనాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు, స్కూళ్లు, కాలేజీలు క్లోజ్

**చెన్నై, ఫిబ్రవరి 2:** శీతాకాలం ముగిసి వేసవికాలం ప్రారంభమయ్యే సమయం ఇది. కానీ తమిళనాడులోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షం జనజీవనాన్ని యస్తవ్యస్థంగా మార్చింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులోని నాగపట్నం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నాగపట్నం, తిరువరూర్ జిల్లాల్లో అధికారులు పాఠశాలలు, కాలేజీలకు సెలవు ప్రకటించారు. కాగా నైరుతి బంగాళాఖాతంలో శ్రీలంకలోని బట్టికలోవాకు 60 కిలోమీటర్ల దూరంలో, తమిళనాడులోని కరైకల్‌కు 400 కిలోమీటర్ల దూరంలో అల్పపీడనం కేంద్రీకృతమైన ఉందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ఇది గురువారం తీరందాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలోనే చెన్నై సహా తీర ప్రాంతాల్లోని 10 జిల్లాలకు అలెర్ట్ ప్రకటించారు అధికారులు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రామేశ్వరం పాంబన్ వద్ద మూడో ప్రమాద హెచ్చరిక జారీచేశారు. ఇప్పటికే నాగపట్నంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈశాన్య ఆనుకుని ఉన్న తూర్పు భారతదేశం మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాయువ్య భారతదేశంలో చలిగాలులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు.

# ప్రపంచంలో 67.54కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు 67.65 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ ఉధృతం అవుతున్నాయి. చిన్నదేశాల్లో వేరియంట్లు, ఉపవేరియంట్ల మాటున హటాత్తుగా ప్రజలకు సోకుతున్న మహమ్మారి వైరస్‌కు ఇప్పటికీ ప్రపంచం ఆందోళన చెందుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 67.54కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.65 లక్షలమంది చనిపోయారు. మరో 42వేలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08కోట్లమందివరకూ ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.05 లక్షలమందిచనిపోయారు. మరో 6544 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.34 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.98 లక్షలమంది చనిపోయారు. మరో 8591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.83కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.28 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.29 లక్షలమంది చనిపోయారు. మరో 15,937 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 67.72 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.47 లక్షలమంది చనిపోయారు. మరో 10,242 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,06,156 మందిపరిస్థితి విషమించినట్లు తెలుస్తోంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయితే వారిలో 2,58,520 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,580 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి 25,233 మందిమృత్యువాతపడ్డారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,44,355 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

## 5 డాలర్ల కరెన్సీ నోటుపై క్వీన్ ఎలిజబెత్ ఫోటో తొలగిస్తాం: ఆస్ట్రేలియా

**వైన్నా, ఫిబ్రవరి 2:** క్విన్ ఎలిజబెత్ 2 ఫోటోని తమ కరెన్సీ నోటు నుంచి తొలగించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 5 డాలర్ల నోటు నుంచి క్వీన్ ఫోటోను తీసివేసి, స్వదేశీ సంస్కృతి, చరిత్రలు ప్రతిబింబించేలా, గౌరవించేలా కొత్త డిజైన్‌ను రూపొందించనున్నట్లు ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.



ప్రభుత్వాన్ని సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 5 డాలర్ల నోటకు ఒకవైపు క్వీన్ ఎలిజబెత్ 2 ఫోటో, మరోవైపు ఆస్ట్రేలియా పార్లమెంట్ భవనం ఉంటాయి. తాజా మార్పుల్లో భాగంగా ఎలిజబెత్ ఫోటోను మాత్రమే తొలగించి, పార్లమెంట్ భవనాన్ని కొనసాగిస్తామని ఆస్ట్రేలియా సెంట్రల్ బ్యాంకు ఓ ప్రకటనలో పేర్కొంది. బ్రిటన్‌తో పాటు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సహా ఇతర 12 కామన్వెల్త్ దేశాలకు అధిపతిగా క్వీన్ ఎలిజబెత్ ఉండేవారు. ఈ అంశంపై ఆస్ట్రేలియాలో 1999లో రెఫరెండం నిర్వహించగా, ప్రజలు రాజ్యాంగ అధినేతగా క్వీన్ ఉండాలని తీర్పునిచ్చారు. గతేడాది సెప్టెంబర్‌లో క్వీన్ ఎలిజబెత్ చనిపోయారు. దీంతో ఆస్ట్రేలియాలో రాజ్యాధినేత భవిష్యత్తు గురించి చర్చకు దారితీసింది. ప్రస్తుతం రాజ్యాంగ అధినేతగా క్వీన్ కుమారుడు చార్లెస్ 3 ఉన్నారు. కొత్త కరెన్సీ నోటు రూపకల్పన విషయంలో స్వదేశీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతామన్నారు.

# కేరళ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్‌కు విముక్తి 28 నెలల తర్వాత జైలు నుంచి బయటకు

**తిరువనంతపురం, ఫిబ్రవరి 2:** కేరళకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సిద్ధిక్ కప్పన్ ఎట్టకేలకు యుపి జైలు నుంచి విడుదలయ్యారు. యుపిలోని హాత్రాస్‌లో రేప్, హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని కలిసేందుకు వెళ్తున్న సమయంలో యోగి సర్కార్ అరెస్టు చేసిన ఆయన ఇన్నాళ్లూ జైల్లోనే ఉన్నారు. ఆయనపై అభియోగాల్ని కోర్టులు పలుమార్లు తప్పుబట్టాయి. ఎట్టకేలకు ఆయనకు బెయిల్ లభించినా వెంటనే విడుదల చేయలేదు. ఎట్టకేలకు ఆయనకు విముక్కి లభించింది. 2020 అక్టోబర్‌లో యుపిలోని హాత్రాస్‌లో ఓ దళిత యువతిని రేప్ చేసిన కొందరు, ఆ తర్వాత ఆమెను కుటుంబసభ్యులు అడ్డపడుతున్నా పట్టించుకోకుండా తగులబెట్టారు. దీన్ని కప్పిపుచ్చేందుకు యుపి పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉంటున్న కేరళ జర్నలిస్టు యూనియన్ నేత సిద్ధిక్ కప్పన్ వెంటనే హాత్రాస్‌కు బయలుదేరారు. దీంతో విషయం తెలిసిన యుపి పోలీసులు ఆయన్ను అడ్డుకుని అరెస్టు చేశారు. అంతేకాకుండా ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద పలు కేసులు నమోదు చేశారు.



ఆయనకు తీవ్రవాదుల నుంచి నిధులు అందుతున్నట్లు ఆరోపించారు. చివరికి ఈ ఆరోపణలేవీ కోర్టుల్లో నిలబడలేదు. తాజాగా సిద్ధిక్ కప్పన్‌కు బెయిల్ లభించడంతో 28 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆయన యుపిలోని లక్నో జైలు నుంచి విడుదలయ్యారు.

## మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం - మమతా బెనర్జీపై విశ్వభారతి యూనివర్సిటీ విమర్శలు

**కోల్‌కతా, ఫిబ్రవరి 2:** పశ్చిమబెంగాల్‌లో విశ్వభారతి యూనివర్సిటీ భూ వివాదం ముదురుతోంది. వర్సిటీ భూమికి సంబంధించిన యాజమాన్య హక్కుపత్రాలను నోబెల్ అవార్డు గ్రహీత అమర్త్యసేన్‌కు పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అందించడం విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే మమతపై విశ్వభారతి యూనివర్సిటీ తీవ్ర విమర్శలు చేసింది. విశ్వభారతి ఓ సెంట్రల్ యూనివర్సిటీ. మీ ఆశీస్సులు లేకున్నా మేం మెరుగ్గా ఉన్నాం. ఎందుకంటే మేం ప్రధాన మంత్రి మార్గదర్శకంలో ఉన్నాం అని ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రకటనపై విశ్వభారతి అధికారి ప్రతినిధి మహువా బెనర్జీ సంతకం ఉంది. చెవులతో చూడటం ఆపేసి మెదడును ఉపయోగించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. మీ అభిమాన శిష్యుడు ప్రస్తుతం జైలులో మగ్గుతున్నాడు అని పేర్కొంది.

# వైద్య రంగానికి ప్రాణం పోసిన ముఖ్యమంత్రి

- తాడేపల్లి గూడెంలో త్వరలో చిల్డ్రన్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
- డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగానికి వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రాణం పోసారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం 26వ వార్డులో నూతనంగా నిర్మించిన వైయస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కొట్టు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలో వైద్య రంగం నిర్వీర్యం అయిపోయిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి ప్రాణం పోసారని చెప్పారు. విద్య,వైద్య రంగాల్లో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. నాడు-నేడు లో ప్రభుత్వ ఆసుపత్రులకు అన్ని సౌకర్యాలతో కూడిన నూతన భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మది నుంచి వచ్చిన ఆరోగ్యశ్రీ ఆలోచన ప్రపంచంలోనే గుర్తింపు తీసు కువచ్చిందన్నారు. పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే మహత్తరమైన ఆలోచనను ఆనాడు రాజశేఖర్ రెడ్డి చేశారన్నారు. దానిని నేడు ముఖ్యమంత్రి జగన్ మరింత సమర్ధవంతంగా అమలు చేస్తూ పేదవాడికి ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారని మంత్రి కొట్టు చెప్పారు. కరోనా వచ్చే నాటికి రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేవలం 2800 ఆక్సిజన్ బెడ్‌లు మాత్రమే ఉండేవని, వాటిని నేడు సిఎం జగన్ 33 వేలకు పెంచారని చెప్పారు. ప్రతీ ఆసుపత్రి లోనూ ఆక్సిజన్ జనరేటర్లు, సెంట్రల్ ఆక్సిజన్ సప్లయి సిస్టమ్ వంటివి ప్రవేశపెట్టారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు వంటివి మాత్రమే కాకుండా ప్రతీ గ్రామంలోనూ వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటయిందని, పాలకొల్లు వద్ద మరొక ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాబోతుందన్నారు. వైద్య రంగంలో పెద్ద ఎత్తున వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది నియామకం చేపట్టడం జరిగిందన్నారు.

తాడేపల్లిగూడెంలో గతంలో 30 పడకలు ఉండే ఆసుపత్రిని నేడు 130 పడకలకు పెంచుకోవడంతో పాటు సీమాంక్, ఎ.ఆర్.టి. సెంటర్లను ఏర్పాటు చేసుకున్నామన్నారు. త్వరలో తాడేపల్లిగూడెంలో సూపర్ స్పెషాలిటీ చిల్డ్రన్స్ హాస్పటల్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి కొట్టు వెల్లడించారు. రాయలసీమకు తిరుపతిలో, ఉత్తరాంధ్రలో, సెంట్రల్ ఆంధ్రకు తాడేపల్లిగూడెంలో మల్టీ స్పెషాలిటీ చిల్డ్రన్స్ హాస్పటల్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ అంగీకరించారని, త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందన్నారు. ప్రతీ ఇంటికీ ప్రభుత్వ వైద్య సేవలు అందేలా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని కూడా ముఖ్యమంత్రి తీసుకువచ్చారన్నారు.

తొలుత అర్బన్ హెల్త్ సెంటర్ ను మంత్రి కొట్టు ప్రారంభించారు. ఈ సభలో డియంహెచ్ఓ డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఇమ్యునైజేషన్ ఆఫీసర్, మునిసిపల్ కమిషన్ బి.బాలస్వామి, హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ఆశాలత, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి, మాజీ జడ్పీటీసీ ముప్పిడి సంపత్‌కుమార్, మునిసిపల్ ఇంజినీర్ మురళి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సున్నా!

- నిధుల సాధనలో వైఫల్యం చెందిన జగన్ సర్కార్
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 2 ప్రభాతవార్త:** బుధవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 వార్షిక బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు జరపకుండా నిధుల విషయంలో సున్నా చుట్టేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మండిపడ్డారు.గురువారం స్థానిక యశోదనగర్‌లోని ఎంబి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ కేంద్రం నుండి నిధులు ఇవ్వలేదని,పోలవరం,అమరావతిల నిర్మాణానికి నిధుల సాధనలో జగన్ సర్కాల్ పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.విభజన చట్టాలు ఆమోదించి పదేళ్లవుతున్నా కేంద్ర బడ్జెట్‌లో హామీల ప్రస్తావన కానీ,నిధుల కేటాయింపులు కానీ జరగలేదు. 22 మంది వైసిపి ఎంపిలు ఉండి ఏం లాభమని ప్రశ్నించారు.అక్కడేమో ఎంపిలు నిరాశా బడ్జెట్ అంటారు.ఇక్కడేమో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బ్రహ్మాండం అంటారు.ఇదెక్కడి చోద్యమో అర్థం కావడం లేదన్నారు.పోలవరం నిర్వాసితులకు 35 వేల కోట్ల రూ॥లు ఇవ్వాల్సి ఉన్నా,కేంద్రం తన బాధ్యత కాదని చేతులెత్తేయడం దారుణమన్నారు.తమకు హక్కుగా రావాల్సిన వాటిని సైతం గట్టిగా అడగలేకపోతున్నారు.కేంద్రాన్ని చూస్తే మీకెందుకు ఇంత భయమని వైసిపి, టిడిపి,జనసేన పార్టీలను ప్రశ్నించారు.రాష్ట్రానికి అన్యాయం చేస్తూ ప్రకటించిన బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సమగ్రంగా ఉందని చంద్రబాబునాయుడు కితాబివ్వడం పట్ల రాష్ట్ర ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలన్నారు.సరిహద్దు రాష్ట్రమైన కర్ణాటకకు బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు జరిగి,పక్కనున్న ఏపికి సున్నా చుట్టడం వివక్ష కాదా అని ప్రశ్నించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాఆపడుకునేందుకు అన్ని పార్టీలు కలిసి కేంద్రంపై కలిసి పోరాడాలని,అందుకోసం వామపక్షాలు సైతం సమాయత్తమవుతున్నాయని తెలిపారు.పెరిగిన ధరలకు వ్యతిరేంగా సిపిఎం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఈనెల 22 నుండి 28 వరకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు.విశాఖ ఉక్కుపై కేంద్ర బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావన జరగలేదన్నారు.సోలార్ పవర్ ప్రాజెక్టు పేరుతో ఆదానీకి 75 వేల ఎకరాలను రైతుల నుండి ప్రభుత్వమే దగ్గరుండి ఇప్పిస్తోందన్నారు.ఎకరాకు 30 వేలు చెల్లించి లక్షల కోట్లు లాభాలు గడించేందుకు అదానీకి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంలో 'గోల్‌మాల్ జరుగుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,కావున అదానీకి ఇచ్చిన లీజును తక్షణం రద్దు చేయాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మూలం రమేష్,జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,కార్యదర్శి వర్గ సభ్యుడు అంగేరి పుల్లయ్య పాల్గొన్నారు.

# కర్ణాటక ఆర్టీసితో ఏపిఎస్ఆర్టీసీ ఇంటర్ స్టేట్ ఒప్పందం

- బస్సు సర్వీసులు పెంచాలని నిర్ణయం
- ఎపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

సచివాలయం. ఫిబ్రవరి 2. ప్రబాతవార్త. కెఎస్ఆర్టీసీతో ఏపిఎస్ఆర్టీసీ ఇంటర్ స్టేట్ ఒప్పందం కుదుర్చుకుంది. ప్రయాణికుల అవసరాలు, ఆలోచనలకు అనుగుణంగా ఏపీ నుండి పొరుగు రాష్ట్రమైన కర్ణాటకకు బస్సు సర్వీసులు పెంచాలని నిర్ణయించినట్లు ఏపీఎస్ఆర్టీసీ అధికారులు తెలిపారు. గురువారం విజయవాడలోని ఆర్టీసీ హౌస్ ప్రధాన కన్పరెన్స్ హాల్‌లో ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, కెఎస్ఆర్టీసీ ఎండి వి.అంబు కుమార్‌లతో పాటు ఉన్నతాధికారుల మధ్య జరిగిన సమావేశంలో అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కొన్ని కొత్త రూట్ల ప్రతిపాదనలతో చర్చించారు. రాష్ట్రం విడిపోయిన తరువాత ఈ ప్రతిపాదనలు తొలిసారిగా ఏపిఎస్ఆర్‌టిసీ తీసుకొచ్చింది. ఏపీ ద్వారా 69,284 కిలోమీటర్లతో 327 బస్సులు పెంచాలని, అదే విధంగా కర్ణాటక ద్వారా 69,372 కిలోమీటర్లతో 496 బస్సులను కొత్త రూట్లలలో పెంచడానికి ఇరు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరినట్లు అధికారులు తెలిపారు. ఈ ఎంఒయూ అమలులోకి రావడంతో కర్ణాటకలో ఏపిఎస్ఆర్‌టిసీకి చెందిన 1322 బస్సులు 2,34,762 కిలోమీటర్లు, ఆంధ్రప్రదేశ్‌లో కెఎస్ఆర్‌టిసీకి చెందిన 1489 బస్సులు 2,26,044 కిలోమీటర్లు నడుస్తాయన్నారు. ఈ రెండు రాష్ట్రాల ఎస్‌టీయూల సిఫార్సులు సంబంధిత ప్రభుత్వాల పరిశీలనకు సమర్పించబడతాయనా న్నరు. రానున్న మూడు నెలల వ్యవధిలో కార్యాచరణ అమలులోకి రావచ్చునని ఏపిఎస్ఆర్‌టిసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు, కెఎస్ఆర్టీసీ ఎండి వి.అంబు కుమార్‌లతో పాటు కెఎస్ఆర్‌టిసీ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, సిటియం అపరేషన్స్ అంథోని జార్జ్, సిటియం కమర్షియల్ ఎస్.రాజేష్, ఏపిఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కే.ఎస్.బ్రహ్మానందరెడ్డి (అపరేషన్స్), ఏ.కోటేశ్వరరావు (అడ్మిన్), పి.కృష్ణమోహన్ (ఇంజనీరింగ్), ఎఫ్.ఎ మరియు సిఎఓ రాఘవరెడ్డి, ఏపీ ఆర్టీసీ ఉన్నతాధికారులు మరియు కెఎస్ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రలో ప్రచార వాహనాల సీజ్‌కు పోలీసుల యత్నం

- పాదయాత్రలో ఉద్రిక్త వాతావరణం



డిఎస్పీతో మాట్లాడుతున్న నారా లోకేష్

**పలమనేరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో ప్రచార వాహనాల సీజ్‌తో ఉద్రిక్త వాతవరణం చేటుచేసుకుంది. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీకి గురువారం చేరుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్దకు చేరుకున్న నారా లోకేష్ పాదయాత్ర వేలాది మంది ప్రజల మధ్య రోడ్డు కిక్కిరిసింది.భారీగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి నారా లోకేష్ ప్రచార వాహనంపై నుండి మాట్లాడే ప్రయత్నం చేయగా పోలీసులు అనుమతులు లేవని ప్రచార వాహనాలను సీజ్‌కు యత్నించారు. దీంతో పోలీసులు,టిడిపి నాయకుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పోలీసుల వ్యవహారశైలిపై నారా లోకేష్,మాజీ మంత్రి అమరనాథరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులకు నారా లోకేష్ మధ్య జరిగిన వాగ్వాదం అనంతరం పోలీసు శాఖ వారు నారా లోకేష్‌కు నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ తన కోసం వచ్చిన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి కొంత సమయం మాట్లాడడానికి ప్రయత్నిస్తే అనుమతులు లేవనడం సరికాదని, పోలీసుల చట్టప్రకారం నడుచుకోవాలని అధికార పార్టీ పెద్దల మాటలకు కట్టుబడి పని చేయడం సరికాదన్నారు.యువగళం పాదయాత్రను అడ్డుకోవడం కోసం అనుమతులు లేవనడం,కేసులు పెట్టినంతమాత్రం బయపడేది లేదని రాష్ట్ర ప్రభుత్వ వైకరిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.మాజీ మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అనైతిక రాజకీయాలు చేస్తుందని టిడిపికి పెరిగిన జనాధరణను చూసి వైకాపాలో భయం మొదలైందని తెలిపారు.

# కల్తీ కల్లుతో మరణించిన గిరిజన కుటుంబాలకు పరిహారం అందించాలి

### గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



లోదొడ్డి కల్తీకల్లుతో మరణించినవారు కుటుంబాలతో గిరిజన సంఘ నేతలు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామంలో కల్తీ కల్లు త్రాగి మరణించిన ఏడాది పూర్తయిన ఐదు గిరిజన కుటుంబాలకు నేటికీ ప్రభుత్వ పరిహారం అందించలేదని లోదొడ్డి సర్పంచ్, సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు రాష్ట్ర గిరిజన సంఘ అద్యక్షులు లోతా రామారావు అన్నారు. గ్రామానికి చెందిన కల్లు త్రాగి మరణించిన చదల సుగ్రీవుడు (70)సం., వేమా లోవరాజు బూసరి సన్యాసి రావు(65)సం., పొత్తూరి గంగరాజు (36)సం., కుడే ఏసుబాబు (22)సం.లు చెందిన కుటుం బీలకు ప్రభుత్వం ఇప్పటికైనా పరిహాం అందించాలని రామారావు డిమాండ్ చేసారు. పరిహారం అందించకపోతే ఆందోళన చేపడతా మన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ బుటారి రాజబాబు, సిపియం మండల నాయకులు పొత్తూరు సత్యనారాయణ, జర్తా రాబాబు, కె. నాగరాజు, రాజుబాబు, మురళి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా ఏపీ ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ పెయిర్స్) గాది శ్రీధర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా గాది శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ నాయకత్వంలో సొంతింటి కల సాకారం

- రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షలమందికి పట్టాలు పంపిణీ
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


**అనంతపురం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త బ్యూరో** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ నాయకత్వంలో పేదవాడి సొంతింటి కల సాకారం అవుతోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం ఉదయం రుద్రం పేట పంచాయితీలో సాయంత్రం 34వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని వివరిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక సంక్షేమ పథకాల పండగ కొనసాగుతోందని చెప్పారు. ప్రతి పథకాన్ని పేదవాడికి లబ్ది చేకూర్చేలా అమలు చేస్తున్నామన్నారు. ఎక్కడా కులం, మతం, వర్గం చూడటం లేదని, భవిష్యత్తులో తమ పార్టీకి ఓటు వేస్తారా..? లేదా అని కూడా ఆలోచించయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రం పేట సర్పంచు పద్మావతి, ఉప సర్పంచు నరేంద్రరెడ్డి, 34వ డివిజన్ కార్పోరేటర్ రమాదేవి, నిహార్‌రెడ్డి, జడ్పిటిసి చంద్ర, వైస్ ఎంపిపి బాలాజీ, ఎంపిటిసి మహబూబ్‌బి, ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణమ్మ, సచివాలయాల కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు సాకే చంద్రశేఖర్, నరసింహులు, వైసీపీ నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, కుళ్లాయప్ప, గోవిందరెడ్డి, తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# ఆశ మాల్వియా దేశవ్యాప్త పర్యాటక ప్రదేశాల సైకిల్ యాత్ర

### ఘనంగా సత్కరించిన కలెక్టర్



**గుంటూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యాటక ప్రదేశాలను సందర్శించే మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశవ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా ప్రపంచానికి నిరూపించే ప్రయత్నంచేస్తూ గురువారం గుంటూరుకు విచ్చేసిన ఆల్ ఇండియా సైకిల్ టూరిస్టు ఆశ మాల్వియా ను గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆశ మాల్వియా మాట్లాడారు.. ప్రపంచంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే ఒంటరి మహిళా టూరిస్టులకు మహిళలకు భారతదేశం సురక్షితమైన దేశం అనే విషయాన్ని దేశ వ్యాప్తంగా తన సైకిల్ యాత్ర ద్వారా పర్యాటక ప్రదేశాలను పర్యటించి నిరూపించే ప్రయత్నంలో గత ఏడాది నవంబర్ 1న మధ్యప్రదేశ్: రాష్ట్రంలోని భోపాల్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించినట్టు తెలిపారు. ఈ యాత్రను మధ్యప్రదేశ్ టూరిజం బోర్డు సహకారంతో చేపట్టటం జరిగిందని తెలిపారు. రాజ్‌ఘర్‌కు చెందిన తాను తల్లిప్రోత్సాహంతో పోస్ట్ గ్రాడ్యూయేట్ పూర్తిచేసుకుని నేషనల్ ప్లేయర్ మౌంటనీరింగ్‌గా ఉంటూ వరల్డ్ బుక్ ఆఫ్ కార్డును సాధించటం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళ నాడు, 7 రాష్ట్రాల్లోని పర్యాటక ప్రదేశాల్లో సైకిల్ యాత్ర ద్వారా 9000 కిమీ ప్రయాణించానన్నారు.

# పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలో కాల్పులు

### బాలకోటిరెడ్డి పరిస్థితి విషమం - రాజస్థాన్ నుండి తుపాకీ కొనుగోలు : ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

రొంపిచర్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :"పల్నాడు జిల్లా తుపాకీ కాల్పులతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది...రొంపిచర్ల మండలం అలవాల గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు బాలకోటిరెడ్డిపై వరుసకు అల్లుడైనటువంటి పమ్మి వెంకటేశ్వరరెడ్డి మరో ముగ్గురితో కలిసి కాల్పులకు తెగపడ్డాడు...దీనిపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు చోటు చేసుకున్నాయి. మాజీమంత్రులు, టిడిపి ఎమ్మెల్యేలు, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుతో సహా స్పందించి వైకాపా పార్టీపై ఆరోపణలు గుప్పించారు. గంటల వ్యవధిలోనే నిందితులను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు." పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని అలవాల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెన్నా బాలకోటిరెడ్డిపై ఆయన దగ్గరి బంధువు గతంలో ఒకసారి దాడి చేసిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం కలిగించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా తుపాకీ మోతలు జిల్లాతో పాటు రాష్ట్రాన్ని ఉలికిపడేలా చేశాయి. అర్ధరాత్రి సమయంలో 77 సంవత్సరాల వయస్సు ఉన్న బాలకోటిరెడ్డి ఇంట్లో నిద్రిస్తుండగా ఆయనను పథకం ప్రకారం నిందితులు ఇంట్లో నుండి బయటకు పిలిచారు. బయటకు వచ్చిన వెంటనే బాలకోటిరెడ్డిపై ఒక రౌండ్ తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో బాలకోటిరెడ్డి అక్కడికక్కడే కుప్పకూలారు. కాగా ఈ సంఘటనకు పమ్మి వెంకటేశ్వరరెడ్డితో పాటు పులి అంజిరెడ్డి, ఒంటిపులి వెంకటేశ్వర్లు, పూజాల రాముడు పాల్గొన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు సమాచారం తెలుసుకొని ఆయనను హుటాహుటిన పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆయనను ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. కాల్పులకు గురైన బాలకోటిరెడ్డి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని వైద్యులు తెలియజేశారు. ఆయన శరీరంలో ఉన్న బులెట్‌ను బయటకు తీసేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆయన కోలు కునేందుకు సమయం పట్టవచ్చని తెలిపారు. కొద్ది నెలల క్రితమే ఆయనపై కత్తులతో దాడి జరగడం, ఇప్పుడు కాల్పులు జరగడం, ఆయనకు అనారోగ్య సమస్యలు ఉండటం కూడా ఇబ్బందిగా మారింది. అధికారపార్టీ నాయకులే బాధ్యత వహించాలి : డాక్టర్ అరవింద్‌బాబు బాలకోటిరెడ్డిపై హత్యాయత్నం జరగడానికి సంబంధించి పూర్తి బాధ్యతను అధికారపార్టీ నాయకులు వహించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తిని గతంలోనూ అధికారపార్టీ వారు కాపాడారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, ఎంపిపి కుటుంబసభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సంఘటనకు కారణమన్నారు. ఇప్పటికే తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వైద్యులతో ఫోన్‌లో మాట్లాడటం జరిగిందన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకత్వం మొత్తం బాలకోటిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. బాలకోటిరెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని నారా చంద్రబాబునాయుడు, మాజీమంత్రులు కోరారని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు.



పోలీసుల అదుపులో కాల్పులు జరిపిన పమ్మి వెంకటేశ్వరరెడ్డి

నిందితులకు కఠినశిక్ష విధించాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు. పల్నాడును వల్లకాడుగా జగన్ ప్రభుత్వం చేస్తుందని, ఎంతమంది టిడిపి నాయకులు బలి కావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. వెన్నా బాలకోటిరెడ్డిపై అధికారపార్టీ నాయకుల ప్రోత్సాహంతోనే హత్యాయత్నం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కనుసన్నల్లోనే ఈ కాల్పులు జరిగాయన్నారు. బాలకోటిరెడ్డిపై దాడి జరగడం ఇది రెండవసారి అని, పోలీసులు సరైన భద్రతను ఆయనకు కల్పించలేదని ఆరోపించారు.

# 855 గ్రామాల్లో ముగిసిన 'కంటి వెలుగు'

## 21.12 లక్షల మందికి పరీక్షలు పూర్తి

### 4.59 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాత వార్త:** రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 855 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 980 గ్రామాల్లో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 21,12,136 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 9,83,452 మంది పురుషులు ఉండగా.. మహిళలు 11,23,335 మంది ఉన్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 4,59,335 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 3,14,688 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు కంటిపరీక్షలు నిర్వహించిన వారిలో 13,37,945 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసేలా కేంద్ర బడ్జెట్

### ఐఎన్‌టియుసి నేత జనక్ ప్రసాద్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్పొరేట్‌లకు లాభం చేసేలా ఉందని ఐఎన్‌టియుసి నేత జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిని ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. కేంద్రం పార్లమెంటులో తీసుకుని వచ్చిన ఎంఎండిఆర్ చట్టానికి టిఆర్ఎస్ ఎంపిలు మద్దతు తెలిపారన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ జరిగితే తెలంగాణలో సైతం సింగరేణి కనుమరుగు అవుతుందన్నారు. 22 సంవత్సరాలుగా సింగరేణి కంపెనీ లాభాల్లో ఉందన్నారు. మోడి, కెసిఆర్‌లు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. బొగ్గును ఆదాని కంపెనీలో కొనమని కేంద్రం ఆదేశాలు ఇచ్చిందన్నారు. దాని వల్ల రానున్న రోజుల్లో విద్యుత్ ధర మరింత పెరిగి చిన్నపరిశ్రమలు మూతపడే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్న దాన్ని పరోక్షంగా అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి కోతపెట్టగా, కార్పొరేట్ కంపెనీలకు లాభం చేసేలా ఉందన్నారు. నరేగా పథకానికి భారీగా కోతలు పెట్టారన్నారు. ఈ పథకాన్ని కేంద్రం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని, బడ్జెట్ ప్రసంగంలో43 శాతం నిరుద్యోగుల ప్రస్తావనే లేదన్నారు.

# రూ.28,907 కోట్ల నష్టాల్లో విమానయాన పరిశ్రమ

### లోకసభలో ఎంపి రేవంత్‌రెడ్డి ప్రశ్నకు కేంద్రమంత్రి వికె సింగ్ సమాధానం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విమానయాన పరిశ్రమకు గత మూడు సంవత్సరాలలో రూ.28,907 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ డా.వికె సింగ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం లోకసభలో మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. విమానయాన పరిశ్రమకు 2021-22లో రూ.11658 కోట్లు, 2020-21లో రూ.12,479 కోట్లు, 2019-20లో రూ.4770కోట్లు నష్టం వచ్చిందన్నారు. నష్టాల్లో నుంచి గట్టెక్కించేందుకు విమానాల్లో వినియోగించే ఏవి యేషన్ టర్బైన్ ఫ్యూయల్ వ్యాట్‌ను తగ్గించడం, ఎయిర్‌పోర్టు నిర్వహణ సంబంధిత అంశాలపై జిఎస్‌టిని 18 నుంచి 5శాతానికి తగ్గించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా నూతన టర్మినల్స్ నిర్మాణం, విస్తరణకు సంబందించి వచ్చే ఐదు సంవత్సరాలలో రూ.98వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించిందన్నారు. విమానయాన సంస్థలకు సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీను కూడా ప్రభుత్వం ఆమోదించినట్లు వికె సింగ్ తెలిపారు.

# తహసీల్దార్ అన్యాయం చేశారంటూ ఒకరి ఆత్మహత్యాయత్నం

**కొండపాక(కుకునూర్‌పల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కుకునూర్‌పల్లి తహశీల్దార్ అశాజ్యోతి మామూళ్లు తీసుకొని అక్రమాలకు పాల్పడుతుందని అరోపిస్తూ అదే గ్రామంలో భూమి కోల్పోయమని బాధితులు ధర్నా రాస్తారోకో నిర్వహించి అత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన 533 సర్వే నంబర్‌లోని భూమి కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన భూ లావాదేవీలు ఇటీవల తెర మీదికి వచ్చాయి. గతంలో అమ్మి నప్పటికీ మళ్లీ తనదేనంటూ సదరు భూమి వ్యక్తులు రావడంతో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ఈగ శంకరయ్య కొనుగోలు చేసి కబ్జాలో ఉన్న 7 గుంటల భూమిని గతంలో అమ్మిన కొండయ్య భార్య కమల పేరున పాతి చేశారంటూ శంకరయ్య కుటుంబీకులు అరోపిస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలువురు ధర్నాకు దిగారు. అదే సమయంలో ఈగ శంకరయ్య కుమారుడు తిరుపతి ఒంటిపై పెట్రోల్ పోసుకొని అత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్నవారు పోలీసులు అడ్డుకున్నారు. తహశీల్దార్ మా మూళ్లకు అశపడి పాతి చేశారని తమకు న్యాయం చేయాలంటూ ధర్నా చేశారు. రోడ్డుపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ను నిలదీశారు. లంచాలు తీసుకొని పని చేసిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ న్యాయం చేయాలని నినాదాలు చేశారు. లంచాలు తీసుకొని పని చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇదే సర్వే నంబరులో గతంలో తాము కొనుగోలు చేసినప్పటికీ కాగితాలు సృష్టించి పాతి చేసిందన సర్పంచ్ భర్త పొల్కంపల్లి నరేందర్ సైతం అందోళనకు దిగాడు. తాము కొన్న రిజిస్ట్రేషన్ కాగితాలు చూపించినప్పటికీ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుందన్నారు. లంచాలు తీసుకొని వారి పేరున కాగితాలు మార్చిందని అరోపించారు. కాగితాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తూ వివాదాస్పదం చేస్తుందని వారు అరోపించారు. తహశీల్దార్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు పై అధికారులను కోరారు.

**మా భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు**

కుకునూర్‌పల్లి సర్పంచ్ జయంతి నరేందర్, శంకరయ్య మా భూమిని కబ్జా చేయడానికి విశ్వప్రయత్నాలు చేశారు కానీ తహశీల్దార్ దానికి సహకరించక పోవడంతో తహసీల్దార్‌పై అస త్య అరోపణలు చేసి అధికారులపై బురద జల్లి తప్పును కప్పిపుచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తు న్నారని తెలిపారు. న్యాయం మాకు రావాల్సినటువంటి భూమిని గత రెండు నెలలుగా సర్వేచేసి విచారణ చేసి మాకు రిపోర్టు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మా భూమిని లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్న జయంతినరేందర్, శంకరయ్యపై చట్టపరంగా చర్యలు తీసుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎరుకలి కులస్తులమైన ఆము బతుకుదెరువుకు హైదారాబాద్ వెళ్లి బతుకుతుండగా తమ భూమిపై కన్నేసి భూమిని కబ్జా చేయాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

# పాతాళంలో సీఎం కెసిఆర్ పాలన

- అత్యధికంగా ద్రవ్యోల్బణం ఈ రాష్ట్రంలోనే
- ప్రధాని మోడీ ఏ ఒక్క యేడాది అనవసర హామీలు ఇవ్వలేదు.. మభ్యపెట్టలేదు
- బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలో అత్యధికంగా ద్రవ్యోల్బనం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. పాలనలో అధపాతంలోనూ మోసానికి, ద్రోహానికి మారుపేరు సిఎం కెసిఆర్ అంటూ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, నెహ్రూ నాయక్, మేడి రమణలతో కలిసి మాట్లాడారు చాలా రాష్ట్రాలు ఎలక్షన్ సంవత్సరంలో ఓట్లు ఎలా సంపాదించాలని అనే కోణంలోనే బడ్జెట్ పెడుతున్నారన్నారు.
ప్రధాని మోడి ఏ ఒక్క సంవత్సరం కూడా అనవసరం హామీలు ఇవ్వలేదన్నారు. మభ్యపెట్టలేదు, మాయ చేయలేదన్నారు. స్వార్థం లేకుండానే ప్రాక్టికల్ బడ్జెట్ అన్నారు. నాలుగు శాతం ఉన్న ద్రవ్యోల్బణం కరోనా సమయంలో 9.5శాతం కాగా ప్రస్తుతం 6.2శాతానికి తీసుకుని వచ్చారని, మళ్లీ నాలుగు శాతానికి తెచ్చేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారన్నారు.
రైల్వేతో కలిపి 13లక్షల కోట్లు కేపిటల్ ఎక్స్పెండేచర్‌కు కేటాయించారన్నారు. ఇది యువతకి ఉపాధి, దేశానికి పురోగతి, రైల్వేకి పెద్దపీట వేశారన్నారు.
వంద లక్షల కోట్లు అప్పు చేశారని, పదేపదే విమర్శిస్తున్నారన్నారు. మా టలు ఎన్ని అయినా చెప్పొచ్చునని, కానీ లెక్కలు చెప్పాలి కదా అన్నారు. కాళ్లకింద భూమి కదులుతుందని, కేంద్రం మీద అబద్దాలు చెప్తున్నారన్నారు. అప్పుల పద్దతి ప్రకారంచేస్తారన్నారు. దమ్ముంటే నేను చెప్పే దాని మీద చర్చకు రావాలన్నారు.
కెసిఆర్ సీనియర్ లీడర్ అయినప్పటికీ ఢిల్లీకి పోయి అక్కడ ఉన్నవి చూసి ఇక్కడ అమలు చేస్తానని అంటున్నారు. కొత్త నాయకుడు కేజ్రీవాల్ దగ్గర నేర్చుకోవడం సిగ్గుచేటు అన్నారు. మంత్రులు మీ గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని, మీ శాఖమీద సిఎం ఎంత సమయం సమీక్ష చేసారో చెప్పాలన్నారు. 300 ఎకరాల సిఎం కూడా 30లక్షల రైతు బంధు తీసుకోవడం సిగ్గులేని తనం అని, బెంజ్ కారులో వచ్చిన వారికి రైతు బంధు ఇవ్వడం దుర్వినియోగం కాదా అన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో వృద్దాప్య పెన్షన్‌లు ఇవ్వలేదన్నారు.
సిఎం సడ్డకుడు మానేరులో ఇసుకను తరలించుకుని పోతున్నారని, పోలీసులు అండగా ఉంటుందన్నారని అన్నారు. 2014లో మీ ఆస్తులు ఎన్ని, 2023లో మీ ఆస్తులు ఎన్ని, మావి ఎన్ని అన్నదానిపై చర్చకు రావాలని దీనికి సిద్దమా అన్నారు. ఒక బిసి గవర్నర్ వస్తే మాట్లాడవు, నరసింహన్‌కు అయితే సాష్టాంగ సమాధానాలు చేస్తావు అన్నారు. నువ్వు ఎలా సమాజాన్ని చూస్తున్నావో అర్ధమవుతుందన్నారు.ఎన్‌టిఆర్‌ను మోసంచేశానని అని నేను అంటానా? కానీ మీరు నన్ను ఎందుకు అంటున్నారన్నారు. అనువనువనా, అడుగడుగునా మోసానికి, ద్రోహానికి మారుపేరు కెసిఆర్ అన్నారు. మంత్రి దయాకర్‌రావును అడుగున్న నీకు దమ్ముంటు నాలుగున్నర సంవత్సరాలుగా బాకీ ఉన్న రూ.4200కోట్లు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ యువత ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ముందు వారిని పట్టించుకోవాలన్నారు. మీ చిల్లర పనుల్లో మేము ఇరుక్కోమన్నారు. మా ఎమ్మెల్యేలకు అవమానం జరిగితే శిలాఫలకాలు పగులుడు ఖాయం అన్నారు.

# తెలంగాణలోనే అత్యంత ప్రజోపయోగ పనులు

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామీణ ఉపాధి హామి పథకం కింద ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వమే అత్యంత ప్రజోపయోగ పనులు చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులకు కేంద్రం ప్రభుత్వం స్వయంగా కొనియాడిందని, ఇందుకు ఉద్యోగులు, సిబ్బంది, కూలీలకు అభినందనలు తెలిపారు. గురువారం పేదలు, కూలీలు, వలసలు వెళ్లకూడదని, ఆకలి కేకలు ఉండకూడదు, ఆత్మహత్యలకు పాల్పడకూడదనే సదుద్దేశంతో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకానికి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంత్రుల నివాసంలో ఈజిఎస్ ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పేదలకు, కూలీలకు ఉపాధి హామి అందిస్తున్న ఈ పథకానికి ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం నిధులకు కోత పెడుతూ నిర్వీర్యం చేస్తుందన్నారు. 2023-24 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.89వేల కోట్ల నుంచి రూ.60వేల కోట్ల రూపాయలకు బడ్జెట్ తగ్గించారన్నారు. తెలంగాణ గ్రామీణ ఉపాధి హామి పథకం ఉద్యోగుల క్యాలెండర్ 2023ను మంత్రి ఆవిష్కరించారు. కూలీలకు ఉపాధి కల్పించేందుకు పనిదినాలు పెంచకుండా, నిధులు ఇవ్వకుండా కూలీల పొట్టగొడుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామి పథకం కింద కూలీలు, ఉద్యోగుల సంక్షే మానికి నిత్యం కృషి చేస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఉద్యోగ సంఘం ప్రతినిధులు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లింగయ్య, కో చైర్మన్లు అంజిరెడ్డి, విజయ్‌కుమార్, వెంకటరామిరెడ్డి, మోహన్‌రావు, తంగేళ్ల రఘు, జానగిరి, చరణ్‌సింగ్, సుదర్శన్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో మహారాష్ట్ర నుంచి భారీ చేరికలు

### మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో చేరిన పలువురు ప్రజాప్రతినిధులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ దేశమంతా వేగంగా విస్తరిస్తోందని, ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి ఇప్పటికే పలువురు ప్రముఖ నేతలు అధినేత సమక్షంలో చేరుతున్నారని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రంలోనూ భారీ చేరికలకు రంగం సిద్దమైందన్నారు. మహారాష్ట్ర నాందేడ్‌లో ఫిబ్రవరి 5న జరిగే బహిరంగ సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరేందుకు సీనియర్ రాజకీయ నేతలు, పలువురు ప్రముఖులు ఆసక్తి చూపుతున్నారన్నారు.ఫిబ్రవరి 5వ తేదిన జరిగే సభకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యే జోగురామన్న, టిఎస్ఐఐసి చైర్మన్ బాలమల్లు, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌లో కలిసి సభ ఏర్పాట్లను తనిఖీ చేస్తున్నామన్నారు. నాందేడ్ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తికనబరుస్తున్న నేతలను కలుస్తూ పార్టీలోకి ఆహ్వానించారు బోకర్ మండలం రాఠీ సర్పంచ్ మల్లేష్ పటేల్‌తో సహా 100 మంది ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో చేరారు.
ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సిఎం కెసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పతకాలను అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పొరుగు రాష్ట్రాల్లోని ర్పజలు సైతం తెలంగాణ తరహా పథకాలు అమలు చేయాలని కోరుతున్నారన్నారు. అందుకే బిఆర్ఎస్‌లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. అనంతరం బోకర్ మండలం రాఠీ, నాంద, మథూడ్ తదితర గ్రామాలలో పర్యటిస్తూ మహిళలు, వృద్దులు, యువకులు, స్థానిక ప్రజాప్రతిపతినిదులను కలుస్తూ ఫిబ్రవరి 5న జరిగే సభకు హాజరు కావాలని కోరారు మంత్రి వెంట ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నాయకులు బామిని రాజన్న, మాజీ డిసిసిబి చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ శ్యాంసుందర్‌లు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక స్థిరత్వాన్ని సూచించేలా కేంద్ర బడ్జెట్

- స్వదేశీ జాగరణ్ మంచ్ ప్రచార ప్రముఖ్ కేశవ్‌సోని


**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌ను స్వదేశీ జాగర్ మంచ్ స్వాగతిస్తుందని ప్రచార ప్రముఖ్ కేవవ్ సోని తెలంగాణ,ఏపి సంపర్క్ ప్రము ఖ్ శ్రీనాథ్, ప్రాంత సహ ప్రముఖ్ అశోక్, హన్మండ్లు, ముకేష్‌లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ భారతదేశ ఆర్థిక, స్థిరత్వాన్ని, సమ్మిళిత అభివృద్ధిని సూచించే విధంగా ఉందన్నారు. కరోనా మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పటికీ, దీనికి సంబంధం లేకుండా భారత ఆర్థిక వ్యవస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6.8శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తుందని అంచనాలు వెలు వడటం భారతదేశ దృఢమైన ఆర్థిక నిర్మాణానికి చిహ్నం అన్నారు. 2023- 24 కేంద్ర బడ్జెట్ భారతదేశం వచ్చే 25 సంవత్సరాలలో పయనించే మార్గా నికి పునాది నిర్మించిందన్నారు. కేంద్ర బడ్జెట్ సమ్మిళిత వృద్ధి దశలో, నిర్మా ణాత్మకంగా, దేశ భవిష్యత్తుకు ఆశాజనకంగా ఉందని స్వదేశీ జాగరణ మంచ్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ స్వాగతిస్తుందన్నారు.

# తెలంగాణ చిన్న రాష్ట్రమైనా గుణాత్మక అభివృద్ధి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

### సిఎస్‌తో సమావేశమైన జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలోనే తెలంగాణ అత్యంత చిన్న రాష్ట్రమైనప్పటికీ, వివిధ రంగాల్లో గుణాత్మక అభివృద్ధి పొందిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. గురువారం జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందం బిఆర్‌కెఆర్ భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం అయ్యారు. ప్రతినిధి బృందానికి సిఎస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం చేపడుతున్న పలు కార్యక్ర మాల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో సైతం పరిశ్రమలకు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. దీంతో వ్యవసాయంలో అద్వితీయమైన పురోగతిని సాధించిం దన్నారు. ఫలితం గా వ్యవసాయ ఉత్పత్తితో గణణీయ మైన వృద్ధి సాధించామన్నారు. రాష్ట్రంలో 20114లో 5.05లక్షల కోట్ల రూపాయలున్న జిఎస్‌డిపి 2022-23 నాటికి 13.27లక్షల కోట్లకు చేరుకుందన్నారు. అదేవిధంగా రూ.1.24 లక్షలు ఉనన తలసరి ఆదాయం రూ.3.17లక్షలకు చేరుకుందన్నారు. ప్రజలకు పాలనకు మరింత చేరువ చేసేందుకు అనేక విధానాలు ప్రారంభించామన్నారు.
కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని, దీని ఫలితంగా రాష్ట్రంలో అనేక గ్రోత్ సెంటర్లు అభివృద్ధి చెందాయని వివరించారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కొత్త మున్సిపాలిటీలు, కార్పోరేషన్లను ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ పథకం తాగునీటి సమస్యను తగ్గించడమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను తగ్గించమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరించడంలోనూ దోహదపడిందని తెలిపారు. ఆరోగ్య రంగంలో వివిధ అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో తెలంగాణా ఒకటిని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మానస పుత్రిక అయిన హరితహారం కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రూ.270 కోట్ల మొక్కలు నాటడం ద్వారా 7.7 శాతం గ్రీన్ కవర్‌ను పెంచడానికి సహాయ పడిందన్నారు. దృఢమైన, దార్శనికత కలిగిన నాయకత్వం వల్లనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని జాతీయ రక్షణ కళాశాల ప్రతనిధి బృందం



సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పథకాల ద్వారా అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజలకు సాధికారత కల్పించడంతో పాటు టి హబ్, ఇతర కార్యక్రమాల ద్వారా సాంకేతికతను వినియోగించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పిఆర్ అర్‌డి ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కిస్టినా జోంగ్తూ, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు. ఫ్యాకల్టీ ఇన్‌చార్జి ప్రియాంకభారతి నేతృత్వంలోని ఎన్‌డిపి ప్రతినిధి బృందం భారతదేశ అధ్యయన పర్యటనలో భాగంగా హైదారాబాద్‌తో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటిస్తుంది.

# కొత్త రైతులకు 'రైతుబంధు' నో

### అన్నీఉన్నా మంజూరు కాని ఆర్థిక సాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు బంధు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు నిరాశే మిగులుతోంది. భూ సమస్యలు పరిష్కారం అయి, సక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నా, పట్టా పాస్ పుస్తలకు పొందినా, అర్హత పత్రాలు ఉన్నా రైతులకు రైతు బంధు, రైతు బీమా పథకాలు అమలు కావడం లేదు. రాష్ట్రంలోని సిద్దిపేట్, నల్లగొండ, మెదక్, ఆదిలాబాద్, సూర్యాపేట్, ఖమ్మం జగిత్యాల, సిరిసిల్ల తదితర జిల్లాల్లో కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకున్నా రైతు బంధు మాత్రం మాజూరు కావడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చెప్పినట్లుగా డిసెంబరు 20 నుండి కొత్త పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బంధుకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే నెలలు గడుస్తున్నా వారికి రైతు బంధు పథకాన్ని వర్తింప చేయకుండా పక్కనపెట్టినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
సిద్దిపేట్ జిల్లాలో పలువురు రైతులకు రైతు బంధు సొమ్ములు బ్యాంకులో జమ కావడం లేదు. వారసత్వంగా వచ్చిన భూములకు పట్టా మార్పిడి జరిగినా, కొనుగోలు భూములకు సంబంధించిన రైతులు కొత్తగా పాస్ పుస్తకాలు పొందినా రైతు బంధు పథకానికి అర్హత పొంద లేదు. నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు అధికారులకు సమర్పించినా ఎందుకు నిధులు విడుతల చేయడం లేదనేది ప్రశ్నార్థకంగా తయారైంది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల నుండి 10 వేల మంది వరకూ రైతులు కొత్త పాస్ పుస్తకాలు పొందినవారు ఉన్నారు. వారికి రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు అందడం లేదని అంటున్నారు. ఈ విధంగానే రాష్ట్రంలోని పలువురు రైతులకు రైతు బంధు పథకం అమలు కావడం లేదని వాపోతున్నారు.

# ఏపిలో రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం సాధ్యం

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో భవిష్యత్తులో గిడుగు రుద్రరాజు నేతృత్వంలో పార్టీ బలోపేతమై తిరిగి పూర్వవైభవం వస్తుందని ఆశిస్తున్నానని, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్ వచ్చిన రుద్రరాజుకు అభినందనలు తెలిపారు. రుద్రరాజు అంచలంచలుగా ఎదిగి పిసిసి అధ్యక్ష పదవి చేపట్టారన్నారు. విద్యార్థి రాజకీయాల్లో గడించిన అనుభవం రాజకీయాల్లో రాణించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఏపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు తనమీద విశ్వాసం ఉంచి ఒక సామాన్య కార్యకర్తకు పిసిసి అధ్యక్షపదవిని ఇచ్చారన్నారు. కష్టపడి పనిచేసిన వారికి ఎవరికైనా పార్టీలో గౌరవ ప్రదమైన స్థానం దక్కుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయకేతం ఎగురవేసేందుకు తెలంగాణ పిసిసితో కలిసి పనిచేస్తామన్నారు.

# రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

### సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గును వెలికితీయాలని సింగరేణి సిఎండి శ్రీధర్ సూచించారు. దీంతోపాటు, ఓవర్ బర్డెన్ వెలికితీత కూడా 17 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఇదే స్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణాను వర్షాకాలం ప్రారంభం వరకూ కొనసాగించాలని స్పష్టం చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో నిర్ధేశించుకున్న 750 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సింగరేణి వ్యాపితంగా సగటున రోజుకు 2.21 లక్షల టన్నుల బొగ్గు ఉత్తిని సాధిస్తున్నారు. అన్ని ఏరియాల్లో కలిసి రోజుకు అదనంగా మరో 9 వేల టన్నుల ఉత్పత్తిని సమ కూర్చగలిగితే రోజు వారీ, వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమని తెలిపారు.

# విద్యుత్ సమస్యను సర్కారు తక్షణమే పరిష్కరించాలి


### తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం వెంటనే కరెంటు సమస్యను పరిష్కరించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి సుంకేట అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. 24గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పుకునే ప్రభుత్వం వారం రోజుల నుంచి కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కనిపించడం లేదన్నారు. 12గంటలు కూడా పంట పొలాలకు కరెంటు రాని పరిస్థితి తెలంగాణలో ఉన్నారు. కరెంటు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వకపోవంతో మోటార్లు కాలిపోతున్నాయన్నారు. రైతులకు విద్యుత్ అధికారులు సమాధానం చెప్పడంలేదని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. రైతులకు రెంటు ఇచ్చే విషయంలో ఇలానే నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోమని, రైతాంగం పక్షాన పంట పొలాలను కాపాడుకోవడానికి ప్రభుత్వం మీద పోరాటం చేస్తామన్నారు. తక్షణమే విద్యుత్ సమస్య పరిష్కరించకుంటే అన్ని జిల్లాల్లో విద్యుత్ కార్యాలయాలను ముట్టడిస్తామన్నారు.



# క్రైమ్ కామెడీ.. 'కీడా కోలా'

తన మొదటి రెండు చిత్రాలతో వరుస విజయాలను అందించిన యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తన మూడో చిత్రంగా సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా రూపొం దుతున్న ఈచిత్రాన్ని భరత్ కుమార్ , శ్రీపాద్ నంది రాజ్, ఉపేంద్ర వర్మ, శ్రీనివాస్ కౌశిక్, సాయికృష్ణ గర్వాల్, విజయ్ కుమార్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో 8 ప్రధానపాత్రలున్నాయని తెలిపారు. కామెడీ కింగ్ బ్రహ్మానందం ఈసినిమాలో ఒక కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇందులోబ్రహ్మానందం నెవర్ బిఫోరన క్యారెక్టర్‌లో కన్పించనున్నారు. ప్రతి ఇంట్లో ఉండే తాత పాత్రలో ఆయన కన్పిస్తారని మేకర్స్ తెలిపారు. వరదరాజు మిస్టర్ బి మీకు ఖర్చులకి ఇచ్చేస్తాడు ..అని తరుణ్‌భాస్కర్ ట్వీట్ చేశారు.. బ్రహ్మానందం పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఇందులో ఫజిల్ ఫేస్ లుక్ ఆకట్టుకుంది. ' మీ ప్రపంచం వింతగా మారబోతోంది' అని పోస్టర్‌పై క్యాప్షన్ పెట్టారు. ఈ ఏడాదిలోనే ఈచిత్రం విడుదల కాబోతోంది. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# ప్రముఖ దర్శకుడు సాగర్ కన్నుమూత




టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సాగర్(73) కన్నుమూశారు. చెన్నైలోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన కెరీర్‌లో దాదాపు 40కి పైగా చిత్రాలకు దర్శకత్వ వహించారు. తెలుగు ఫిలిం అసోసియేషన్‌కు అధ్యక్షునిగా మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. ఆయన పూర్తి పేరు విద్యాసాగర్. ఎన్నో విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుంటూరుజిల్లా నిడుమోలులో 1952 మార్చి1న సాగర్ జన్మించారు. ఆయన తండ్రి నాగిరెడ్డి ఊరికి మునసుబుగా పనిచేశారు.. ఎస్ఎస్ఎల్‌సి వరకు చదువుకున్న ఆయన ఎడిటింగ్‌లో ఆసక్తితో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు. రాకాసి లోయ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. సూవర్ట్‌పురం దొంగలు చిత్రం బాక్సాఫీసువద్ద సూపర్‌హిట్ అందుకుంది.. మంచి దర్శకుడిగా గుర్తింపు తెచ్చింది.. 1997లో ఓసి నా మరదాల, 1999లో 'రామసక్కనోడు' తీశారు. 1995లో 'అమ్మదొంగ' సినిమా తీసి సూపర్‌హిట్ అందుకున్నారు. 2002లో అన్వేషణ అందరినీ నచ్చింది.. అదే ఏడాది లో యాక్షన్ నంబర్1, ఖైదీ బ్రదర్స్ సినిమాలు తీశారు.. ఇండస్ట్రీలో మంచి దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సాగర్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతా పం ప్రకటించారు. తెలుగు ఇండస్ట్రీలో టాప్ డైరెక్టర్లు అయిన శ్రీను వైట్ల, వివి వినాయక్, రవికుమార్ చౌదరి, వీరంతా సాగర్ శిష్యులే.

# ప్రభాస్‌కు 'వేద' టీం థాంక్స్

కన్నడ సీమలో శివరాజ్‌కుమార్ ఒక ఐకానిక్ హీరో.. ప్రస్తుతం శివరాజ్‌కుమార్ చేసిన చిత్రం వేద... ఈచిత్రం ఆయనకు చాలా ప్రత్యేకమైంది.. ఇది ఆయన 125 సినిమా కావటం విశేషం. అంతేకాదు. ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోం బ్యానర్ లో ఇది మొదటి చిత్రం కావటం విశేషం.. ఈచిత్రం ఈనెల 9న తెలుగులో రిలీజ్ చేయబోతున్నామని కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ బ్యానర్ నిర్మాత విఆర్ కృష్ణ మండపాటి తెలిపారు.. ఈ సినిమాను కథ నచ్చి కొనుకున్నానని, ఒక మంచి సినిమాకు ఎపుడూ తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని, తెలుగులో విడుదల చేసే అవకాశం తనకు లభించిందన్నారు. త్వరలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామన్నారు. మా బ్యానర్ ద్వారా త్వరలో మరిన్ని మంచి చిత్రాలను రిలీజ్ చేయబోతు న్నామని తెలిపారు. కాగా ఈసినిమాకు సపోర్ట్ చేస్తున్న పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌కు యూనిట్ ధన్యవాదాలు తెలిపింది.. ఎ .హర్ష దర్శకత్వం వహించిన ఈచిత్రం కన్నడలో గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. శివన్న, ఘనవి లక్ష్మణ్, ఆదితి సాగర్, శ్వేత చంగప్ప, ఉమాశ్రీ తదితరులు నటించారు. ఫిబ్రవరి 9న తెలుగులో విడుదల కానుంది.



# మొబైల్ కాన్సెప్ట్‌తో 'మాయా పేటిక'



విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం మాయా పేటిక.. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రరెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. విడు దలకు రెడీ అవుతోంది.. ఈసినిమా నుంచి తాజాగా షన్న..షన్న అనే లిరికల్ సాంగ్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. బషీర్‌బాగ్ లోని సెయింట్ జోసఫ్ కళాశాలలో యూనిట్ విడుదల చేసింది.. కాలేజీ విద్యార్థుల సమక్షంలో ఈ లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చింది. గుణ బాలసుబ్రహ్మణ్యన్ సంగీతం అందించారు. హీరో విరాజ్‌అశ్విన్ మాటా డుతూ, ప్రేక్షకుల నుంచి మరోసారి ప్రేమను ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రస్తుతం మన జీవితం మన చేతుల్లో కాకుండా ఎక్కు వగా సెల్‌ఫోన్‌లోనే ఉంటుందన్నారు. అలాం టి మొబైల్ కాన్సెప్ట్‌తో సినిమా ఉంటుందన్నారు. ఎంతో ఇష్టపడి చేసిన పాత్ర ఇది అన్నారు. దర్శకుడు రమేష్ రాపర్తి మాట్లాడుతూ, స్క్రిప్ట్ సరికొత్తగా ఉంటుందన్నారు. మంచి విజువల్స్, సాంగ్స్ మంచి కామెడీ ఉంటుందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, రొటీన్‌కుభిన్నంగా సినిమా తీయాలని ఈచిత్రాన్ని తీసినట్టు తెలిపారు. సెల్‌ఫోన్ బేస్‌తో తీశామన్నారు. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.

# 'శశివదనే' టైటిల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం శశివనే. గౌరీ నాయుడు సమర్పణలో ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి. ఎజి ఫిల్మ్ కంపెనీ పతాకాపలై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ నిర్మిస్తున్నారు. శరవణ వాసుదేవన్ సంగీతం అందిం చారు.



త్వరలో సినిమా విడుదల కానుంది..తాజాగా పవర్‌ఫుల్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. హరిచరణ్,చిన్మయి శ్రీపాద పాడారు. టైటిల్ సాంగ్ విడుదల చేసిన అనంతరం హరీశ్ శంకర్ మీడియాతో మాట్లాడారు.. టైటిల్ చాలా బాగుందన్నారు. మంచి సంగీతం అందించామన్నారు. టీంకు అల్‌ది బెస్ట్ అని తెలిపారు. విజువల్స్, సాహిత్యం బాగున్నాయని తెలిపారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని తప్పకుండా ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలోరక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్, దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన, శరవణ వాసుదేవన్ తదితరులు మాట్లాడారు.

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం బుట్టబొమ్మ. ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది. ఈ ఫీల్‌గుడ్ రూరల్ డ్రామాకి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్యవశిష్ట, అర్జున్ దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రంలో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 4న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా నటుడు సూర్య వశిష్ట మీడియాతో మాట్లాడారు.



# ఇది ..నాన్న చివరి కోరిక..

**సినిమాలపై ఆసక్తి ఎలా కలిగింది?**

అది నాన్నగారి నుంచే వచ్చింది. ఆయన పరిశ్రమలో ఎంతో మంచి పేరుపొందారు.. నన్ను ఒక మంచి నటుడిగా చూడాలను కున్నారు. నాకు కూడ చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉంది. నటన నాకు చాలా ఇష్టం. ప్రస్తుం మా నాన్నగారి కలను నిజం చేస్తుండటం సంతోషంగా ఉంది.

**మీ కుటుంబం గురించి చెప్పండి?**

నాన్నగారు 30 ఏళ్లుగా సినీపరిశ్రమలో ఉన్నారు. ఆయనను అందరూసత్యంగారు అని పిలుస్తారు. రాఘవేంద్రరావుగారు,. రాజమౌళిగారు, త్రివిక్రమ్‌గారి వద్ద కోడైరెక్టర్‌గా పనిచేశారు. నాక్కూడా సినిమాలంటే ఇష్టం.. అమెరికాలో చదువు పూర్తిచేసి కొంత కాలం ఉద్యోగం చేశాక,.. ఇక్కడికి వచ్చి సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఒకసారి నాన్నగారు కప్పేల సినిమాను చూపించి ఇందులో ఆటోడ్రైవర్ పాత్ర నీకు సరిగ్గా సరిపోతుంది.అని అన్నారు. ఆ తర్వాత ఆ మూవీ రీమేక్ రైట్స్ సితారవారు తీసుకోవటంతో మా వాళ్లు తీసుకున్నారు అంటూ ఎంతో సంతోషించనాడు. అయితే కోవిడ్‌తో నాన్నగారు మరణం ఒక ఏడాది పాటు అసలు బయటకు రావలేదు. ఆ తర్వాత ఒకసారి త్రివిక్రమ్‌గారిని కలిస్తే ఆయన సూచన మేరకు సితారలో ఆడిషన్ ఇచ్చాను. లా బుట్టబొమ్మ చిత్రానికి ఎంపికయ్యాను. మా నాన్నగారి చివరి కోరిక నేరవేరేలా చేసిన త్రివిక్రమ్ గారికి, సితార వారికి జీవితాంతం రుణపడి ఉంటాను.

**అనిఖా, అర్జున్ దాస్‌తో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

వారితో కలిసి పనిచేయటం సెట్‌సలో ఎంతో సరదాగా ఉండేది. అనిఖా మంచి మనసున్న అమ్మాయి. తనకు తెలుగు రాకపోవటంతో కొన్నికొన్ని సంభాషణల్లో సాయంచేసేవాడిని.. అర్జున్‌దాస్ అప్పటికే స్టార్. ఆయన తన గొంతుతో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. షూటింగ్ సమయంలో ఆయన నాకు ఎన్నో విలువైన సలహాలిచ్చారు.

**ఈసినిమా విషయంలో ఎలాంటి ప్రశంసలు దక్కాయి?**

సినిమా మొదలు కావటానికి ముందు ఇది మీ మొదటి సినిమా అని ప్రేక్షకులకు అన్పించకుండా ఉండేలా నటించాలని దర్శకుడు రమేష్‌గారు అన్నారు. ఆయన మాటలను దృష్టిలోపెట్టుకుని కష్టపడ్డాను. ఇటీవల మా దర్శక,నిర్మాతలు సినిమా చూసి నా నటనను మెచ్చుకోవటంతో చాలా ఆనందం కల్గింది.

**తదుపరి చిత్రాలు?**

నాకను సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు అంటే ఇష్టం.. అలాంటి సినిమాల్లోనే ఎక్కువగా నటించాలని అనుకుంటున్నాను. బుట్టబొమ్మ టీజర్ విడుదలయ్యాక పలువురు నూతన దర్శకులు నన్ను సంప్రదిచంఆరు. మరికొన్ని కథలు విని, బుట్టబొమ్మ విడుదల తర్వాత నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నాను.

# మంచి పేరుతెచ్చుకోవాలని ఉంది: క్రిష్ సిద్ధిపల్లి



ఎనిమిదేళ్లుగా ఇండస్ట్రీలో డిఫరెంట్ సెగ్మెంట్స్‌లో వర్క్‌చేస్తూ ఆర్జీవీ వద్ద దర్శ కత్వంలో మెలకువలు నేర్చుకుని అడివి శేష్ హీరోగా నటించిన క్షణం సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా , గూఢచారి, టైగర్ నాగేశ్వరరావు వంటి సినిమాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, నేను లేని నా ప్రేమకథ సినిమాల్లో లీడ్ రోల్స్‌లో నటించి గుర్తింపు పొందారు క్రిష్ సిద్ధిపల్లి..ఈ నెల 3న క్రిష్ సిద్ధిపల్లి బర్త్‌డే సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు ఆయన మాటల్లోనే.. చదువు అనం తరం సినిమా పై ఆసక్తితో ప్యాషన్ తో ఇండస్ట్రీకి రావటం జరిగింది.. అయితే ఎటువంటి ఆఫర్స్ రాకపోవటంతో 8 ఏళ్ల నుంచి ఇండస్ట్రీలో డిఫ రెంట్ సెగ్మెంట్స్‌లో వర్క్‌చేశాను.. డైరెక్టర్ వి. సముద్ర గారి వద్ద, రామ్‌గోపాల్‌వర్మ గారి వద్ద ఐస్‌క్రీమ్ మూవీకి దర్శకత్వశాఖలో వర్క్‌చేశాను. 2014లో అడివి శేష్ చేసిన క్షణం చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్‌చే శాను. నా కెరీర్ ముందుకు వెళ్తున్న నాకు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో కూడ కొన్ని సినిమాలకు ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్‌గా, ఆతర్వాత అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌లో టైగర్ నాగేశ్వర రావు..కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చేశాను. ఇంత చేస్తున్నా హ్యాపీగా ఉన్నా నటన మీద ఉన్న ప్యాషన్ మాత్రం అలాగే ఉండేది.. నటనలో నా తొలి ప్రయత్నంగా 2021 అక్టోబర్‌లో నేనొక ప్రాజెక్టు చేశాను. అది నేను లేని నా ప్రేమకథ, సెకండ్ ప్రాజెక్టుగా రమ్య, రాబర్ట్, రహీం సినిమాలో బ్లయిండ్ పాత్ర చేస్తున్నారు. ఆ తర్వాత ఎంగేజ్మెంట్ అనే మూవీ నాలుగు భాషల్లో జరుగుతోంది..ఈనెలలోనే స్టార్ట్ కానుంది. ఈ మూడు ప్రాజెక్టుల గురించి నా బర్త్‌డే రోజున తెలియజేయటం ఆనందంగా ఉంది.. ఇవి కాకుండా లవ్ ఇన్ 65లో విఎన్ ఆదిత్య గారి డైరెక్షన్‌లో యంగ్ రాజేంద్రప్రసాద్ గారి రోల్ చేశాను.. ఆహాకి లావణ్య త్రిపాఠి గారి ఫ్రెండ్ రోల్ చేస్తున్నారు. ఇవి కాకుండా కొత్త ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. ఎలాగైన ఈఏడాది మంచి ప్రాజెక్టులతో ప్రేక్షకుల ఆశీర్వాదాలతో మంచి పేరు తెచ్చుకోవాలని ఉంది.

# 'సక్సెస్ కొట్టేశామనే ఫీలింగ్'



టాలెంటెడ్ నటుడు సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్ పద్మభూషణ్'... నూతన దర్శకుడు షణ్ముఖప్రశాంత్ దర్శకత్వం వహించారు. టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించింది. ఛాయ్‌బిస్కట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి , శరత్ చంద్ర,, చంద్రు మనోహర్ నిర్మిస్తున్నారు.. జి,మనోహర్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 3న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ఫ్యామిలీ స్క్రీనింగ్స్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సుహాస్ మాట్లాడుతూ, ప్రీమి యర్స్‌కు అద్భుత స్పందన వచ్చిందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు. శరత్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు ఫ్యామిలీ స్క్రీనింగ్ సక్సెస్‌మీట్ అనే పేరు పెట్టామన్నారు. సినిమా విడుదల ఉందని కానీ మాకు ఒత్తిడి లేదన్నారు. మేం సక్సెస్ కొట్టేసినట్టు ఫీలవు తున్నామని తెలిపారు. 6 రోజులుగా వివిధ ప్రాంతాలకు టీం పర్యటించిందన్నారు. మంచి స్పందన వచ్చిందన్నారు,షణ్ముఖ ప్రశాంత్, టీనా శిల్పరాజ్, గౌరి, చంద్రు మనోహర్, కళ్యాణ్ నాయక్ తదితరులు మాట్లాడారు.

హీరో సందీప్ కిషన్ గతంలో చూడని విధంగా యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో కన్పించనున్న ప్రతిష్టాత్మక చిత్రం మైఖేల్.. సందీప్ కిషన్ తొలిపాన్‌ఇండియా చిత్రమిది. మైఖేల్‌కి రంజిత్ జయకోడి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ సేతుపతి, వరలక్ష్మీశరత్‌కుమార్, దివ్యాంశ కౌశిక్, వరుణ్ సందేశ్, గౌతమ్ మీన్, కీలకపాత్రలు చేస్తున్నారు.. కరణ్‌సి. ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి , శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి కలిసి ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. భరత్ చౌదరి, పుస్కూర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి నారాయణదాస్ నారంగ్ సమర్పకులు. ఈనెల 3న ఈచిత్రం విడుదలకానుంది. ఈనేపథ్యంలో హీరో సందీప్ కిషన్ మీడియాతో మాట్లాడారు.

# వాటర్ తప్పితే ఏమీ తీసుకోలేదు.



**మైఖేల్‌తో పాన్‌ఇండియాకి వెళ్తున్నారు .కదా.. ఈ ఫీలింగ్ ఎలా ఉంది?**

మైఖేల్ కథకి, విజువల్ నెరేటివ్‌కి సినిమాకు పాన్‌ఇండియా కెపాసిటీ ఉంది.. విజువల్‌గా చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది.. యాక్షన్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. యాక్షన్ చాలా రియలిస్టిక్ వైబ్‌తో ఉంటుంది.. సినిమా అద్భుతంగా వచ్చింది.

**మీ పాత్రవైల్డ్ గా ఉంటుందా?**

మైఖేల్ చాలా వైల్డ్ గ్యాంగ్‌స్టర్ కాకపోయినా మైఖేల్ అనెన్ పాత్ర చాలా ఎగ్రెసివ్.. చాలా నెమ్మది అదే సమయంలో రైజ్ అయినపుడు మాత్రం చాలా ఎగ్రెసివ్..

**ఈచిత్రంలో నిజ జీవితానికి సంబంధించిన సంఘటనలు కన్పిస్తాయా?**

ఇందులో జరిగిన చాలా సంఘనలు నాకైతే జరగలేదు.. నిజంగా ఇలా జరిగితే ఎలా ఉంటుందని ఊహించి చేశాను. మైఖేల్‌కి ఫ్రెండ్స్ ఉండరు.. ఎవరితో మాట్లాడడు.. తను చేసే పనులన్నీ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంటాయి.. ఇలాంటి పాత్రలు ఎపుడూ చేయలేదు..

**ఈ ప్రాజెక్టు డిజైన్ ఐడియా ఎవరిది?**

ఈ ప్రాజెక్టు చేయాలనే అలోచన నాదే.. ఇందుకు సరిపడా డైరెక్టర్‌ని ఎంచుకోవటంతోసంగం పని పూర్తయింది.. భరత్‌చౌదరి, మోహన్‌రావుగారి లాంటి నిర్మాతలు తోడవ్వటంతో ఇక మా దృష్టి అంతా ప్రోడక్ట్‌ను సరిగా డెలివరీ చేయటంపైనే పెట్టాం.. ఈ సినిమా చేయటంమే మా సక్సెస్.. నేను చేయాలనుకుని చేయలేనిది ఏమిటని ఆలోచించినపుడు మైఖేల్ ఐడియా వచ్చింది.. రంజిత్ తీసిన ఒక సినిమాచూశాను. నా ఆలోచన ఆయనకి చెప్పి నెల రోజుల తర్వాత మైఖేల్ కథ చెప్పారు..

**ఈచిత్రం కోసం చాలా కష్టపడ్డారని, 18 రోజులు ఏం తీసుకోలేదని విన్నాం?**

ఈ కథలో మైఖేల్ పాత్రను కొట్టి అయిదు రోజుల పాటు తిండితిప్పలు లేకుండా ఎక్కడో పారేసుంటారు. ఆ సీన్ చేస్తున్నపుడు నిజంగానే వాటర్ తప్పితే ఏమీ తీసుకోలేదు.. దాదాపు 18 రోజుల పాటు ఆ డైట్‌లో ఉన్నాను.. ఒక దశలో కుడి కాలు పనిచేయటం మానేసింది.. అపుడు ఒక ఫైట్ షూట్ చేశాం.. పొరపాటున కాలు రింగ్‌గా లాండ్ కావటంతో ఇంక ప్యాకప్ చెప్పాం. దీంతోపాటు షూటింగ్ కూడ చాలా డార్క్ ఏరియాల్లో చేశాం.. గాజు పెంకులు గుచ్చుకునేవి.. చాలా రోజుల తర్వాత నాతో చాలా పనిచేయించుకున్న సినిమా ఇది.. చాలా సంతృప్తికరంగా ఉంది.

**కొత్త ప్రాజెక్టుల గురించి ?**

భైరవకోన, బడ్డీ, కెప్టెన్ మిల్లర్ సినిమాలు చేస్తున్నా... ఈమూడు భిన్నమైన సినిమాలు. దీంతోపాటు ఫ్యామిలీ మ్యాన్ 3 ఉంది.. అలాగే త్వరలో మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టు అనౌన్స్ రానుంది.

# మహిళల్లో థైరాయిడ్ సమస్య



మహిళల్ని ఇబ్బంది పెట్టే ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. పిరియడ్స్ రెగ్యులర్‌గా రాకపోవడం, బరువు పెరగడం, ఇతర అనారోగ్యాలు.. ఇలా ఒక్కటేమిటి థైరాయిడ్‌తో వచ్చే ఆరోగ్య సమస్యలు అనేకం.అసలీ థైరాయిడ్ ఎందుకొస్తుంది. దీన్ని అదుపులో ఉంచుకోవడం ఎలా? వంటి విషయాలు తెలుసుకుందాం...

**గుర్తించడం సులువే... !**

కొన్ని శారీరక లక్షణాలు ద్వారా థైరాయిడ్‌ను గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. ఆకలి లేకపోవడం, బరువు పెరగడం, త్వరగా అలసిపోవడం, మలబద్ధకం, నెలసరి క్రమ తప్పడం, జుట్టు విపరీతంగా రాలడం, చర్మం పొడిగా మారడం, చలికి తట్టుకోలేకసపోవడం..




వంటివి కనిపిస్తే దానిని 'హైపో థైరాయిడిజం'గా భావించాలి. సరిగా తింటున్నా విపరీతంగా బరువు తగ్గడం, నిద్ర పట్టకపోవడం, చేతులు వణకడం, మానసిక ఒత్తిడి, చల్లగా ఉన్న వేళల్లోనూ వేడిగా అనిపించడం, ఎక్కువగా చెమటలు పట్టడం, నెలసరి క్రమం తప్పడం ఎక్కువసార్లు మలవిసర్జనకు వెళ్లాల్సి రావడం. వంటి లక్షణాలు కనిపిస్తే దానిని 'హైపర్ థైరాయిడిజం'గా పరిగణించాలి.

**అసలెందుకు వస్తుంది....** థైరాయిడ్ రావడానికి శరీరంలోని హార్మోన్ స్థాయుల్లో తేడాలే కారణమంటున్నారు నిపుణులు. టి3, టి4, టిఎస్‌హెచ్ అనే హార్మోన్ల ఉత్పత్తిలో తేడాల వల్ల థైరాయిడ్ గ్రంథి వేగంగా లేక నెమ్మదిగా పని చేస్తుంది. హార్మోన్లు ఎక్కువగా విడుదలైతే థైరాయిడ్ గ్రంథి వేగంగా పనిచేస్తుంది. దాన్ని 'హైపర్ థైరాయిడిజం' అంటారు. అదే తక్కువగా విడుదలైతే థైరాయిడ్ గ్రంథి పనితీరు తగ్గిపోతుంది. దీన్ని 'హైపో థైరాయిడిజం' అని పిలుస్తారు. పేరుకు తగ్గట్టే హైపర్ థైరాయిడిజంలో శరీరంలోని అవయవాలు వేగంగా పనిచేస్తాయి. గుండె కొట్టుకునే వేగం కూడా ఎక్కువగానే ఉంటుంది. దీంతో క్యాలరీలు త్వరగా కరిగిపోయి సన్నగా అవుతూ ఉంటారు. హైపో థైరాయిడిజంలో అవయవాలు నెమ్మదిగా పనిచేయడం వల్ల క్యాలరీలు అంత త్వరగా కరగవు. అందుకే శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. హైపో థైరాయిడిజంలో గుండె కొట్టుకునే వేగం కూడా తక్కువగా ఉంటుంది.


**ఏం చేయాలి? ........**

థైరాయిడ్‌ను అదుపులో ఉంచుకోవడానికి.. కనీసం ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. డాక్టర్లు సూచించిన ప్రకారం మందులు వాడాలి. అలాగే ఆరోగ్యకరమైన ఆహార నియమాలను పాటించడమూ ముఖ్యమే. హైపో థైరాయిడిజం ఉన్నవారు బరువు అదుపులో ఉంచుకోవడం తప్పనిసరి. ఇందుకోసం చక్కటి పోషకాహారం తీసుకోవడంతో పాటు వాకింగ్, యోగా లాంటివి చేయాలి.



**ఎలాంటి ఆహారం మంచిది?** థైరాయిడ్ ఉన్న వాళ్లు క్యాబేజీ, క్యాలీ ఫ్లవర్, బ్రకలీ, సోయా, చిక్కుళ్లు.. వంటి పదార్థాలకు దూరంగా ఉండాలి. అయొడిన్, జింక్, ఇనుము, కాపర్, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు.. ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. ఇవి ఆకుకూరలు, చేపలు, పుట్టగొడుగుల్లో ఎక్కువగా ఉంటాయి. రోజుకు 150మి.గ్రాముల అయొడిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు.. సుమారు 200 మి.గ్రాలు తీసుకోవడం మంచిది. ❑

# ఆర్థికమంత్రి నిర్మలమ్మ రికార్డులివీ ..



ఆదాయ, వ్యయాల్ని లెక్క కడుతూ ఇంటికి ఒక ఆర్థిక ప్రణాళికను ఎలా రూపొందించుకుంటామో.. దేశ ఆర్థిక ప్రగతిలో బడ్జెట్ పాత్ర అంతే కీలకం! 130 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఐదోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించనున్నారు. అయితే ఇదనే కాదు. గత నాలుగేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెడుతూ వస్తోన్న నిర్మలమ్మ.. పద్దు విషయంలో పలు కొత్త సంప్రదాయాలకు తెరతీశారు. మరికొన్ని రికార్డులూ తన పేరిట లిఖించుకున్నారు. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..

**డిజటల్ బడ్జెట్.....** బ్రిటిష్ కాలం నుంచి ప్రవేశపెడుతూ వస్తోన్న కేంద్ర బడ్జెట్ ప్రతుల్ని.. 2018 దాకా లెదర్ సూట్‌కేస్‌లోనే పార్లమెంట్‌కు తీసుకొచ్చేవారు. కానీ 2019 నుంచి నిర్మలమ్మ ఈ సంప్రదాయానికి చెక్ పెట్టరు. ఆర్థికమంత్రిగా ఆ ఏడాది తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. వాటి తాలూకు ప్రతుల్ని 'బాహీ ఖాతా'గా పిలిచే ఎరుపు రంగు క్లాత్ బ్యాగ్‌లో తీసుకొచ్చారు. దీనిపై జాతీయ చిహ్నం కూడా అమర్చారు. తద్వారా భారతీయ సంస్కృతికి తెర తీశారామె. 'ఇకపైనా బ్రిటిష్ సంస్కృతికి చరమగీతం పాడి. భారతీయ సంప్రదాయానికి తెరతీద్దాం.. పైగా బాహీ ఖాతా ద్వారా బడ్జెట్ పత్రుల్ని మోసుకురావడం కూడా చాలా సులువు..' అంటూ రెండేల్లపాటు ఇదే సంప్రదాయాన్ని కొనసాగించిన నిర్మలమ్మ.. 2021లో డిజిట్ బడ్జెట్ అనే కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. అటు కరోనాను, ఇటు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని. ఈ మార్పు చేశారామె. ఇందులో భాగంగానే ఓ యాప్‌ను కూడా లాంచ్ చేశారు. బడ్జెట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్నీ సరళంగా, అందరికీ అర్థమయ్యేలా దీన్ని రూపొందించారు. ఆ ఏడాది నిర్వహించిన 'హల్వా వేడుక'లో యాప్ విడుదల చేశారు.

**అరుదుగా ఐదోసారి....** 2019లో ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలమ్మ. తద్వారా పూర్తిస్థాయి ఆర్థికమంత్రిగా పనిచేసిన తొలి మహిళగా చరిత్రకెక్కారు. ఇక అదే ఏడాది కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆమె.. ఈ ఘనత సాధించిన రెండో మహిళగా నిలిచారు. 1970-71లో ఇందిరా గాంధీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తొలి మహిళగా కీర్తి గడించారు. ఆ సమయంలో ఆమె తాత్కాలిక ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అయితే ఈ ఏడాది ఐదోసారి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు నిర్మలమ్మ.. ఎక్కువసార్లు పద్దును ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకున్నారు.

**సుదీర్ఘ ప్రసంగం..** ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమే కాదు.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2019-20 బడ్జెట్‌లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం.. బడ్జెట్ చరిత్రలోనే సుదీర్ఘంగా నిలిచింది. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. అంతకుముందు 2003-04 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జస్వంత్ సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. ఇక తన తొలి బడ్జెట్ ప్రసంగానికి సంబంధించిన రికార్డు ఆ మరుసటి ఏడాదే తిరగరాశారు. నిర్మలమ్మ. 2020-21లో 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. మరి ఈ సారి 86 నిమిషాల పాటు బడ్జెట్ ప్రసంగం వివిధ అంశాల్లో తన దైన ప్రత్యేకతను చాటుకున్నారు. మధ్యమధ్యలో స్ఫూర్తిదాయక కొటేషన్స్ చెబుతూ అందరి దృష్టినీ ఆకట్టుకుంటారు నిర్మలమ్మ. ఇక ఈసారీ అలాంటి ఓ సరదా సన్నివేశంతో అక్కడున్న వారి ముఖాల్లో నవ్వుల పువ్వులు పూయించారామె.


**మినీ బడ్జెట్ ఘనతా ఆమెదే !....** సాధారణంగా బడ్జెట్‌ను ఏడాదికి ఒకసారే ప్రవేశపెట్టడం తెలిసిందే! అయితే కరోనా కారణంగా 2021లో ఒకేసారి పెద్ద బడ్జెట్ కాకుండా.. నాలుగైదు చిన్న బడ్జెట్‌లను విడతల వారీగా ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ఆ సమయంలో ఛిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఆర్థిక ప్యాకేజీల రూపంలో మినీ బడ్జెట్‌లను రూపొందించారు. ఇలా మినీ బడ్జెట్‌లను తొలిసారి ప్రవేశపెట్టిన ఘనత కూడా నిర్మలమ్మ ఖాతాలోనే చేరిపోవడం విశేషం. ఇక కరోనా అనంతరం గతేడాది, ఈ యేడాది ఎప్పటిలాగే పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. ❑

**చెలి చిట్కా**

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

# నలుగుతో కాంతిమంతం !

పెళ్లి వేడుకల్లో, పండుగకి ఇంట్లో నలుగు పెట్టుకొని స్నానం చేయడం ఆనవాయితీ! క్లెన్సింగ్, స్క్రబింగ్‌లనే ఈ తరం అమ్మాయిలకు 'నలుగు' పాత కాలం పద్ధతిలా అనిపించొచ్చు. కాన దాని వల్ల లాభాలు తెలిస్తే మాత్రం ఆ మాట అనరిక!



- బాదం, కొబ్బరి నూనెల్లో నచ్చింది తీసుకొని గోరు వెచ్చగా చేయాలి. దాన్ని ఒళ్లంతా పట్టించి, కింది నుంచి పైకి స్ట్రోక్ చేస్తున్నట్లుగా మర్దనా చేయాలి. ఆపై ముని వేళ్లతో వృత్తాకారంలో మరోసారి రుద్దితే చాలు. ఆపై సున్ని లేదా సెనగపిండి ఒళ్లంతా పట్టించి, కొద్దిగా తడిచేస్తూ 5-10 నిమిషాలు రుద్ది స్నానం చేసేయండి.
- ఈ నూనెల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు చర్మానికి పోషణనిస్తాయి. గోరువెచ్చగా రాయడం వల్ల చర్మరంధ్రాలు తెరచుకుంటాయి. దీంతో వాటిల్లో పేరుకున్న దుమ్మూధూళి సున్నిపిండితో రుద్దినప్పుడు తేలిగ్గా బయటకు వచ్చేస్తాయి. నూనెతో మర్దన చర్మంపిహెచ్ స్థాయులను సమన్వయం, శరీరమంతటికీ రక్త ప్రసరణ బాగా జరిగేలా చేస్తుంది. దీంతో అలసటా తగ్గుతుంది. మేనుకీ సహజ మెరుపు! నూనెలు తేమను లాక్ చేస్తాయి. కాబట్టి, ముడతలు వంటి వృద్ధాప్య ఛాయలూ దరి చేరవు.
- సున్నిపిండిని తులసి, పసుపు, వేప, బియ్యప్పిండి, నారింజ తొక్కల పొడి.. లాంటివెన్నో కలిపి చేస్తారు. ఇది స్క్రబ్‌లా పనిచేసి, మృత కణాలను తొలగించడమే కాదు.. పోషకాలనూ అందిస్తుంది. మొటిమలు, బ్లాక్‌హెడ్స్‌ను రానీయదు. నునుపుదనం తెస్తూనే చర్మ సమస్యలను దూరంచేస్తుంది. సున్ని పిండి లేకపోతే సెనగ పిండి వాడొచ్చు. సెనగపిండి ట్యాన్‌ను దూరం చేసి, చర్మాన్ని కాంతిమంతం చేస్తుంది. మచ్చలతోపాటు నూగు వెంట్రుకలనూ తొలగిస్తుంది.

❑

# మొండి పిల్లలు మారాం..



మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ పిల్లలు చేసే పనులన్నీ ముద్దుగానే అనిపిస్తాయి. ఆ తరువాత కూడా అలానే గారాబం చేస్తుంటే పేచీలు పెరిగిపోతుంటాయి. అడిగిందల్లా సాధించుకోవాలనే మొండితనం మితిమీరిపోతుంది. మరేం చేయాలంటే...

- పిల్లలకు కాస్త ఊహతెలిసే సమయంలో ప్రతిదీ కొత్తగా కనిపిస్తుంది. అన్నీ తెలుసుకోవాలనీ, సొంతం చేసుకోవాలనీ అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారు. అందులోని అవసరాన్ని గుర్తించండి. జ్ఞానాన్ని పెంపొందించే విషయాలూ, వస్తువులైతే స్థోమతకు తగ్గట్లు కొనివ్వండి. లేదంటే నో చెప్పడానికి వెనుకాడొద్దు. ఎందుకంటే ఇదే వారిని జాగ్రత్తగా మలుచుకోవాల్సిన సమయం మరి.
- కొందరు తాము అడిగింది సాధించుకునే వరకూ మొండిగా ప్రవర్తిస్తుంటారు. అలగడం, ఏడవడం, అన్నం తినక పోవడం చేస్తుంటారు. ఇలాంటప్పుడు భయపడి తెచ్చి ఇచ్చేయొద్దు. పట్టూ విడుపులు అర్థమయ్యేలా తెలియజేయాల్సిన సందర్భం ఇది. అందుకే వారు అడిగినదానికి ప్రత్యామ్నాయంగా మూడు ఆప్షన్స్ ఇవ్వండి. వాటిని ఎంచుకోమని చెప్పండి. కాదంటే.. ఎలా నష్టపోతారో వివరంగా చెబితే సరి. మొండి పట్టుదల సడలుతుంది.
- పెద్దలుగా వారి మంచి చెడులు మీకు తెలియొచ్చు అంత మాత్రాన వారి ఇష్టాయిష్టాలు తెలుసుకోకుండా మీ అభిప్రాయాల్ని రుద్దాలని ప్రయత్నించొద్దు. ఒక్కోసారి తన మాటకే విలువిస్తూ ఆ విషయాన్నీ వారికి అర్థమయ్యేలా చెప్పండి అర్థం చేసుకోగలుగుతారు. లేదంటే, తన స్నేహితుల తల్లిదండ్రులతో పోల్చుకుని బాధ పడటం, మిమ్మల్ని లెక్క చేయకుండా మొండిగా వ్యవహరించడం వంటివి చేసే ప్రమాదం ఉంది.
- ఎదిగే పిల్లలకు తల్లి దండ్రులు చిన్న చిన్న పనులు అప్పగిస్తుం టారు. అలా చెయ్.. ఇలా చెయ్ అర్డర్లు వేస్తుంటారు. మీ పాప ఆడుకుంటున్న బొమ్మలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయను కోండి. 'అవన్నీ సర్దిపెట్టు.' అని గదిమితే వారికది కష్టంగా అనిపించ వచ్చు. బొమ్మలు ఇవ్వాలన్నా, ఇతరత్రా వస్తువులు తీయా లన్నా.. ముందే వాటిని తీసిన చోటే సర్దిపెడ తాను అంటేనే ఇస్తా అని చెప్పండి. సరే అని.. ఆ నపని చేయకపోతే మరోసారి ఇవ్వొద్దు. అప్పుడు మాట తప్పడం ఎంత తప్పో, మొండిగా ఉంటే ఎంత నష్టమో వారికి అర్థమవుతుంది.

❑

బాగా పండిన పీచ్ ఒకటి, ఒక కోడి గుడ్డు తెల్లసొన తీసుకోవాలి. చెక్కు తీసి పీచ్ గుజ్జును, తెల్లసొనను బ్లెండ్ చేసి ముఖానికి రాసి, అరగంట తర్వాత చన్నీటితో కడగాలి. దీనిని ముడతలు పడుతున్న చర్మానికి, జిడ్డు చర్మానికి వేయాలి.

# గోళ్లకు ఆయిల్ మసాజ్



అరచేతికి గోరింటాకు పెట్టుకున్నా, గోళ్లకు రంగు వేసుకున్నా చేతులు అందంగా ఆకర్షణీయంగా కనపడతాయి. గోళ్ల అందానికే కాకుండా మనవేళ్ళ చిగుళ్లను కాపాడతాయి కూడా. వీణగానీ, గిటార్ గానీ గోళ్లతో మీటితే ఉన్న సుస్వరంనక్కీలు పెట్టుకుని వాయిస్తే ఉండదు. ఇక గట్టి ముడులు విప్పాలంటే గోళ్లు ఉండటం తప్పనిసరి. గోళ్లు పెరిగి పైన ఉన్న భాగాన్ని నెడుతూ ఉంటుంది. ఇవి పెరగడానికి మూడు నుండి అయిదు నెలల వరకు పడుతుంది. వేసవి కాలంలో గోళ్ల పెరుగుదల ఎక్కువగా, శీతాకాలంలో తక్కువగా ఉంటుంది. గోళ్లకు రంగు వేయడం వల్ల గోళ్లు ఆరోగ్యవంతంగా ఉంటాయి. గోళ్ల రంగులో ఎసిటోన్ ఉంటుంది. దీనికి గోరునుపట్టి ఉండే గుణం ఉంటుంది.అందుకే గోరు చివర్లు విరిగిపోవడం కానీ, చిట్లిపోవడం కానీ ఉండదు. మనం తీసుకునే ఆహారంలో సరైన విటమిన్స్ లేకపోతే గోళ్లు పేలవంగా ఉంటాయి. విటిమిన్ ఇ కాప్యూల్స్ వాడటం మంచిది. అందువల్ల గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. దానికి తోడు ఆయిల్ మసాజ్ చేస్తే వేళ్లలో రక్తప్రసారం మెరుగవుతుంది. ❑

# తప్పులు వెతకొద్దు..



తల్లీ కూతుళ్ల అనుబంధ చాలా అమూల్య మైంది. అమ్మకు ప్రతిరూపం కూతురు. ఆలోచనలు, అభిరుచలు.. ఇలా అన్నింటిని అమ్మను చూసి నేర్చుకుంటుంది చిన్నారి. అలాగే తల్లిలో ఓ స్నేహితురాలిని వెతుక్కుంటుంది. అయితే ఒక్కోసారి ఈ అనుబంధంలో పొరపచ్చాలు రావొచ్చు. వాటిని ఆదిలోనే తుంచకుంటే రానూ రానూ వారి మధ్య దూరం పెరగొచ్చు. అవేంటో చూద్దామా..

**వయసుకు మించిన బాధ్యతలు :** సాధారణంగా చాలామంది తల్లులు కూతుళ్లకు చిన్నప్పటి నుంచే బాధ్యతలు అప్పజెబుతుంటారు. ఇది మంచి పద్ధతే కానీ.. రేపు అత్తారింటికి వెళ్లేదానివి కాబట్టి ఈ పనులన్నీ తప్పనిసరిగా నేర్చుకోవాలి' అంటూ పదే పదే అమ్మాయిలకు చెబుతుంటారు. ఇలా చేయడం వల్ల వారు తమ బాల్యాన్ని కోల్పోవడమే కాకుండా తల్లి మాటలకు బాధపడుతూ ఆమెకు దూరం కావొచ్చు కూడా.

**నమ్మకం లేకపోతే..** తల్లిదండ్రులకు కూతురు గౌరవం, మర్యాద ఇవ్వాలని ఎలా కోరుకుంటామో, అమ్మగా అమ్మాయి పట్ల ప్రేమతోపాటు నమ్మకాన్ని కలిగి ఉండాలి. మాతృమూర్తిగా, మహిళగా మీరు మీ కూతుర్ని నమ్మలేక పోతే ఆమె మనోస్థైర్యం దెబ్బతింటుంది. దాంతో ఆమె క్రమంగా మీకు దూరం కావొచ్చు. అమ్మాయికి ఏది సరైందో, ఏది తప్పో అనే విచక్షణను తెలియజేయడం తల్లిగా మీ బాధ్యత. అంతే తప్ప ప్రతిసారి చిన్నారిని ఏదో ఒక విషయంలో తిడుతూ ఉంటే తను మానసికంగా మీకు దూరమవడం ఖాయం.

**వివక్ష వద్దు..** అమ్మాయి అబ్బాయి అంటూ వివక్ష చూపొద్దు. తేడా చూపడం వల్ల 'అమ్మనాన్నలకు నేను ఇష్టం లేదేమో'ననే సందేహం ఆ చిన్నారి మనసులో మొదలై మానుగా మారుతుంది. కాబట్టి ఆడ పిల్లైనా మగపిల్లాడైనా ఇద్దరిని సమానంగా చూడాలి.

**తప్పులు వెతకొద్దు :** కూతురు ఏదైనా చిన్న పొరపాటు చేస్తే దాన్ని భూతద్దంలో పెట్టి చూడకూడదు. అలాగే ఇతరులతో పోల్చొద్దు. మీరిలా చేయ డం వల్ల మీపై ఉండే అభిమానం కాస్త కోపంగా మారే ప్రమాదం ఉంది. ఇది ఈ మధ్య దూరాన్ని మరింత పెంచుతుంది. ❑

# శాకాన్నం

అన్నం- కప్పు, క్యారెట్, బీన్స్ ముక్కలు - రెండూ కలిపి పావుకప్పు, పచ్చిబఠాణీ- రెండు చెంచాలు, క్యాప్సికం, వంకాయ, బంగాళాదుంప- ఒక్కోటి చొప్పున, బెండకాయలు- రెండు, చిక్కుడుకాయలు-రెండు, జాజికాయపొడి - అరచెంచా, జాపత్రి పొడి - పావుచెంచా, యాలకులు-మూడు, లవంగాలు-నాలు,దాల్చిన చెక్క -చిన్న ముక్క నెయ్యి - పావుకప్పు, ఉప్పు-తగినంత, కరివేపాకు రెబ్బలు - రెండు.

**తయారీ :** కూరగాయ ముక్కలన్నింటిని ఓ గిన్నెలోకి తీసుకుని అవి మునిగేలా నీళ్లుపోసి పొయ్యి మీద పెట్టాలి. అవి మరీ మెత్తగా కాకుండా ఉడికించి తీసుకోవాలి. ఇప్పుడు పొయ్యిమీద గిన్నె పెట్టి నెయ్యి కరిగించాలి. అందులో జాజికాయపొడి, జాపత్రిపొడి, యాలకులూ, లవంగాలూ, దాల్చిన చెక్కపొడీ వేసి వేయించుకోవాలి. నిమిషమయ్యాక కూరగాయ ముక్కలన్నింటినీ వేసేయాలి. అవి వేగాక కరివేపాకు, అన్నం, తగినంత ఉప్పువేసి బాగా వేయించుకుని తీసుకుంటే చాలు.



# ఐశ్వర్యం

భగవద్గీత హిందువులకు పరమ పవిత్ర గ్రంథం. ఈ గ్రంథాన్ని శ్రద్ధ, భక్తినిష్ఠతో చదివి మానవుడు తన కర్తవ్యాన్ని గుర్తించి, పరోపకార భావంతో, యుక్తా యుక్తవిచ క్షణ తో ప్రవర్తించి జీవితం సార్థకం చేసుకోవాలన్నదే గీతాహృదయం. గీత ముక్తి ప్రదాయక దివ్యగీత. భారతీయ తత్త్వవేతలేకాదు, ఇంగ్లీషువారైనా థామస్ కార్లైల్, ఎమర్సన్, వారెన్ హేస్టింగ్స్ మొదలైన మహామహులు కూడా గీతను ఏకంగా అనువాదం చేసి, ప్రసిద్ధి చెందారు. గీతలో ముఖ్యంగా ఈశ్వరరూపుడైన శ్రీకృష్ణబోధలు మనకు లభిస్తాయి. మానవుని మనసుకు అందని ఈశ్వరుణ్ణి భగవద్గీతలో నిర్వ చించిన తీరు మరే ఇతర పవిత్ర గ్రంథంలో కాని, వాఙ్మయంలో కాని కనపడదు. ఈశ్వ రుడు శ్రీకృష్ణుని అవతారంలో ఈ భూమ్మీదకి దిగి, తానెవరో మానవునికి అనేక విధాలుగా తెలియజేస్తాడు. నీ స్వప్నాలు సాకార మవుతాయి. అంతటితో నీ అన్వేషణ ఆగిపోతుందని చెపుతుంది భగవద్గీత. నీ ఆశకు, నీ ప్రశ్న లకు జవాబు ఈశ్వరుడొక్కడే. ఆయన్ని చేరుకుంటేగాని శాశ్వత సుఖంలేదు. నీ సంశయాలు తీరవు. వీట న్నింటిని దాటి, ఈశ్వరుణ్ణి ఎలా చేరుకో వాలో చెపుతాను విను అంటుంది విశ్వమత గ్రంథం భగవద్గీత. ఈశ్వరుణ్ణి చేరుకోవడానికి దారి చూపేవారున్నారు, చేయూత ఇచ్చి సాయం చేయగలిగే వారున్నారు. కాని వారు ఆయన్ని మాత్రం ఇవ్వలేరు. జ్ఞానులు తమకు అంతా తెలుసంటారు కాని వారు చెప్పింది కు అర్థం కాదు. భక్తుల విషయం కూడా అంతే. వారికి భక్తి ద్వారా లభించిన ఆత్మ తృప్తిని, ఆ మహానందాన్ని మనకు అందివ్వ లేరు. కనుకనే ఎవరికి వారు ఆ ఈశ్వరుని విశ్వసించి, శరణువేడి, సాధన ద్వారానే ఆయన అనుగ్రహం తోనే దర్శనం సాధిం చాలి. శాంతిని పొం దాలి. భగవాన్ గీతలో ఈశ్వరుణ్ణి గురించి అనేక నిర్వచనాలు చెప్పాడు. నిజానికి మానవునికి అర్థం కావడానికే స్వామి అనేక నిర్వచనాలు చెప్పాడు. కాని ఈశ్వరుని స్వభావం అనిర్వచనీయం. అనుభవించవలసిందే. ఐక్యం కావాల్సిందే తప్ప ఆయన్ని గురించి తెలుసుకోవడం, నిర్వచించడం మానవునికి అసాధ్యమైన పని అనేది నిర్వివాదం. అయినా భగవాన్ మహాయోగీశ్వరుడైన పార్థుని మానసిక స్థితిని గమనించి ఈశ్వర నిర్వచనాన్ని అందించిన తీరును తెలుసుకుందాం. పరమాత్మ తత్త్వాన్ని గురించి శ్రీకృష్ణుడు ఇలా చెప్పాడు. శాశ్వతమైన వాణ్ణి జ్యోతులన్నింటికి జ్యోతి, తమస్సుకు అతీతుడు అతడే జ్ఞానం, జ్ఞేయం, జ్ఞానగమ్యం, అందరి హృదయాలలో ఉండే 'నీళ్లలో రసం, సూర్యచంద్రుల్లో కాంతి, అన్ని వేదాల లోని ప్రణవం. ఆకాశంలోని శబ్దం, మనుష్యుల్లోని పౌరుషం నేను' ఇలా ఈ మహనీయ శ్లోకాల భావాల్ని ఆకళింపు చేసుకుంటే ఆ మాట్లాడేది ఈశ్వరుడు కాక మరెవరవుతారు.

❑

ఆధ్యాత్మికం

# తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఘనస్వాగతం

**హైదరాబాద్:** ఐసిసి మహిళల అండర్19 విభాగం టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టులో సభ్యురాలయిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఎయిర్‌పోర్టులో ఘనస్వాగతం లభించింది. టోర్నీ ముగిసిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన త్రిషకు తెలంగాణ క్రీడాశాఖమంత్రి వి.శ్రీనివాసగౌడ్ శంసాబాద్ ఎయిర్‌పోర్టులోఘనస్వాగతం పలికారు. ఈ టోర్నీలో త్రిషతోపాటు ఓమ్యాచ్‌లో భారత జట్టుకు ఆడిన హైదరాబాద్‌క్రీడాకారిణి యశశ్రీ, జట్టుకు ఫిట్‌నెస్‌ట్రెయినర్‌గా వ్యవహరించిన శాలినీలకు కూడా మంత్రి క్రీడాశాఖ అధికారులు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన అండర్19 ప్రపంచకప్‌లో భారత్‌ఫైనల్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచినసంగతి తెలిసిందే. ఫైనల్‌లోత్రిష 24 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచి విజయంలో కీలకపాత్రపోసించింది. క్రికెటర్లు వారి తల్లితండ్రులను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సత్కరించారు. త్రిషకు స్వాగతం పలికేందుకు అధికారులు క్రీఢాభిమానులు పెద్దసంఖ్యలో వచ్చారు.



# గవాస్కర్‌ట్రోఫీ చివరి మ్యాచ్ ప్రేక్షకులుగా భారత్, ఆస్ట్రేలియా ప్రధానులు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలోభాగంగా భారత్ అస్ట్రేలియా జట్లమధ్య జరిగే నాలుగు టెస్ట్‌సిరీస్‌లు ప్రారంభం కానున్నాయి. ఈనెల 9నుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలిటెస్ట్‌తో ఈసిరీస్‌ప్రారంభం అవుతుంది. ఇప్పటికే ఈ సిరీస్‌కోసం ఆస్ట్రేలియా జట్టు భారత్‌కు చేరుకుని బెంగలూరు వేదికగా సన్నాహకాలుచేస్తోంది. ఆలూరు వేదికగా ఏర్పాటుచేసిన శిక్షణాశిబిరంలో టర్నింగ్‌ట్రాక్స్ పై ఆసీస్‌జట్టు కసరత్తులుచేస్తోంది. ఈసిరీస్ చివరిమ్యాచ్ అహ్మదాబాద్ మోతేరా స్టేడియంలో జరగనున్నందున ఆ మ్యాచ్‌కు ప్రధాని నరేంద్రమోడీ హాజరుకానున్నారు.

భారత ప్రధానితోపాటు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్‌కూడా హాజరవుతారని బోర్డువర్గాలు తెలిపాయి. మార్చి 9నుంచి 13వరకూ జరిగే ఈమ్యాచ్‌ను ఇద్దరుప్రధానులు ప్రత్యక్షంగా వీక్షిస్తారని పేర్కొన్నాయి.




ఆస్ట్రేలియా వేదికగాజరిగిన రెండు బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలను టీమిండియా సాధించింది ఈ ఓటమికిప్రతీకారంగా ఆసీస్ పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే ప్రాక్టీస్‌మ్యాచ్ ఆడకుండా టర్న్‌వికెట్‌పై ప్రాక్టీస్‌చేస్తోంది. నాగ్‌పూర్‌లో తొలిటెస్టు ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్, మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల వేదికగా మూడో టెస్టు,మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్ వేకదిగా చివరిటెస్టు జరుగుతుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా ఈ సిరీస్ గెలవడం ఎంతోకీలకం. 2:0తో లేదా 3:1తో ఆసీస్‌ను ఓడిస్తేనే టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్ చేరుతుంది. అంతేకాకుండా టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో కూడా అగ్రస్థానానికి చేరే వీలుంటుంది. అందువల్లనే టీమిండియా ఈ సిరీస్‌నుప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



## వెన్నునొప్పినుంచి బుమ్రా రికవరీ

**ముంబయి:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ గాడిలోపడినట్లే. వెన్నునొప్పితో జట్టుకు దూరం అయిన బుమ్రా చాలాకాలం ఆటకు దూరం అయ్యాడు. ఆసియా కప్ ప్రారంబానికిముందే ఆతనికి వెన్నునొప్పి తీవ్రం అయింది. దీనితో ఆతడు జట్టుకు దూరం అయ్యాడు. ఆటోర్నీలో కూడా ఆడలేదు. టి20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆతడిని ఒత్తిడిచేసిన బిసిసిఐ ఆస్ట్రేలియాతో టి20 మ్యాచ్‌లకు తీసుకుంది. వెన్నునొప్పి తిరగబెట్టడంతో మళ్లీ దూరం అయ్యాడు. తర్వాత బంగ్లాదేశ్‌తో టెస్టులకు ఆతడిని ఎంపికచేస్తారని అంతా భావించారు. కానీ ఫిట్‌నెస్ టెస్టును క్లియర్‌చేయలేకపోయాడు. దీనితో ఆస్ట్రేలియాతో జరిగే తొలి రెండు టెస్టులకు ఎంపికచేయలేదు. ప్రస్తుతం ఆతడు నేషనల్ క్రికెట్ అకాడమీలో ప్రాక్టీస్‌చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం బుమ్రా బౌలింగ్‌కూడా చేస్తున్నాడు. అన్నీ అనుకున్నట్లు జరిగితే బుమ్రా చివరి రెండుటెస్టులకు రావచ్చని అంచనా. లేదంటే బిసిసిఐ కొత్తరూల్స్ ప్రకారం ఆతడినిదేశవాళీ టోర్నీల్లో ఆడించిన తర్వాతనే జట్టుకు తీసుకుంటారేమోచూడాలి. ఏది ఎలా ఉన్నా బుమ్రా మళ్లీ బౌలింగ్‌చేయడం భారత క్రికెట్‌కు శుభవార్తే అని అభిమానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్ ఆడితే జట్టుకు బుమ్రా కీలకం అవుతాడని అంచనా.

# కోహ్లీ కింగ్ అయితే గిల్ ఓ ప్రిన్స్!





**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు కోహ్లీ వారసుడు దొరికేసాడు. కివీస్‌తో జరిగిన మూడో టి20లో సత్తాచూపించిన శుభ్‌మన్‌గిల్‌ను ఇపుడు విరాట్‌కోహ్లీ వారసుడుగా ఫ్యాన్స్‌ప్రశంసలు కురిపిస్తున్నాడు. అభిమానులైతే కోహ్లీకింగ్ అయితే గిల్‌ప్రిన్స్ అంటున్నారు. టి20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరునమోదుచేసిన బ్యాటర్‌గా గిల్ రికార్డు సృష్టించాడు. ఆసియా కప్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై కోహ్లీచేసిన 122 పరుగులే ఇప్పటివరకూ భారత్ తరపున టి20ల్లో అత్యధిక స్కోరు అయితే ఇపుడు ఆస్కోరును గిల్ అధిగమించాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీ బాదిన ఐదో భారత క్రికెటర్ రికార్డుకూడా సాధించాడు. ఇప్పటివరకూ సురేశ్‌రైనా, రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ మాత్రమే మూడు ఫార్మాట్లలోనూ సెంచరీలుచేసాడు. టి20ల్లో సెంచరీచేసిన పిన్నవయస్కుడయిన భారత క్రికెటర్ వన్డేల్లో డబుల్‌సెంచరీచేసిన పిన్నవయస్కుడైన క్రికెటర్ గిల్‌కావడం విశేషం. ఆతడి వయసు ఇపుడు 23 ఏళ్ల 146 రోజులు. విరాట్‌కోహ్లీ టి20ల్లో సెంచరీ చేయడానికి వందకుపైగా మ్యాచ్‌లు తీసుకోగా గిల్‌కేవలం ఆరోమ్యాచ్‌లోనే శతకం బాదేసాడు. ప్రస్తుతం గిల్‌ఫామ్‌ను బట్టి చూస్తే ఈయువక్రికెటర్ కోహ్లీకంటే మిన్నగా రాణిస్తున్నాడని చెప్పడంలో అతిశయోక్తిలేదు. గిల్ ను ఫ్యూచర్ అని రోహిత్ ఎప్పుడో చెప్పేసాడు. తాజాగా కోహ్లీకూడా సితార స్టార్ భవిష్యత్తు ఇక్కడుందంటూ యువక్రికెటర్‌పై ప్రశంసలు గుప్పించాడు.

# ధోనీలాగే అవసరమైతే తగ్గాలి.. కలిసి నడవాలి!

## సిరీస్ విజేతగా కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**అమ్మదాబాద్:** తొలిసారి స్వదేశంలో న్యూజిలాండ్‌పై మూడు టి20ల సిరీస్‌ను భారత్ సొంతంచేసుకుని చరిత్ర సృష్టించింది. శుభ్‌మన్‌గిల్‌కు ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్, హార్దిక్ పాండ్యకు ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా అవార్డులు దక్కాయి. అవార్డు కోసం ఆలోచించలేదని, పెద్ద స్టేడియంలో అనుకున్న విధంగ ఆరాణించడం సంతోషంగా ఉందని,ఈ అవార్డుతోపాటుట్రోఫీని సొంతంచేసుకోవడంలో సహాయక సిబ్బంది పాత్రకూడా ఉంది. మైదానం వెలుపల వారి సహకారం ఎనలేనిదన్నారు. ఇలాంటి మ్యాచ్ ఆడటం నాకెంతో ఇష్టమని అన్నారు. విజయానికి ఏమి అవసరమో వాటిని అర్థంచేసుకోడానికే ప్రయత్నిస్తానని కెప్టెన్‌గా నా ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తానన్నారు. దూకుడుగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటా ఒకవేళ నేను కాస్త తగ్గితే నాటర్ఫు కూడా మారిపోతాయన్నారు. సవాళ్లను స్వీకరించడంగురించి ఎప్పుడూ మాట్లాడుకుంటామన్నారు. సిరీస్‌ను గెలిచిన తర్వాత ట్రోఫీని కెప్టెన్ హార్ధిక్‌గిల్‌చేతిలోపెట్టాడు. దోనీలాగే అవసరమైతే తగ్గాల్సి ఉంటుందని, ఆటముఖ్యమని పాండ్యా చెప్పాడు. ఇక్కడే ఐపిఎల్ ఫైనల్‌కూడా ఆడామని, అప్పుడు రెండో ఇన్నింగ్స్ కఠిన సవాల్ ఎదురైందని, కానీ ఈమ్యాచ్‌ను మాత్రం ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా చాలా సింపుల్‌గా ఆడాలనిభావించామన్నారు. ఎందుకంటే ఇది సిరీస్‌విజేతను నిర్ణయిస్తుందని, అందుకే తొలుత బ్యాటింగ్‌చేసామని, మావాళ్లంతా అద్భుతంగా ఆడారని భవిష్యత్తులో ఇదే ప్రదర్శన చూపిస్తామని చెప్పాడు.

## గవాస్కర్‌ట్రోఫీకి జడేజా రెడీ




**చెన్నై:** స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతో బరిలోకి దిగుతున్నాడు. ఇటీవలే సౌరాష్ట్ర తరపున తమిళనాడుతో రంజీలో ఆడిన జడ్డూ ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఈ వారంతంలో ఆతడు భారత జట్టుతోకలుస్తాడు. ఈమధ్య దొరికిన బ్రేక్‌లో హైదరాబాద్‌క్రికెటర్ తిలక్‌వర్మను జడేజా బెంగలూరులో కలిసాడు. హైదరాబాద్ ఆల్‌రౌండర్‌పై జడేజా ప్రశంసలు కురిపించాడు. భారత క్రికెట్‌భవిష్యత్‌తో సరదాగా గడుపుతున్నానంటూ తిలక్‌వర్మతో దిగిన ఫోటోను ఇన్‌స్టాలో షేర్‌చేసాడు.గత ఏడాద ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరపున తిలక్‌వర్మ సత్తాచాటాడు. 2020:21మధ్య సయ్యద్‌ముస్తాక్ ఆలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌లు ఆడిన వర్మ 147.26 స్ట్రైక్‌రేట్‌తో 215 పరుగులుచేసాడు. 2021:22 విజయ్‌హజారే ట్రోఫీలో ఐదు మ్యాచ్‌ల్లో 180 పరుగులుచేసిన తిలక్ నాలుగు వికెట్లు తీసాడు. దీనితోఐపిఎల్ వేలంలో ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఆతడిని 1.7 కోట్లకు కొనుగోలుచేసింది. ఇక జడేజా పరంగాచూస్తే గత సెప్టెంబరులో మోకాలి గాయం కారణంగా క్రికెట్‌కు దూరం అయిన జడేజా ఇటీవలే కోలుకున్నాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోపీలోభాగంగా ఆస్ట్రేలియాతో తొలిరెండు టెస్టులకు బిసిసిఐ ఎంపికచేసింది. కానీ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలనిసూచించింది. దీనితో తమిళనాడులో రంజీ మ్యాచ్ ఆడిన జడేజా రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లుతీసాడు. ఆసీస్‌తో తొలిరెండు టెస్టులకు భారత జట్టును బిసిసిఐప్రకటించింది. రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, శుభ్‌మన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, ఇషాన్‌కిషన్, రవిచంద్రన్ అశ్విన్,అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, రవీంద్రజడేజా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, సూర్యకుమార్‌యాదవ్‌లుంటారు.

# వాణిజ్యం

# సిటీ గ్రూప్ సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అదానీ గ్రూప్ వ్యాపారాలపై అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ నివేదికలను బ్యాంకులు పరిశీలించడం వేగ వంతం చేశాయి. బుధవారం ప్రఖ్యాత క్రెడిట్ సూయిస్ నిర్ణ యం తీసుకోగా, గురువారం సిటీ గ్రూప్ ఇంక్ అదేదారిని ఎంచుకుంది. వెల్త్ ఆర్మ్ మార్జిన్ లోన్‌ల కోసం



గౌతమ్ అదానీ గ్రూప్ ఆఫ్ ఫర్మ్‌ల సెక్యూరిటీలను తాకట్టుగా అంగీకరించడం ఆపివేసింది. అయితే దీనిపై అధికారికంగా బ్యాంకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అదానీ గ్రూప్ రోజు రోజుకూ చిక్కుల్లోకి జారుకుంటున్న తరుణంలో అంతర్జాతీయ బ్యాంకులు ముందుగా అప్రమత్తం అవుతున్నాయి. క్రెడిట్ సూయిస్ ముందుగా అప్రమత్తం కావడంతో ఈ పరిణామాలు ప్రారంభమైనట్లు బ్లూమ్ బెర్గ్ ప్రకటించింది. అదానీ కంపెనీల ఆర్థిక ఆరోగ్య పరిస్థితిపై ప్రశ్నలు వెల్లువెత్తిన తరుణంలో గ్రూప్ బాండ్ ధరలు కూడా క్షీణించాయి. బహిరంగంగా అంతర్జాతీయ బ్యాంకులు ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్గత మెమోల్లో స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది. 'అదానీ జారీ చేసిన అన్ని సెక్యూరిటీలకు' రుణ విలువను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు బ్యాంకు మెమోలో పేర్కొంది. ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ దాదాపు 92 బిలియన్ డాలర్ల మేర క్రాష్ అయింది.

### బ్యాంకులకు ఆర్‌బిఐ కీలక ఆదేశాలు

హిండెన్‌బర్గ్ నివేదిక స్టాక్ మార్కెట్లో కలకలం రేపిన విషయం విదితమే. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడిందన్న హిండెన్ బర్గ్ రిపోర్ట్‌తో ఆ కంపెనీ షేర్లు భారీగా పతనమయ్యాయి. దీంతోపాటు ప్రపంచ కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీపై విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. హిండెన్ బర్గ్ నివేదిక సెగ పార్లమెంటుకు కూడా తాకింది. అదానీ గ్రూప్ కంపెనీ అవకతవకలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు డిమాండ్‌చేస్తున్నాయి. ఈ తరుణంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థానిక బ్యాంకులకు కీలక ఆదేశాలిచ్చింది. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలు ఎంత మేర రుణాలు తీసుకున్నాయి. వాటి వివరాలను ఇవ్వాలని ఆర్‌బిఐ ప్రభుత్వం, ప్రభుత్వేతర బ్యాంకులకు సూచించినట్లు తెలిసింది.

# 20 వేల కోట్ల ఎఫ్‌పిఓ వద్దనుకున్న అదానీ

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎట్టకేలకు ప్రముఖ పారిశ్రామిక వేత్త, అదానీగ్రూప్ సంస్థల అధినేత, అపర కుబేరుడు గౌతమ్ అదానీ తాజా పరిణామాల నేపథ్యంలో నోరు విప్పారు. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 20వేల కోట్ల మలి విడత పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకోవడంపై అదానీ గ్రూప్ కంపెనీల చైర్మన్ గౌతమ్ అదానీ స్వయంగా క్లారిటీ ఇచ్చారు. స్టాక్ మార్కెట్లో చోటు చేసుకున్న ఒడుదుడుకులే తాము ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ప్రధానమైన కారణమని ఆయన వివరించారు. ప్రతిపాదిత ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్‌ను ఉపసంహరించుకున్న షాకింగ్ నిర్ణయం తర్వాత, అదానీ గ్రూప్ సంస్థల యొక్క ప్రస్తుత కార్యకలాపాలు లేదా భవిష్యత్తు ప్రణాళికలు ఏ విధంగానూ ప్రభావితం కావని అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చారు. అదానీ సంస్థల బ్యాలెన్స్ షీట్ బలంగానే ఉందని, సంస్థ రుణ బాధ్యతలను నెరవేర్చడంలో అదానీ గ్రూప్ సంస్థకు ఉన్న ట్రాక్ రికార్డు కూడా బాగుందని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మార్కెట్లో అస్థిరతను పరిగణనలోకి తీసుకొని ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిర్వహించడం సరైనది కాదని బోర్డు గట్టిగా భావించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గౌతమ్ అదానీ వెల్లడించారు. సకాలంలో ప్రాజెక్టులను అమలు చేయడం, డెలివరీ చేయడంపై తమ దృష్టిసారిస్తామని అదానీ తెలిపారు. తమ ఆస్తులు పటిష్టంగానే ఉన్నాయన్నారు. దీర్ఘకాలిక విలువ సృష్టిపైన దృష్టిసారించడం కొనసాగిస్తామని గౌతమ్ అదానీ తెలిపారు. మా ప్రతి వ్యాపారం బాధ్యతాయుతమైన రీతిలో విలువను సృష్టించడం కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యం కలిగి ఉన్న తమ సంస్థలు ఏర్పాటుచేసుకున్న గవర్నెర్స్ సూత్రాలు బలమైన ధ్రువీకరణ అని ఆయన పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ స్థిరీకరించబడిన తర్వాత, అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ తన కేపిటల్ మార్కెట్ వ్యూహాన్ని సమీక్షిస్తుందని, వ్యాపార కార్యకలాపాలలో పాలన, సామాజిక, పర్యావరణ సూత్రాలకు ప్రాధాన్యతనిస్తూ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. భారతదేశ వెలుపల, లోపల పెట్టుబడి బ్యాంకర్లు, సంస్థాగతంగా ఉన్న పెట్టుబడిదారులు, వాటాదారుల నుంచి ఈ సమయంలో వస్తున్న మద్దతుకు అదానీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా పెట్టుబడిదారుల నుంచి గ్రూపుకు మద్దతు లభిస్తుంది అన్న నమ్మకాన్ని అదానీ వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాలే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్న ఆయన, సంభావ్య నష్టాల నుంచి పెట్టుబడిదారులను రక్షించడానికి తాను ఎఫ్‌పిఓను ఉపసంహరించుకున్నానని అదానీ తేల్చి చెప్పారు.




# వ్యక్తిగత పొదుపు విస్మరించిన కేంద్రం: మాజీ మంత్రి చిదంబరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** బడ్జెట్ 2023లో ఆదాయ పన్ను విధానంలో పలు మార్పుల నేపథ్యంలో వివిధ వర్గాల్లో దీనిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త, పాత పన్ను విధానం పేరిట ప్రభుత్వం హడావుడి సృష్టించిందని కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ నేత పి.చిదంబరం అన్నారు. తద్వారా ప్రజల వ్యక్తిగత పొదుపు ప్రాధాన్యాన్ని విస్మరించిందని ఆరోపించారు. మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం రక్షణ కల్పించలేకపోతున్న తరుణంలో వ్యక్తిగత పొదుపే వారికి సామాజిక భద్రత అని వ్యాఖ్యానించారు. కొత్త విధానలో ఉన్న రహస్యం బయటపడుతోందని చిదంబరం వ్యాఖ్యానించారు. పన్ను చెల్లింపుదారులు తొందరపడి సొంతంగా ఎలాంటి నిర్ణయానికి రావొద్దని సూచించారు. సరైన లెక్కలు వేసుకోవాలన్నారు. అవసరమైతే ఛార్టెడ్ అకౌంటెంట్లను సంప్రదించాలన్నారు. పన్ను విధానం సంక్లిష్టంగా ఉందని ఆయన అన్యాపదేశంగా అభిప్రాయపడ్డారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్దును చిదంబరం బుధవారం కఠోరమైన బడ్జెట్‌గా వ్యవహరించిన విషయం విదితమే. సామాన్యుల అవసరాలు ఎంతమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వంపై భరోసా పెట్టుకున్న ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు సూచీలు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు దాదాపు చివరి గంటన్నర ముందు వరకు అదే బాటలో కొనసాగాయి. చివరికి కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడే గరిష్టాలను నమోదు చేశాయి. కానీ ముగింపునకు ముందు నిఫ్టీలో అమ్మకాలు జోరందుకొని ఈ సూచి ఫ్లాట్‌గా ముగిసింది. చివరికి సెన్సెక్స్ 224.16 పాయింట్లు లాభపడి 59,933.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 5.90 పాయింట్ల నష్టపోయి 17,612.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంఉ, హిందుస్థాన్ యూనిలీవర్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ ఎంటంర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 27శాతం క్షీణించింది. అదానీ పవర్, అదానీ విల్మర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ లోయర్ సర్క్యూట్‌లను తాకాయి.




# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఫిబ్రవరి 2:** బంగారం,వెండి ధరలు రికార్డులను బద్దలు కొడుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు షాక్ ఇస్తున్నాయి. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచడంతో ఒక్కసారిగా బంగారం ధరలు రికార్డుస్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1950 డాలర్ల మార్కును దాటిట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేట్ 24.20 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు పెరగడంతో దాని ప్రభావం దేశీయంగాను కనిపిస్తుంది. ఊహించని విధంగా రికార్డులను బ్రేక్ చేస్తూ బంగారం ధరలు భారతదేశంలో సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. గురువారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 పెరగ్గా, 24 క్యారెట్లు రూ.550 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53వేలుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.57,820 గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,160గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ. 57,990 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.53,010 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,830గా ఉంది. విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర రూ.53,010గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 57,830గా ఉంది. మొత్తంగా చూస్తే బంగారం ధరలు యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచగానే ఒక్కసారిగా పెరిగిపోయిన పరిస్థితి కనిపిస్తుంది. రెక్కలొచ్చిన బంగారంధరలు తిరిగి కిందికి దిగే పరిస్థితులు లేవని తాజా పరిణామాలతో అర్థమవుతుంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం కోసం యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెంచడంతో బంగారం కొత్త రికార్డులను చేరుతోంది.


# రూ.24వేల కోట్ల నష్టం చూసిన విమానయాన రంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత విమానయాన పరిశ్రమ 2020-22 మధ్య రెండు ఆర్థిక సంవత్సరాల్లో రూ.24 వేల కోట్లకుపైగా నష్టాలను చవిచూసింది. గురువారం కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించింది. మంత్రిత్వ శాఖ ప్రకారం, పరిశ్రమ2020-21లో రూ.12,479 కోట్లను, 2021-22లో రూ.11,658 కోట్లను నష్టపోయింది. పరిశ్రమకు మద్దతిచ్చేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, విమాన ఇంధనం (ఎటిఎఫ్)పై విలువ ఆధారిత పన్ను తగ్గింపు నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతేకాకుండా డొమెస్టిక్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ సేవలపై జిఎస్‌టిని 18శాతం నుంచి 5 శాతానికి తగ్గించామన్నారు. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ, ఇతర విమానాశ్రయాల అభివృద్ధి, ఇప్పటికే ఉన్న టెర్మినళ్ల విస్తరణ, మార్పులు, ఇతర కార్యకలాపాల కోసం రాబోయే ఐదేళ్లలో రూ.98 వేల కోట్ల మూలధన వ్యయాన్ని లక్ష్యంగా కలిగి ఉంది. విమానయాన రంగానికి ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని కూడా ప్రభుత్వం ఆమోదించిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.



## లేఆఫ్‌లకు బదులు 'ఇంటెల్' జీతాల్లో కోత

**ముంబై, ఫిబ్రవరి 2:** ఐటి దిగ్గజ సంస్థ ఉద్యోగులను తొలగిస్తూ ఖర్చులు తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఉద్యోగులను తొలగిస్తున్న క్రమంలోనే ఇంటెల్‌సంస్థ ఉద్యోగులను తొలగించకుండా, వేతనాలు తగ్గించే యోచనలో ముందుకు కది లింది. ఇంటెల్ తన ఉద్యోగుల జీతాలను తొలగించనున్నట్లు ప్రకటించింది. అయితే కంపెనీ సిఇఒ స్థాయి నుంచి కిందిస్థాయి ఉద్యోగులవరకు తమ జీతాలను తగ్గించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇంటెల్ తాజాగా ఆసంస్థ సిఇఒ పాట్ గెల్‌సింగర్ వేతనంలో 25శాతం కోత విధించగా, ఎగ్జిక్యూటివ్ స్థాయి ఉద్యోగులకు 15శాతం వేతనం తగ్గించను న్నారు. సీనియర్ మేనేజర్లకు 10 శాతం, మధ్యస్థాయి మేనేజర్లకు 5శాతం వేతనాల్లో కోత విధించేందుకు నిర్ణయం తీసుకుంది.




## ఫెడ్‌ఎక్స్‌లో 10% ఉద్యోగులు ఔట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఫెడ్‌ఎక్స్ కార్ప్ కూడా ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. అమెరికాలో ఇప్పటికే 12 వేల మంది సాధారణ ఉద్యోగులను తొలగించిన సంస్థ ఇప్పుడిక మేనేజ్‌మెంట్ వర్క్ ఫోర్స్‌ను తగ్గించుకునేందుకు నిర్ణయించింది. షిప్పింగ్ మందగమనం నేపథ్యంలో ఫెడెక్స్ కార్ప్ తన గ్లోబల్ మేనేజ్‌మెంట్ సిబ్బందిలో 10శాతం కంటే ఎక్కువ మందిని తొలగిస్తున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ తెలిపింది. ఈ మేరకు తమ సిబ్బందిని ఇ-మెయిల్ సమాచారాన్ని అందించింది. అలాగే కంపెనీ ఆఫీసర్, డైరెక్టర్ ర్యాంకుల పరిమాణాన్ని తగ్గిస్తున్నట్లు, కొన్ని టీంలను కలిపివేస్తున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజ్ సుబ్రమణ్యం వెల్లడించారు. సంస్థ అభివృద్ధి కోసం దురదృష్టవశాత్తూ ఇలాంటి నిర్ణయం తీసుకోక తప్పలేదని పేర్కొన్నారు. డిసెంబరులో దాని ఆర్థిక ప్రకటన ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 5,50,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.